Website : www.saisadguruvani.org

'శ్రీ శిరిడీ సాయి మహాసమాధి (శతాబ్ది)' ప్రత్యేక సంచిక

శ్రీ భరద్వాజ

# సద్గురువాణి

సంపుటి - 18

అక్టోబర్, నవంబర్, డిశెంబర్ - 2018

సంచిక - 4



శ్రీ దత్తసాయి మాస్టర్ సంప్రదాయ ప్రచార విజ్ఞాన త్రైమాస పత్రిక

## పెళ్ళిరోజు శుభాకాంక్షలు

విజయదశమి రోజున శ్రీకాకుళంలో
పెళ్ళిరోజు జరుపుకుంటున్న



**శ్రీ పి. కృష్ణారావు, శ్రీమతి సుబ్బలక్ష్మి**

దంపతుల వైవాహిక జీవితం సుఖమయ ఆనందాలతో
గడవాలని అందుకు శ్రీ దత్తసాయి మాస్టర్ తమ
కృపానుగ్రహము అందించాలని కోరుతూ
**సద్గురువాణి** తన శుభాకాంక్షలందజేస్తున్నది.



శ్రీ శిరిడీ సాయిబాబా శత (100)
మహాసమాధి మహోత్సవాలు
ముగింపు శుభసందర్భంగా మరియు
విజయదశమి శుభాకాంక్షలతో...



**శ్రీ ఐ. రాజగోపాలరావు**

**శ్రీమతి వరలక్ష్మి**

**చి॥ పృధ్విరాజ్**

**చి॥ సంజయ్ కుమార్**

గోవిందపురం గ్రామం, శ్రీకాకుళం జిల్లా.

## జన్మదిన శుభాకాంక్షలు



డిశెంబర్ 26వ తేదీన
జన్మదినం జరుపుకుంటున్న

**శ్రీ బాడాన లక్ష్మీనారాయణ**

**శ్రీమతి బాడాన ముత్యాలమ్మ** ల కుమారుడు

**చి॥ బాడాన సంతోష్** కు

శ్రీ దత్త సాయి భరద్వాజులు తమ
కృపానుగ్రహములు అందించాలని కోరుతూ
సద్గురువాణి తన శుభాకాంక్షలు అందజేస్తున్నది

## జన్మదిన శుభాకాంక్షలు



అక్టోబర్ 19వ తేదీన లావేరు మండలం,
అప్పాపురం గ్రామంలో జన్మదినం జరుపుకుంటున్న

**శ్రీ ఎడ్ల నాగభూషణం**

**శ్రీమతి ఎడ్ల లక్ష్మి** దంపతుల ద్వితీయ కుమార్తె

**చి॥ ఎడ్ల లావణ్య** కు

శ్రీ దత్త సాయి భరద్వాజులు తమ
కృపానుగ్రహములు అందించాలని కోరుతూ
సద్గురువాణి తన శుభాకాంక్షలు అందజేస్తున్నది

శ్రీ భరద్వాజ

# సద్గురువాణి

సంపుటి - 18 అక్టోబర్, నవంబర్, డిశెంబర్ - 2018 సంచిక - 4

**శ్రీ దత్తసాయి మాస్టర్ సంప్రదాయ ప్రచార విజ్ఞాన త్రైమాస పత్రిక**

ప్రధాన సంపాదకులు :
**శ్రీ వి.వి. పూర్ణచంద్రరావు**

'శ్రీ శిరిడీ సాయి మహా సమాధి (శతాబ్ధి)' ప్రత్యేక సంచిక

నిర్వహణ :
**శ్రీ సాయి మాస్టర్ భక్త బృందము**





"నా సమాధి నుంచియే నేను సర్వకార్యములు నిర్వహింతును"

- జగద్గురువు శ్రీ శిరిడీ సాయిబాబా

## చందా వివరములు

| | | |
|---|---|---|
| విడి ప్రతి | - రూ॥ | 10/- |
| సంవత్సర చందా (పోస్టేజితో) | - రూ॥ | 50/- |
| 3 సం॥ల చందా | - రూ॥ | 150/- |
| 5 సం॥ల చందా | - రూ॥ | 250/- |
| పోషకులు (ఉదారులు) | - రూ॥ | 1000/- |

మనియార్డర్లు పంపవలసిన చిరునామా :

**శ్రీ భరద్వాజ పబ్లికేషన్స్**

**C/o. శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు,**

ప్లాట్ నెం. 50, పవర్ సిటీ, పరవాడ,
విశాఖపట్నం - 531 021.

సెల్ : 9849645224, 9441467648

E-mail : sadguruvani@gmail.com
Website : www.saisadguruvani.org
Facebook : Sri Shiridi Sai Seva Trust
Co-Ordinator at USA : Sri K. KARUNAREDDY

## విషయ సూచిక

1. విషయసూచిక ........ 1
2. మా మాట ........ 2
3. విజయ దశమి ........ 4
4. ఆ ఒక్క సంఘటన గుర్తుంచుకుంటేచాలు ........ 5
5. బాబా మహా సమాధి అనంతరం ........ 7
6. అన్నం పరబ్రహ్మ స్వరూపం ........ 8
7. శ్రీగురు చరితామృతము ........ 9
8. పండుగలు - పర్వదినాలు ........ 10
9. ఒక్క క్షణం ........ 11
10. జిజ్ఞాస ........ 13
11. పూర్ణ అంతరంగాలు ........ 15
12. ఆధ్యాత్మిక - సామాజిక సేవలో ........ 19
13. మేము సహితం ........ 20
14. ఆధ్యాత్మిక - సామాజిక సేవలో చిత్రమాలిక ........ 21
15. ఆపద్భాందవులు ........ 22
16. సాయికి వారసులు ఎవరు ........ 23
17. జన్మదిన శుభాకాంక్షలు ........ 24
18. శిరిడీ చూసి వద్దాము ........ 29
19. కాలాతీతుడు సద్గురు సాయినాధుడు ........ 33
20. సాధనా సోపానములు ........ 34
21. తెలుసుకుందాము ........ 35
22. దర్శనీయ దత్తక్షేత్రం ........ 36
23. సాయి యివ్వదలచినది ........ 37
24. సాయి చూపిన సాధనా మార్గము ........ 38
25. సాయి ప్రార్ధనాష్టకం ........ 39
26. ఏరిన ముత్యాలు ........ 40
27. పాదుకా మహోత్సవం చిత్రమాలిక ........ వెనుక కవర్‌పేజీ




పాఠకులకు, ప్రకటన కర్తలందరికి విజయదశమి మరియు దీపావళి శుభాకాంక్షలు.

శరదృతువులో వచ్చే సరదా సంబరం దసరా పండుగ. సంక్రాంతి తరువాత అత్యంత ఉత్సాహంతో సంబరముగా జరుపుకునే పండుగ దసరా పండుగ. చెడుపై మంచికి విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ, శక్తి విశ్వరూపం చూపే శరన్నవరాత్రులతో కూడిన విజయదశమి వేడుక ఈ పండుగ. అయితే విజయదశమి అనగానే కోటానుకోట్ల భక్తులకు స్ఫురణకు వచ్చేది భౌతికదేహం వీడి విశ్వచైతన్యంలో నిలచిన సాయిబాబా. ఒకనాడు పండ్లతోటలు, ఉద్యానవనాలు, ధార్మికులతో నిండి క్రమేపీ, కలిప్రభావంతో అధర్మం పెరిగి, శిధిలమైన "శీలది" గ్రామంలో 1854వ సంవత్సరములో షోడష కళలు సంపూర్ణమై, దత్తావతారుడైన బాబా 16 సంవత్సరాల బాలుడిగా శిరిడీలో ప్రకటమై, దాదాపు 64 సంవత్సరాలపాటు తన అవతార కార్యక్రమము కొనసాగించి, సకల దేవతా, సాధు, జీవ స్వరూపుడై, సకల మత సమన్వయత్తమై, జగద్గురువై, కుల, మత, జాతి, స్త్రీ, పురుష వయో భేదము లేకుండా సర్వులను పిచ్చుక కాలికి దారంకట్టి లాగినట్లు, కార్యకారణ సంబంధముగా, అనేక మిషలమీద ప్రజలను తన వద్దకు లాగి, కోరికలు తీర్చి, కష్టాల కడలినుంచి బయటకు లాగి, నవవిధ భక్తితో, పంచప్రాణాలు ఒడ్డి, జిజ్ఞాసువులై నాలుగు పురుషార్థాలు పొంది జ్ఞానులుగా మారమనే దానికి సంకేతంగా శ్రీమతి లక్ష్మీబాయి షిండేకు తొమ్మిది నాణేలు ప్రసాదించి, 1918 అక్టోబరు 15వ తేదీ విజయదశమి పర్వదినాన తన భౌతిక దేహం వీడుతూ, "నా నామం పలుకుతుంది, నా మట్టి సమాధానం చెబుతుంది, నా సమాధి జవాబిస్తుంది" అని అభయమిచ్చి, నా సమాధి నుండి నేను సర్వ కార్యములు నిర్వహింతునన్న వాగ్దానాన్ని నెరవేరుస్తూ, సృష్టిచైతన్యంలో నిలచి ఈ విజయదశమి నాటికి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్నాయి, నేటికీ నిత్యసత్యుడై కోటానుకోట్ల ప్రజల హృదయాలలో నిలిచారు శ్రీ శిరిడీసాయినాధుడు. సృష్టిచైతన్యంలో నిలచిన జగద్గురువైన శ్రీ సాయిని హృదయకుహరాలలో నిలుపుకోవటానికి చేసే ప్రయత్నానికి ఆలంబనే బాబా భక్తులపాలిటి పండుగ విజయదశమి.


నేడు కోటానుకోట్ల మంది సాయిని దర్శించి పునీతులమయ్యామని భావిస్తున్నారు. అలనాడే లక్షరూపాయలు ఆర్జించే తమ వృత్తి, ఉద్యోగాలను ప్రక్కన పెట్టి, ఆస్తులు హారతి కర్పూరంలాగా హరించుకుపోతున్నా సాయి సేవలో తమ జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతులు ఎందరో కలరు. అయితే సాయినాధుడు సంప్రీతి చెందలేదు. వారెవరు తమ సేవలో సాయిని సంపూర్ణముగా సంతృప్తి చెందించలేదేమో! అందుకనే సాయి "నా గురువును నేను సేవించినట్లు నన్ను సేవించిన వాడు ఒక్కడు కూడ కనిపించలేదు. అందరూ ఇవ్వమని అడుగుతున్నారే గాని నేను ఇవ్వదలచింది పొందదగినవారు ఒక్కరూ కనిపించలేదు" అన్నారు. నా దగ్గరకు వచ్చిన ప్రతి పైసాను (జీవిని) భగవంతునికి అప్పచెబుదామంటే అవి అరిగిపోయి, విరిగిపోయి, ఉన్నవే (దుష్కర్మలతో కూడి ఉన్నవి) వాటిని అరగదీసో, సరిచేసో చెలామణి చేద్దామంటే నానుంచి జారి పోయేవారే గాని, చివరికంటా ఉండి గమ్యం చేరేవారు అరుదు అన్నారు. అప్పటి పరిస్థితే అట్లా ఉంటే మరి ఇప్పటి పరిస్థితి ఏమిటి? కోటానుకోట్లుగా సాయిని దర్శిస్తున్న వారు సాయి దృష్టిలో ఏమయి ఉంటారు? బ్రిటీషువారి ఆర్థిక సహకారంతో ఇంగ్లాండులో భూగర్భ శాస్త్రంలో పోస్టుగ్రాడ్యుయేషన్ చేసి, నేటి సమాధి మందిరం నిర్మించిన బూటీ అల్లుడు అయిన జి.జి. నార్కే దాదాపు 7 సంవత్సరములు సాయి సాంగత్యంలో తన జీవితాన్ని ధన్యం చేసుకుంటూ, సాయి సన్నిధిలో తాను గమనించిన విషయం చెబుతూ, "సాయిని దర్శించిన వారిలో ఆర్తులు, అర్థార్థులే ఎక్కువ. వారెవరికి సాయి తన అంతరంగాన్ని తెలియనివ్వలేదు. జిజ్ఞాసతో తన చెంతకు చేరినవారికి మాత్రమే సాయి అంతరంగం గమనించే అవకాశం కలిగింది అంటారు. మరి నేటి పరిస్థితి ఏమిటి? అలనాటికీ నేటికీ సాయిని దర్శించేవారి సంఖ్య అసంఖ్యాకంగా పెరిగింది. భక్తులు పెరిగేరు, వసతులు

పెరిగినయ్యి, చివరకు ఆర్థిక స్థోమత కలవారు అందరినీ, దాటుకుని 'హారతి'కి హాజరయ్యే అవకాశం కలిగింది, కాని, అంత మేర భక్తి పెరగలేదని, చాలా సంవత్సరాలుగా శిరిడీలో ఉండి సాధన చేసుకుంటున్న ఒకరు అన్నారు". సాయిని ఆరాధించటం అవసరం కాదు ఆలంబన కావాలి.


బాబా దగ్గరకు ఎదో మిషమీద మనం వెళుతున్నామే గాని ఏ మిషతో సాయి తన దగ్గరకు లాగేడో తెలుసుకునే ప్రయత్నం ఎంతమంది చేయగలుగుతున్నాము. అట్లా చేయలేక పోవటానికి కారణం, సాయి విశ్వతత్వం తెలుసుకోలేక పోవటం. "ఎవరి దృష్టి నాయందు కలదో వారియందే నా కటాక్షం కలదు" అన్నారు బాబా. సర్వత్రా నిలచిన సాయిని అంతటా అందరిలోను గమనించగలగాలి. మరి సాయిని ఎన్నో సంవత్సరాలుగా ఆరాధిస్తున్న వారలము జగద్గురువు అయిన సాయి అంతరంగాన్ని ఎందుకు తెలుసుకోలేక పోతున్నాము. "గడ్డిపోచనైనా గురువుగా పెట్టుకో గమ్యం చేరుతావో లేదో చూడు" అన్నారు. గడ్డిపోచ గమ్యం చేర్చకపోవచ్చు గానీ, మన 'విశ్వాసం' గమ్యం చేరుస్తుంది. జగద్గురువైన సాయిపైన, ఆయన చెప్పిన మాటపైన మనకు ఎందుకు విశ్వాసము ఉండటము లేదు. విజ్ఞానులుగా, విద్యావంతులుగా భావించే వారిలో కొందరము ఎందుకు సాయిని సంపూర్ణముగా సేవించుకోలేకపోతున్నాము. కనీసం సాటి సాయిభక్తుడిని కూడ అంగీకరించే స్థితిలో లేకుండా పోతున్నాము. దానికి కారణం అంతరంగ (భావం) శత్రువులను గుర్తించి తొలగించుకోకపోవటం. అందుకే ఎంతో గొప్పగా ఆరాధిస్తున్నామని భావిస్తున్నా, అంతగా అంతః శత్రువులను, అరిషడ్వర్గాలను గుర్తించి తొలగించుకోకపోవటమే. అందుకే సాయి మన హృదయసీమ నుంచి తాను సీమోల్లంఘన చేస్తున్నారు. అట్లా కాకుండా మన శరీరమనే వాడాలోని దొంగలను గుర్తించి తొలగించుకొని, సద్భావనతో జీవించటం ప్రారంభమైనప్పుడే అది మన పాలిటి నిజమైన విజయదశమి.

ఈ విజయదశమి నాటికి శ్రీ శిరిడీ సాయిబాబా తన భౌతికదేహం వీడి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్నాయి. సాయి మహాసమాధి శతాబ్ది మహోత్సవాల పేరిట దేశం నలుమూలలో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో విస్తృతముగా లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్వహించటము జరిగింది. అంతటితో సరిపోదు, సాయి విశ్వతత్వాన్ని ప్రపంచానికి చాటటానికి చేసిన ఈ ప్రయత్నం ఇంతటితో ఆగకూడదు. కోటానుకోట్ల మంది హృదయాలలో నెలకొన్న సాయి సుస్థిరమై, మరింతగా ప్రతిఒక్కరికీ సాయి చేరువయ్యేలా జరిగే కార్యక్రమాలకు బలమైన పునాది కావాలి ఈ శతాబ్ది ఉత్సవాలు. శ్రీ శిరిడీ సాయి తన ఆచరణ ద్వారా తెలియజేసిన బోధకు ప్రతీకగా శ్రీ శిరిడీ సాయి తత్వప్రచారకులు, సంస్థలు, సత్సంగ మందిరాలు, దేవాలయాలు అన్నీ శ్రీ శిరిడీసాయిసేవా కేంద్రాలుగా రూపుదిద్దుకోవాలి. మానవత్వానికి ప్రతిరూపమైన సాయి బోధలను ప్రతిబింబించే నిలయాలు కావాలి దేవాలయాలు. ప్రపంచ మానవాళి అన్ని విధాల సేదతీరి, ఉపశమనం పొందే కరుణాలయాలు కావాలి సాయి మందిరాలు. అందుకు శ్రీ శిరిడీ సంస్థాన్ పిలుపు కూడ ఇక్కడ గమనార్హము. "ప్రపంచమంతా వసుధైక కుటుంబముగా కలసి జీవించమనే" సాయి బోధను అనుసరించి అందరమూ ఒక్కటై కలసి సాగుదాము, సాయి ప్రేమను పంచుకుంటూ, పెంచుకుంటూ, ఆస్వాదిస్తూ, సర్వులు సాయి కృపానుగ్రహ చాయలో సేదతీరేలా మన ప్రయత్నం కొనసాగిద్దాము. అప్పుడే మహాసమాధి శతాబ్ది మహోత్సవాలు సంబరముగా జరుపుకున్న దానికి అర్థము, పరమార్థము. అప్పుడే త్రిమూర్తి స్వరూపుడయిన సాయి మనకు దత్తమవుతారు. ఆదిశగా సాగే ప్రతి అడుగుకు సాయి చెంతనుండి పది అడుగులు ముందుకు నడిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ఆ పయనంలో తనవంతు కర్తవ్యముగా "శ్రీ భరద్వాజ సద్గురువాణి" అక్షర సత్సంగం చేస్తూ, మీతో జతకూడి నిరంతరం తన పయనం కొనసాగిస్తుందని సవినయముగా మనవి చేసుకుంటున్నాను.

"శ్రీ భరద్వాజ సద్గురువాణి" ద్వారా అక్షర సేవ చేస్తూ, సర్వత్రా వినిపించే సాయివాణిని ఒక్కటిగా చేసి "శ్రీభరద్వాజ



సద్గురువాణి"గా మీకందిచాలనే మా ప్రయత్నం అహర్నిశలు కొనసాగిస్తామని అందుకు ఎళ్ళవేళలా మీ సహాయ సహకారాలు కొనసాగాలని కోరుకుంటూ...



**శ్రీ దత్త జయంతి శుభాకాంక్షలతో...**

**మీ పబ్లిషర్**
**శ్రీమతి వి.యస్. లక్ష్మీ పూర్ణచంద్రరావు**

# విజయదశమి

శిష్టాచార పరాయణుడుగా, దత్తావతారంగా మహారాష్ట్ర అంతటా పేరుగాంచిన శ్రీ వాసుదేవానంద సరస్వతి స్వామి జన్మించిన 1854లో శ్రీ సాయిబాబా శిరిడీలో వేపచెట్టు క్రింద తపోనిష్టలో ప్రత్యక్షమయ్యారు. మూర్తీభవించిన శిష్టాచారమనదగిన శ్రీ వాసుదేవానంద సరస్వతి స్వామి కూడా తమ ఆచారాన్ని ప్రక్కకు నెట్టి శిరిడీ ప్రస్తావన రాగానే "శిరిడీ సాయిబాబా నా అగ్రజుడు. ఆయన విషయం వేరు" అని వారికి తమ నమస్కారాలు చెప్పి పంపిన విషయం గుర్తులో ఉండాలి. వారి ఆధ్యాత్మిక అనుబంధం అటువంటిది. శ్రీ శిరిడీ సాయిబాబా, శ్రీ వాసుదేవానంద సరస్వతి స్వామి ఒకే సంవత్సరము అవతరించటం ఒక విశేషం.



అలానే అత్యాశ్రమి, అనికేతులుగా విజయం చేసిన శ్రీ అక్కల్‌కోట స్వామి, శ్రీ సాయిబాబా మరోరూపం. వీరు సమకాలికులు అయి ఉండటం దైవరహస్యం. శ్రీ సాయి వాసుదేవానంద సరస్వతి స్వామితో అవతరించారు. అక్కల్‌కోట స్వామి రూపంగా జీవించారు. ఇది అంతుబట్టని దైవలీల. అటు శిష్టాచారానికి ఇటు అవధూత సాంప్రదాయానికి మరోపేరు శ్రీ శిరిడీ సాయిబాబా. అటు శిష్టాచారం అనే ఒకరూపం, ఇటు అవధూత సాంప్రదాయమనే మరొక రూపం కలసి శిరిడీలో సాయిబాబా అని పిలువబడే అద్భుతరూపంగా వెలిసిందని గురుబంధువులు గుర్తించాలి.

1916 విజయదశమి దాటిన కొద్దికాలానికి సాయి భక్తుడు రామచంద్ర పాటిల్‌కు జబ్బు చేసింది. ఎన్ని వైద్యాలకు లొంగలేదు. భయంతో శ్రీ సాయిబాబాను నిరంతరం స్మరిస్తున్నాడు. ఒకనాటి రాత్రి అతనికి సాయిబాబా సాక్షాత్కరించారు. పాటిల్ ఆయన పాదాలపై పడి, తన అంతిమ ఘడియ తెల్పమని కోరాడు. "భయంలేదు, మృత్యుదేవత ఉత్తర్వురద్దయింది, త్వరలో నీ జబ్బు తగ్గుతుంది. అయితే తాత్యా గురించే నాకు ఆందోళనగా ఉంది, అతడు 1918 విజయదశమి రోజున మరణించవలసియున్నది. ఈ సంగతి ఎవరికీ చెప్పవద్దు" అన్నారు బాబా. రామచంద్రపాటిల్ కొద్దిరోజుల్లో కోలుకున్నాడు. తాత్యా గురించి బాబా చెప్పిన విషయం బాలాషింపేకి మాత్రం చెప్పాడు.

పెరుగుతున్న శిరిడీ వైభవంతో పాటు పారవశ్యంతో రోజులు గడుస్తున్నాయి. 1918 అక్టోబరు నెల రానే వచ్చింది. నవరాత్రులు ఆరంభమవుతూనే తాత్యాకు జబ్బు చేసింది. అతడు మసీదుకు కూడా వెళ్ళలేకపోతున్నాడు. ఒకవైపు బాబాకు కూడ తీవ్రంగా జ్వరమొచ్చి క్రమంగా వారి ఆరోగ్యం క్షీణిస్తోంది. అయినా ఆయన భక్తులను ఆదరిస్తూనే ఉన్నారు. నిత్యము వారు తాత్యాకు ఊదీ పంపుతున్నారు. ఒకరోజు మసీదుకు రమ్మని కబురుచేసి అతనిచేత పాయసం తినిపించారు. తర్వాత అతని నొసట విభూతిపెట్టి, "తాత్యా, మొదట మనిద్దరి కోసం రెండు ఊయలలు తెప్పించాను. కాని మరలా మనసు మార్చుకున్నాను. నేనొక్కడినే వెళుతున్నాను. నువ్వింటికి వెళ్ళు" అని అతనిని పంపేశారు.

శ్రీ సాయిబాబా జీవితం రెండు ఘట్టాలుగా (పూర్వార్థము, ఉత్తరార్థాలుగా), ఆవిర్భావము రెండుగా, రూపాలు రెండుగా సాగింది. చివరగా ఊయలలు (సమాధులు) కూడా రెండు తెప్పించారు. ఎందుకోగాని ఆయన మనస్సు మార్చుకున్నారు. ఇక్కడ "విరిగినది ఇటుక కాదు, నా ప్రారబ్ధం" అని బాబా చెప్పిన విషయం గమనార్హం. చివరకు విజయదశమినాడు ఒక్క ఊయలే వచ్చింది. 1918 అక్టోబరు 15వ తారీఖు మంగళవారం, విజయదశమి పర్వదినాన, దశమి గడిచి ఏకాదశి ఘడియలు ప్రవేశించాక మధ్యాహ్నం గం॥02.35ని.లకు సాయిబాబా మహాసమాధి చెందారు. తాత్యా ఆరోగ్యవంతుడయ్యాడు.

ఎట్టకేలకు శిరిడీకి లాక్కున్న ఉపాసనీ బాబాతో "ఎవరితోనూ సంబంధం లేకుండా మౌనంగా ఖండోబా ఆలయంలో 4 సం॥లు ఉండు, ఖండోబా కృప లభిస్తుంది." అని, "నీవిప్పుడెంత ఓర్చుకుంటే నీ భవిష్యత్తు అంత ఉజ్వలంగా ఉంటుంది. నాలుగు సం॥లు ఇక్కడ ఉంటే నా స్థితి నీకు కలుగుతుంది" అని చెప్పారు బాబా.

ఉపాసనీ బాబాలో ఆధ్యాత్మిక శక్తులు ప్రకటం కాజొచ్చాయి. కాని విధి బలీయం! సాయిబాబాతో చెప్పకనే 31/2 సం॥లకే తమ శిష్యవర్గంతో కలసి ఖరగ్‌పూర్ వెళ్ళిపోయారు. ఉపాసనీ బాబా నాలుగు సంవత్సరాలు శిరిడీలో ఉండలేదు, ఉండి ఉంటే సాయిబాబా స్థితియే ఆయనకు కలిగి ఉండేది. భగవంతుని లక్షణాలన్నీ సాయిబాబాలో ప్రకటమయినట్లే, వారిలోనూ ప్రకటమయ్యుండేవి. శ్రీ సాయినాథుని ప్రారబ్ధం రెండు ముక్కలైందేగాని, వారి స్థితియంతటి స్థితి కలిగిన ఆధ్యాత్మిక చక్రవర్తి ప్రపంచంలో మరొక్కరు రాలేదని సిద్ధపురుషులు సైతం చెబుతున్నారు! అందుకే ఆయనను "సద్గురువుల కూటమికి సామ్రాట్" అన్నారు, ఉపాసనీబాబా శిష్యుడు శ్రీ మెహర్‌బాబా. శ్రీ సాయి ఆవిర్భావమే ఒక అద్భుతలీల! అలాగే వారి అవతార కార్యంలో సమాధిలీల పరమాద్భుతమైంది! "మాట్లాడే సమాధి" గూర్చి మాటలు వర్ణించజాలవు. సాయి సమాధి – లీలాసమాధి!!


**శ్రీ శిరిడీ సాయి మహాసమాధి శతాబ్ది సంవత్సరము మరియు అక్టోబరు 18వ తేదీ గురువారము విజయదశమి సందర్భముగా సమర్పణ**

రచన : **సి. హెచ్. శ్రీనివాసులరెడ్డి,** విద్యానగర్

# ఆ ఒక్క సంఘటన గుర్తుంచుకుంటే చాలు

"సిద్ధ యోగీంద్రులు"

"మా సాంప్రదాయమే వేరు, నేను చెవిలో ఉపదేశించను, మంత్రోపదేశము కొరకై పరుగులెత్తవద్దు. అచంచలమైన విశ్వాసముతో సర్వకాల సర్వావస్థల యందు గురువును అంటిపెట్టుకొని జీవించటము ద్వారా గురువు యొక్క సంపూర్ణమైన అనుగ్రహము పొందటమే నిజమైన మంత్రోపదేశము. కేవలము వేళ్ళు, జపమాల, పెదవులు కదిలిస్తూ, చంచలమైన మనస్సుతో యాంత్రికముగా జపించటము ద్వారా సంపూర్ణమైన గురువు అనుగ్రహానికి పాత్రులు కాలేరు. మన యావత్‌శక్తిని గురువు కొరకై వినియోగించి సేవించటము ద్వారా, తన అంతటి వాడిగా గురువు తీర్చిదిద్దుతాడు, అదే నిజమైన మంత్రోపదేశము. ఈ నాటి నా ఈ స్థితికి అదే కారణము. నా గురువు నా చెవిలో ఏమి ఉపదేశించనప్పుడు, నేను మీకు ఏ మంత్రము ఉపదేశించను? నిష్ఠ, సబూరిలు అనే దక్షిణ సమర్పించటము ద్వారా, నిరంతరము గురువు వెంటనుండి నడిపిస్తారు'' అని సాయి తన నుండి మంత్రోపదేశము కోరిన శ్రీమతి రాధాబాయి దేశముఖ్‌కి చెప్పటం, ఆ సంఘటనలో ప్రత్యక్ష సాక్షి అయిన శ్యామా, తన వద్దకు వచ్చిన హేమాద్రిపంతుతో, ఆ సంఘటన గురించి వివరించి చెప్పటముతో, బాబా అంతరంగము గ్రహించలేని తన దౌర్భాగ్యానికి ఒక ప్రక్క చింతిస్తూనే, "నాకు ఏదైనా ఉపదేశము ఇస్తే బాగుంటుందని" మదిలో మెదిలిన భావనను సాయి గ్రహించి, "శ్యామా దగ్గరకు వెళ్ళి 15 రూపాయలు దక్షిణ అడిగి, కొంతసేపు ముచ్చటించి రమ్మని" చెప్పటంలోని బాబా సర్వాంతర్యామి తత్వాన్ని, సర్వవ్యాపక తత్వాన్ని, విశ్వబోధనా విధానం అవగతమైన హేమాద్రిపంత్, శ్రీ సాయి గురుసేవా వృత్తాంతము గురించి శ్రీ శ్యామా చెప్పటము ముగించినా అచలనమైన స్థితిలో ఉండిపోయాడు. పలుమార్లు తన పిలుపుతో బాహ్యములోనికి వచ్చిన హేమాద్రిపంత్‌తో శ్యామా, "మీ వంటి మేధావులను, ఉన్నతోద్యోగులను నా వద్ద 15 రూపాయలు దక్షణ తీసుకొని, కొద్దిసేపు ముచ్చటించిరమ్మని బాబా ఎందుకు పంపేరో నాకు తెలియదు, బాబా నా వద్దనుండి తీసుకురమ్మన్న 15 రూపాయల దక్షిణకు బదులుగా పేద బ్రాహ్మణుడునైన నేను నా 15 నమస్కారములే దక్షిణగా సమర్పిస్తున్నాను. నాతో కొంతసేపు ముచ్చటించి రమ్మని బాబా మాటను అనుసరించి, లీలా మానుష విగ్రహుడైన సాయి స్వయంగా తన గురుసేవా వృత్తాంతము గురించి, ఉపదేశము గురించి, శ్రీమతి రాధాబాయికి చెప్పిన విషయము నాకు బోధపడినంత వరకు మీతో పంచుకోవటానికి ప్రయత్నించాను, అది వెళ్ళడి చేసే సమయములో మీ మనస్సుకు బాధ కలిగించే విషయమేమి నేను ప్రస్తావించలేదుకదా!" అని శ్యామా అనగా, అందుకు బదులుగా హేమాద్రిపంత్, "మీరు సాయికి అంతరంగికులు అని తెలుసు, కాని బాబా తన ఆంతర్యాన్ని మీ ద్వారా వెళ్ళడిచేస్తూ, నా అంతరంగంలో మెదిలే సందేహాన్ని నివృత్తి చేసి, అత్యుత్తమైన ఉపదేశము మీ నోటి ద్వారా వెలువరించిన వారి విశ్వబోధనా విధానానికి ఆనందపరవశుడనై, అచ్చెరువొంది, మాన్పడిపోయాను, మీరు చేసిన మేలు నా జీవితంలో ఎన్నటికీ మరువరానిది'' అంటూ అత్యంత కృతజ్ఞతాభివందనములతో శ్యామా చేతులును తన చేతులలోకి తీసుకొన్నాడు హేమాద్రిపంత్. అదే సమయములో మశీదులో గంటలు మ్రోగటము ప్రారంభమయ్యింది. ఆ ఘంటానాదం ఆలకించిన శ్యామా, "మధ్యాహ్న హరతి సమయము అయింది. త్వరితగతిని మశీదు చేరాలి" అంటూ తన చేతిలో చేయి ఉంచిన హేమాద్రిపంత్ చేతిని అదిమి పట్టుకొని బిరాబిరా ద్వారకామాయి వైపు నడక సాగించాడు, శ్యామాను అనుసరించటము హేమాద్రిపంత్ వంతు అయ్యింది. వారిద్దరూ మశీదు చేరేసరికి, బాపుసాహెబ్ జోగ్, బాబాకు హరతి ఇవ్వటం ప్రారంభించాడు. స్త్రీ, పురుషులతో మశీదు ప్రాంగణమంతా కిక్కిరిసి పోయింది. బాజా భజంత్రీల వాయిద్యాల ఘోషతో కలసి మధ్యాహ్న హరతి కార్యక్రమము కొనసాగుతున్నది. జనుల మధ్య త్రోవ చేసుకుంటూ, మశీదు మెట్లెక్కి బాబాకు ఎడమ వైపున శ్యామా కూర్చుని, హేమాద్రిపంత్‌ను కూర్చొనమని సైగచేశాడు. బాబా మౌనంగీకారము గ్రహించిన హేమాద్రిపంత్, బాబా వారి పాదాలకు నమస్కరించి, చేతులు మోడ్చి వారి ఎదురుగా కూర్చొన్నాడు. వెనువెంటనే సాయి, "శ్యామా ఇచ్చిన దక్షిణ ఇవ్వమని" చేతులు చాచేరు. వెనువెంటనే ముకిలిత హస్తాలతో హేమాద్రిపంత్, "శ్యామా దక్షిణకు బదులుగా 15 నమస్కారములు సమర్పించాడు, అవే మీకు నేను సమర్పిస్తున్నాను, శ్యామా ప్రత్యక్షముగా ఉన్నాడు



కనుక అతనినే అడగవచ్చు'' అంటూ శ్యామా అర్పించిన నమస్కారాల దక్షిణ సాయికి అందజేశాడు హేమాద్రిపంత్. చిరునవ్వుతో వాటిని స్వీకరించిన సాయి, "దక్షిణ సమర్పణ అయింది, మరి శ్యామాతో ముచ్చటించిన విషయాలు ఏమిటి?" అని అడుగగా, హారతి సందర్భముగా మ్రోగుతున్న గంటలు, వాయిద్యాలు, భక్తులు బిగ్గరగా పాడే హారతి పాటలను లెక్కచేయక, సాయి చెంతకు మరింత దగ్గరగా చేరి, తన అంతరంగంలో మెదిలిన ఉపదేశ భావన, శ్యామా చెప్పిన గురుసేవా వృత్తాంతము, అందులో తాను గ్రహించిన విషయము, బాబాతో చెప్పసాగేడు హేమాద్రిపంత్, "ఉపదేశము పట్ల నా మనోభావము పూర్తిగా మారిపోయింది, తాము గురువును సేవించిన దానిలో లవలేశమయినా మిమ్ములను నేను సేవించకుండా, ఉపదేశము పొందాలనుకోవటము అవివేకము, సాటిలేని మీ సన్నిధే నాకు పెన్నిధి, సద్గురు బోధన ఆలకించి, ఆచరించటమే గురువు అనుగ్రహానికి పాత్రులను చేసే మంత్రోపదేశమని తెలిసింది. నా ఎన్నో జన్మల పుణ్యం వలన మీ పాదాల చెంత చేరి, మీ సన్నిధిలో జరిగే సంఘటనల వల్ల సంస్కారాన్ని మార్చుకునే అద్భుతమైన అవకాశం నాకు లభించింది, అందులో అగ్రస్థానమైన మీ ఉపదేశ మార్గాన్ని, ఆ సంఘటనకు ప్రత్యక్ష సాక్షి అయిన శ్యామా ద్వారా ఆలకించటము, నా పూర్వజన్మ సుకృతము, ఈ సంఘటనతో నా అంతరంగాలలో ఏమూలో దాగిఉన్న అహంకారము జ్ఞానసూర్యుడైన మీ కృపాదృక్కులతో కరిగిపోతున్నది'' అంటూ, తన కన్నుల నుండి రాలిన ఆనందభాష్పాలు సాయి పాదాలపై జాలువారగా, వాటిని తుడిచే నెపంతో బాబా పాదాలను స్పృశించి, ఆ పారవశ్యంలో ఉండిపోయాడు హేమాద్రిపంత్. అనునయంనముగా హేమాద్రిపంత్‌ను నిమిరిన బాబా, "నా బోధనా విధానాన్ని గ్రహించిన నీవు, శ్యామా చెప్పిన ఆ కథలోని సారాన్ని హృదయమునందు నిలుపుకో, ఇది భావితరాల వారికి ఎంతో మేలు చేసే సంఘటన, అంతేకాదు, ఆత్మసాక్షాత్కారానికి నిరంతరము (గురు) ధ్యానము అవసరము, అది అలవరచుకున్నచో నీ మనోవృత్తులన్నీ ఒకదాని వెంట ఒకటి అణిగిపోయి, మనోశాంతి కలుగుతుంది. కోరికలన్నీ విడిచి, నిష్కాముడవై, సమస్త జీవరాశి యందుగల భగవంతుడిని ధ్యానించు, అప్పుడు ఏకాగ్రత చెందిన మనస్సు లక్ష్యం వైపు సాగుతుంది. ఎల్లప్పుడు నా నిరాకార స్వభావాన్నే ధ్యానించు, అది జ్ఞాన స్వరూపము, చైతన్యము, ఆనందమయము. దానికి ఆలంబనగా ఎదుట ఉన్న నా రూపాన్ని నఖ శిఖ పర్యంతము నిరంతరము ధ్యానించు, దాని వలన నీ చిత్తవృత్తులు అణిగి, నీ మనసులో నా రూపము స్థిరమవుతుంది, అప్పుడు ధ్యాత, ధ్యేయము, ధ్యానము (చేసే నీవు, చూడబడే రూపము, చూసే క్రియ) ఏకమై బ్రహ్మసమరసత కలుగుతుంది. తల్లి తాబేలు నదికి ఒక ఒడ్డున ఉంటుంది, దాని పిల్ల మరియొక ఒడ్డున ఉంటుంది, తల్లి వాటికి పాలిచ్చుట గాని, ఆహారము అందించటము గాని చేయదు, దాని చూపు మాత్రమే పిల్లలకు జీవశక్తిని ఇచ్చును. పిల్ల తాబేలు ఏమీ చేయక, తల్లిని జ్ఞప్తియందుంచుకొనును, తల్లి తాబేలు చూపు అమృతధార వలె వాటిపైన స్రవించును, అదియే ఆ పిల్ల తాబేలు బ్రతుకునకు, సంతోషమునకు ఆధారము. గురు శిష్యుల మధ్య సంబంధము కూడ ఇట్టిదే, ఆ రకముగా జీవించు, జీవన్ముక్తి కలుగుతుంది, మరే మంత్రము, ఉపదేశముతో పనిలేదు'' అంటూ హేమాద్రిపంత్‌కు మార్గోపదేశము చేశారు సాయి. ఇంతలో మధ్యాహ్న హారతి పూర్తి అయింది. అందరూ "శ్రీ సచ్చిదానంద సద్గురువు శ్రీ సాయినాధ మహరాజ్‌కీ జై" అంటూ జయ జయ ధ్వానములు చేసేరు, పరమానంద భరితుడైన హేమాద్రిపంత్ కూడ వారితో జతకూడి తన యావత్‌శక్తితో జయనాధము చేసాడు. ఇంతలో ఒకరు బాబాకు నైవేద్యము చేసిన కలకండను సాయి చేతిలో ఉంచారు. వెనువెంటనే బాబా దానిని హేమాద్రిపంత్ చేతిలో ఉంచి, "ఇంతవరకు జరిగిన విషయాన్ని నీవు జ్ఞప్తియందుంచుకొని, తదనుగుణముగా జీవించు, నీ స్థితి ఈ కలకండ వలె మృదుమధురమై అమృతతుల్యమై ఆనందమయ, సుఖజీవనాన్ని ప్రసాదిస్తుంది అని ఆశీర్వదించారు". అపార కరుణామూర్తి, జగద్గురువు అయిన శ్రీ సాయి ప్రేమకు పాత్రుడైన హేమాద్రిపంత్, అష్ట సాత్విక భావాలతో సాయి పాదాలనంటి నమస్కరించాడు. అటువిమ్మట జరిగిన సంఘటనను వచ్చే సంచికలో ప్రస్తావించుకుందాము.


విజయదశమి శుభాకాంక్షలతో...





**కోసూరి శ్రీనివాసరావు**

ఆర్గనైజర్

# శ్రీ శిరిడీ యాత్రస్పెషల్

**లాయరుపేట, ఒంగోలు - 523 003**

**ప్రతినెల శిరిడీ, దత్తక్షేత్ర సందర్శన నిమిత్తము మరియు ప్రతి మే నెలలో కాశీ-కేదార్‌యాత్ర నిమిత్తము టూరిస్ట్ బస్సులు ఏర్పాటు చేయబడును.**

**కాలేజీ విద్యార్థినీ విద్యార్థులకు విద్య, వైజ్ఞానిక, విజ్ఞాన విహారయాత్రలు ఏర్పాటు చేయుట మా ప్రత్యేకత.**


***Contact :***

**9849531232, 9885895304, 9966953898**

# బాబా మహా సమాధి అనంతరం

సమర్ధ సద్గురువు శ్రీ శిరిడీ సాయినాధుడు 1918 అక్టోబరు 15వ తేదీ మంగళవారం, విజయదశమి పర్వదినాన తన భౌతికదేహం వీడి నేటికి 100 సంవత్సరాలు అయింది. సాయిని చూసిన వారు కాని, సాయి సమకాలీకులుగాని నేడు ఎవరూ లేరు.

ఈనాడు లక్షలాది మంది సాయిని ఆశ్రయించటము ద్వారా కోరికలు, కష్టాలు తీరి అద్భుతమైన అనుభూతిని పొందుతున్నారు. దానికి కారణం, “ఈ భౌతిక దేహానంతరము నేను అప్రమత్తుడనే, నా సమాధి నుంచే సర్వకార్యములు నిర్వహింతును” అన్న సాయి అభయం. అంతటి జగద్గురువైన సాయినాధుడు భౌతికదేహం వీడిన తరువాత నాటినుంచి శిరిడీ సంస్థానపు ట్రస్టుబోర్డ్ 1984లో ఏర్పడే వరకు జరిగిన కొన్ని ముఖ్యమైన సంఘటనలు మీ ముందుంచుతున్నాము.



ఆత్మనిష్టులు, సద్గురువుల లోకెల్లా అగ్రేసురులైన సాయిబాబా యొక్క సాన్నిహిత్యంలో ఆయన కరస్పర్శతో సామాన్య వ్యక్తులెందరో పూర్ణపురుషులయి తరించారు. అటువంటి ప్రముఖ భక్తశిఖామణులు, సాయి తత్వాన్ని ప్రచారం చేస్తూ సద్గతి పొందిన వారి వివరాలు, సాయి పాదస్పర్శతో పునీతమైన శిరిడీ గ్రామంలో జరిగిన మార్పులు, సాయి సంస్థానం యొక్క అభివృద్ధి మొదలగు అంశాలను గూర్చి సేకరించిన విషయాలు స్థూలంగా ఇక్కడ పొందుపరచాము.

**1918 అక్టోబరు 27 :** బాబా నిర్యాణం చెందిన పదమూడవ రోజున హిందూ సాంప్రదాయం ప్రకారం శ్రాద్ధ కర్మ బాలాసాహెబ్ భాటేచే జరుపబడింది. అటు తరువాత బాపూ సాహెబ్ జోగ్, ఉపాసనీలు కలసి ప్రయాగకు పోయి గంగా తీరాన మిగిలిన కర్మలు పూర్తి చేసారు. అక్టోబరు 27 సాయిబాబా సమాధి యొక్క పూజా నిర్వహణకు 15 మంది సభ్యులతో శ్రీ బాపూసాహెబ్ బూటీ ఛైర్మన్‌గా ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది. ఇదే రోజున నానావల్లీ తన 70వ ఏట మరణించాడు.

**1918 నవంబరు 5 :** రహతాకు చెందిన కుశాల్‌చంద్ మరణించాడు.

**1919 జనవరి :** నానాసాహెబ్ నిమోన్కర్ (బాబాచే ముసలి కాకా అని పిలువబడిన వాడు) పూనాలో మరణించాడు.

**1921 :** సాయి సంస్థానం ఏర్పడింది. సాయిబాబా సమాధి మందిర నిర్మాత బావుసాహెబ్ బూటీ బొంబాయిలో మరణించాడు.

**1921 ఆగష్టు 21 :** విద్యావంతులు, ప్రముఖ న్యాయశాస్త్రులందరికీ, తనకు తెలిసిన చాలామందికి, సాయి మహిమను చాటి చెప్పి శిరిడీకి పంపి, సాయి కీర్తిని వ్యాపింపజేసిన బాబా అనుంగ భక్తుడు శ్రీ నానాసాహెబ్ చందోర్కర్ కళ్యాణిలో మరణించాడు.

**1922 :** అన్నాసాహెబ్ దబోల్కర్ (హేమాద్రిపంత్) శ్రీ సాయి సచ్చరిత్రను మరాఠీ భాషలో వ్రాయడం ప్రారంభించారు. ఇతను బాబా ఆశీస్సులతో 1910 సం॥ నుంచి బాబా యొక్క అనేక లీలలను క్రోడీకరించి పన్నెండు సంవత్సరాల తరువాత గ్రంధ రచన ప్రారంభించారు.

**1922 సెప్టెంబరు 11 :** శిరిడీ గడ్డమీద కాలుమోపిన ఫకీరును “యా సాయి” అంటూ సంబోధించిన మహల్సాపతి శిరిడీలోనే మరణించాడు. ఇతని సమాధి తన ఇంటిలోనే ఉంచబడింది.

**1923 ఏప్రిల్ :** కాకామహాజని సంపాదకత్వంలో సాయిలీల అను పత్రిక మరాఠీ భాషలో వెలువరించారు.

**1924 :** సాఠేవాడా (ప్రస్తుత గురుస్థాన ప్రదేశం) నేవాల్కర్ కొని 1939లో శిరిడీ సంస్థానానికి బహుమతిగా ఇచ్చాడు.

**1925 :** శాంతాక్రజ్‌కి చెందిన బలరాం దురంధర్ మరణించాడు.

**1925 :** దాసగణుచే రచింపబడిన భక్తి సారామృతం ప్రచురించబడింది. ఇందులో బాబా గురువైన వెంకుసా గురించి చర్చించబడింది.

**1926 :** దాదాకేల్కర్ (రావు బహద్దూర్ హరివినాయక్ సాఠే మామగారు) మరణించాడు.

**1929 జూన్ :** హేమాద్రిపంత్ శ్రీ సాయి సచ్చరిత్ర (52 అధ్యాయాలు మాత్రమే) పూర్తి చేసాడు. ఇదే సంవత్సరం జూలై 15వ తేదీన బాంద్రాలో మరణించాడు.

**1929 ఆగష్టు 29 :** సాయి సగుణోపాసన అనే హారతి పుస్తక సంకలన కర్త భీష్మ మొహ్రే (నాగపూర్ జిల్లాలో) మరణించాడు.

**1938 :** శిరిడీలో శ్రీరామనవమి ఉత్సవ కారకులలో ఒకరైన కాకామహాజని మరణించాడు.

**1938 జూలై 1 :** దాదాసాహెబ్ ఖపర్డే అమ్రోతిలో మరణించాడు.

**1939 :** పూజ్యశ్రీ బి.వి.నరసింహ స్వామి "ది సండే టైమ్" అనే ఆంగ్ల దిన పత్రికలో సాయిభక్తిని గూర్చి వ్యాసాలు వ్రాసి దక్షిణ భారతదేశంలో సాయిభక్తి ప్రచారానికి దోహదపడ్డారు.

**1940 ఏప్రిల్ 26 :** బాబాకు కుడిభుజంగా ఉంటూ ఆయన సేవలు చేసిన శ్యామా 80 సంవత్సరాల వయస్సులో మరణించాడు.

**1941 జనవరి 20 :** దామోదర్ రాస్నే మరణించాడు.

**1941 జూలై 1 :** "ఆల్ ఇండియా సాయి సమాజ్" శ్రీ బి.వి.నరసింహ స్వామిచే మద్రాసులో స్థాపించబడింది.

**1941 డిసెంబర్ 24 :** ఉపాసనీ మహరాజ్ సాకోరిలో సమాధి చెందారు.

**1944 :** సాయిలీల సంచిక ముద్రణ మూడు సంవత్సరాలు (1947 వరకు) నిలిపి వేయబడింది.

**1945 :** సాయిని మామా అని పిలిచే, సాయికి బహిఃప్రాణంగా మెలిగిన తాత్యాకోతే పాటిల్ మరణించాడు. ఇతని సమాధి లెండీబాగ్ ఇవతల ప్రదేశంలో చూడవచ్చు.

**1946 :** రఘువీర పురందరే బాంద్రాలో మరణించాడు.

**1951 శ్రీ రామనవమి :** బాబా సమాధి మందిరం ఎదురుగా 400-500 మంది భక్తులకు సరిపడే అసెంబ్లీ హాలు నిర్మించబడింది.

**1952 సెప్టెంబరు 20 :** బాబా మందిరంపై బంగారు కలశం ప్రతిష్టించబడింది.

**1953 జూలై 14 :** వామనరావు పటేల్ సన్యాసాశ్రమం స్వీకరించి సాయి శరణానంద్‌గా పేరు మార్చుకున్నారు.

**1960 నవంబరు 6 :** శిరిడీ సంస్థానం నిర్వహణ సిటీ సివిల్ కోర్టుచే తీసుకొనబడి రిసీవర్ కూడ నియమించబడ్డాడు.

**1962 అక్టోబరు 23 :** బాబా మహిమలను మహారాష్ట్రమంతా ప్రచారం చేసి సాయిబాబాపై పలుగ్రంథాలు, స్తోత్రాలు రచించిన దాసుగణు మహారాజ్ మరణించాడు.

**1963 :** లక్ష్మీభాయి షిండే (బాబా సమాధి చెందే ముందు తొమ్మిది రూపాయ నాణేలు ఈమెకు ఇచ్చారు) మరణించింది.

**1963 ఫిబ్రవరి 9 :** సాయి సన్నిధిలో దాదాపు 5 గంటలపాటు "సాయి విశ్వచైతన్యానుభూతి"(సమాధి స్థితి)ని పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారు అనుభవించారు. దానితో "తనలో చెలరేగిన అంతఃమథనానికి జవాబు కోసం చేసిన అన్వేషణ సాయి దర్శనంతో సంపూర్ణమయింది" అని అనటమే కాక లక్షలాది మందిని శుభ్రమైన సాయిమార్గంలో నడిపించి, "సాయికాబేటా", "సాయి మాస్టర్"గా ప్రసిద్ధికెక్కేరు.

**1964 :** రామచంద్రదాదా పాటిల్ మరణించాడు.

**1973 :** శ్రీ సాయిలీల సంచిక మరాఠీ భాషలోను, హిందీ, ఇంగ్లీష్ భాషలలో కలిపి ప్రచురించడం సంస్థానం వారు ప్రారంభించారు.

**1982 :** స్వామి సాయి శరణానంద్ మరణించారు. ఈయన సాయిబాబానేశరణో అను గ్రంథాన్ని గుజరాతీ భాషలో రచించారు.

**1984 ఆగష్టు 16 :** శిరిడీ సంస్థాన నిర్వహణ బోర్డ్ ట్రస్టీస్‌కు అప్పగించబడింది.

సేకరణ : **శ్రీ శిరిడీ సాయిబాబా యువ సమాజ్,** మార్కాపురం

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

ఇంట్లో ఉన్న చిన్న పిల్లలు ఎప్పుడన్నా అన్నం వదిలేస్తే పెద్దవాళ్ళు అన్నం అలా పారవేయకూడదు. "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అని అంటారు. అలా ఎందుకు అంటారు అని ఎప్పుడన్నా పెద్దవాళ్ళను అడిగినా, చిన్నపిల్లలు 100% నమ్మేలా కారణం చెప్పరు.

నిజానికి ప్రతి జీవి పుట్టక ముందే ఆ జీవికి కావలసిన ఆహార పదార్థాలు ఈ భూమి మీద పుట్టిస్తాడు ఆ భగవంతుడు. అందుకే ఏ జీవి ఈ నేల మీద పడ్డా "నారు పోసిన నీరు పోయకపోడు" అని భగవంతుని గురించి పెద్దవాళ్ళు అంటారు.

మనము ఈ భూమి మీద పడక మునుపే మనకు ఇంత ఆహారం అనీ, ఇన్ని నీళ్ళు అని ఆ భగవంతుడు, మన పూర్వజన్మలో చేసిన పాపపుణ్యాల లెక్కలు వేసి ఆహారాన్ని, నీళ్ళను, మనము ఎవరికి పుట్టాలో కూడా నిర్ణయించి ఈ భూమి మీదకు పంపుతాడు.

ఎప్పుడైతే ఒక జీవికి ఆయన ప్రసాదించిన నీళ్ళు, ఆహారం అయిపోతాయో, ఆ జీవికి ఈ భూమి మీద నూకలు చెల్లి, ఆ జీవికి ఆయువు పూర్తి అయిపోతుంది.


అందుకే మీకు పెట్టిన శుభ్రమైన పౌష్టికాహారం కానీ, నీళ్ళు కానీ, నీకు అక్కరలేదు అనిపించినప్పుడు వృథా చేయకుండా ఉంటే, ఆహారము కానీ, నీళ్ళుకానీ మరికొంచెము పెరిగి ఆయుష్మంతుడవు అవుతావు. (లేదా) నీకు అని ఆ దేవదేవుడు ఇచ్చిన ఆహారాన్ని నేలపాలు చేస్తే నీకు లెక్కగా ఇచ్చిన ఆహారం తరిగి నీ ఆయువు తరిగిపోతుంది.

ఏ తల్లి అయినా చూస్తూ చూస్తూ బిడ్డ ఆయువు తరిగిపోవడం చూడలేక అన్నం పారవేయకు అని పదిసార్లు చెబుతుంది, అవసరమైతే దండిస్తుంది, ఇదంతా మీకు వివరంగా చెప్పలేక అన్నం పరబ్రహ్మ స్వరూపం, పారవేయవద్దు అని మాత్రమే చెబుతారు.

అందుకే అన్ని దానాలలోకి అన్నదానం చాలా మంచి ఫలితాన్ని ఇస్తుంది.

**!!! అన్నదాత సుఖీభవ !!!**

**ఆహారాన్ని వృథా చేయకండి, ఆసరా లేని అనాథ, వృద్ధుల, అభాగ్యుల ఆకలి తీర్చండి.**



# శ్రీ గురు చరిత్రామృతము

రచన : వి.వి. పూర్ణచంద్రరావు

పూర్వజన్మ సంస్కారము వలన, తల్లి తండ్రులు చేసిన పుణ్యఫలము మరియు మనము చేసిన పూజలు, పునస్కారాలు, ఆచార వ్యవహారాలు, నియమ నిష్టలు, ప్రత్యేకించి ధర్మనిరతి వలన సంప్రీతుడు అయిన భగవంతుడు ఉత్తముడైన గురుసాన్నిధ్యము ప్రసాదిస్తాడు. గురువు చెంతకు చేరిన తరువాత శాస్త్ర షట్కముతో గాని, సాధనా సంపత్తితో గాని పనిలేదు. త్రిమూర్తి స్వరూపుడయిన గురువు శిష్యునికి వర్ణాశ్రమ ధర్మాలు, సదాచారము, సదసద్వివేకము, కర్మాచరణ, భక్తి, వైరాగ్యముతో పాటు చివరకు ముక్తి కూడ ప్రసాదిస్తారు. జ్ఞానజ్యోతి స్వరూపుడయిన గురువు, శాస్త్రాలలోని అంతరార్థాన్ని వివరించి, శిష్యుని చేత ఆచరింపచేసి, జన్మసార్థకత చేకూరుస్తాడు. అటువంటి సద్గురు సన్నిధియే పెన్నిధిగా భావించి, వారు సంప్రీతులయ్యేలా సేవించి, వారి కృపకు పాత్రులయ్యి జన్మ సార్థకత చెందించుకోవటమే శిష్యుని ప్రథమ, ప్రధాన లక్షణం. గురు సన్నిధికి చేరేము అంటే జన్మ సాఫల్యము చెందటం ప్రారంభమయినదని అర్థం, అటువంటి గురువును సామాన్య మానవుడుగా తలచి చరించటము జన్మను వ్యర్థం చేసుకోవటమే, మనకు గురువు ప్రాముఖ్యత తెలియజేయటానికే శ్రీరాముడు వశిష్ఠుడుని కులగురువు గాను, విశ్వామిత్రుడిని విద్యనేర్పిన గురువు గాను సేవించటము, శ్రీ కృష్ణుడు సాందీప మహర్షిని గురువుగా సేవించి మనకు ఆదర్శముగా నిలిచారు. శాస్త్రవాక్యానుసారము భగవంతుడి ఆరాధన వలన కోరిక తీరుతుంది. గురుబోధ వలన కోరిక తీరటముతో పాటు లభించిన దానిని సార్థకత చెందించుకునే సంస్కారము అలవడుతుంది. భస్మాసురుడు వేలాది సంవత్సరాలు తపస్సుచేసి శంకరుడిని ప్రత్యక్షం చేసుకొని కూడ కుసంస్కారముతో, ఇతరుల వినాశానికై అడిగిన కోరికకు తానే హతమైనాడు. గత యుగాలలో దుష్టశిక్షణ, శిష్ట సంరక్షణనార్థమై పలురూపాలలో అవతరించిన భగవంతుడు, నేటి కలియుగములో కలిబారిన పడి తన వినాశనమునకు తానే కారణుడవుతున్న మానవులను రక్షించి, అక్కున చేర్చుకొని, ఆదరించి తనంతటి వాడిగా తీర్చిదిద్దాలనే భావనతో, సకల జనోద్ధరణకై భువిపై శ్రీ దత్తాత్రేయుడుగా అవతరించి, జగద్గురువుగా భాసిస్తూ తన అవతార కార్యక్రమము కొనసాగించటము జరుగుతున్నది. ఆది గురువు అయిన శ్రీ దత్తాత్రేయుడు కలియుగములో శ్రీపాద శ్రీవల్లభులుగా, శ్రీ నృసింహ సరస్వతిస్వామిగా, శ్రీ మాణిక్య ప్రభువుగా, శ్రీ స్వామిసమర్థగా, శ్రీ శిరిడీ సాయిబాబాగా అవతరించటము జరిగింది. కలియుగములో శ్రీ దత్తాత్రేయుని రెండవ అవతారమైన శ్రీ నృసింహ సరస్వతి స్వామివారి చరిత్రలో గురు ప్రాముఖ్యత గురించిన విషయము మరింత ప్రస్ఫుటముగా తెలియజేయటము జరిగింది. భగవంతుడి ఆరాధన సాటిలేని గురుసన్నిధికి చేరుస్తుంది అన్న విషయము శ్రీగురు చరిత్రలోని 13వ అధ్యాయము మరింత తేటతెల్లము చేస్తుంది.

తన పాదస్పర్శతో తీర్థక్షేత్రాలను, పుణ్యక్షేత్రాలను పావనం చేస్తూ, తన పర్యటనలో భాగముగా, శ్రీ గురుడిగా ప్రసిద్ధికెక్కిన శ్రీ నృసింహ సరస్వతి స్వామి మంజరీకమనే క్షేత్రానికి రావటము జరిగింది. అక్కడ శ్రీ మాధవారణ్య స్వామి అనే సన్యాసి నిరంతరము భగవంతుడైన శ్రీ నృసింహస్వామిని ఉపాసిస్తూ ఉండేవాడు. ఒకనాడు ధ్యానంలో ఉండగా అతనికి శ్రీ నృసింహస్వామికి బదులుగా శ్రీ గురుని దర్శనమైంది. దానితో ఒడలెల్లా పులకించిన మాధవారణ్య, శ్రీగురుని సన్నిధికి వచ్చి వారికి సాష్టాంగ నమస్కారము చేసి, పరమానంద భరితుడై, "స్వామి నేను నిరంతరము ఇక్కడ ఉత్తర తీరాన ఉన్న శ్రీ లక్ష్మీసమేతుడయిన నృసింహస్వామిని ఆరాధిస్తూ ఉన్నాను. నా పూజలకు ప్రీతినొందిన ఆ స్వామి నేడు ప్రత్యక్షముగా మీ రూపములో నాకు దర్శనమిచ్చి, తమ చెంతకు చేర్చుకున్నారు. మీ దర్శనముతో నా జన్మ సార్థకత అయింది. నా ఉపాసనకు ఫలితం లభించింది. నా జన్మ సార్థకమైందని" గద్గద స్వరముతో పలికిన మాధవారణ్యను శ్రీ గురుడు స్పృశించి, మరొక్కసారి తమకు, శ్రీ నృసింహనకు గల అభేద స్థితిని గోచరింప చేయగా, పులకించిపోయిన మాధవారణ్య పారవశ్యంతో "ఓ జగద్గురు సార్వభౌమా! మీకు జయము, జయము. సామాన్యమైన యతిలా కన్పిస్తున్న మీరు లోకాలను ఉద్ధరించే సాక్షాత్తు త్రిమూర్తి స్వరూపులు, పరమ పురుషులు. మీ పాద దర్శనము వలన నా జన్మ కృతార్థత చెందింది" అని పలికిన మాధవారణ్యతో శ్రీగురుడు "మాధవారణ్యా నీకు మంత్ర సిద్ధి అయ్యింది, నీకు నిశ్చయమైన మార్గము లభించింది, నీవు నిత్యము శ్రీ నృసింహస్వామికి చేసే మానసిక పూజకు సంప్రీతుడైన ఆ స్వామి స్వరూపమయిన నా దర్శనము నేడు నీకు ప్రత్యక్షముగా లభించింది,

ఇపుడు నీవు దర్శించిన రూపాన్ని నిరంతరము ధ్యానించు, నీకు శాశ్వతమైన బ్రహ్మపదం లభిస్తుంది" అని మాధవారణ్యను శ్రీ గురుడు ఆశీర్వదించి, తమ గోదావరి పరిక్రమ యాత్ర కొనసాగించారు.

మంజరీకరము నుండి బయలుదేరిన శ్రీ గురుడు వాసరబ్రహ్మేశ్వర క్షేత్రము చేరేరు. స్నానానికై అచ్చటి నది వద్దకు శిష్యులతో కలసి వచ్చిన శ్రీ గురుడు, మెడలో ఒక బండ కట్టుకుని నదిలోనికి వెళుతున్న ఒకతనిని చూసి, తోడ్కొని రమ్మని శిష్యులను పంపేరు. శిష్యులతో పాటు శ్రీ గురుని చెంతకు చేరిన అతను శ్రీగురుని పాదాలపై వ్రాలి, "స్వామి నాకు ఉదరశూల రోగముంది, అన్నం తిన్న వెంటనే విపరీతమైన కడుపునొప్పితో బాధపడతాను, ఎన్ని ఔషధాలు వాడినా, ఎన్ని చికిత్సలు చేయించుకున్న ఫలితం లేకపోయింది. నేను ఆహారం స్వీకరించి నెల రోజులు అయ్యింది. నేడు ఆకలి భరించలేక కొద్దిపాటి అన్నం స్వీకరించాను, వెంటనే విపరీతమయిన కడుపునొప్పి ప్రారంభమయ్యి, క్షణక్షణము తీవ్రం కాసాగింది, ఆ బాధ భరించలేక నదిలో దూకి చావాలని నిర్ణయించుకొని, చివరిసారిగా నా ఆరాధ్య దైవమైన శివుడిని స్మరించాను. "స్వామి నేను పూర్వ జన్మలో పేదలకు అన్నదానం చేయలేదో, అతిథులను ధిక్కరించానో, ఈ జన్మలో భూమికి భారమయ్యాను, ఎట్టి పుణ్య కార్యము గత జన్మలో చేయనందు వలన కాబోలు ఈ జన్మలో కొద్దిపాటి పుణ్యము కూడ లభించలేదు, బ్రాహ్మణుల జీవనమో, పశువుల గ్రాసమో దొంగిలించానేమో, నమ్మినవారికి ద్రోహం చేశానో, లేక తల్లి తండ్రులను అవమానించానేమో, లేక ఎన్నో జీవులకు నివాసయోగ్యమైన వనానికి నిప్పు పెట్టేనేమో, తల్లి తండ్రులను విడిచి భార్యతో కలసి మృష్టాన్నభోజనము చేసానో, లేక వధూవరులను చంపేనేమో లేకుంటే ఇటువంటి వ్యాధి నాకెందుకు వస్తుంది. నా ఆరాధ్య దైవమైన ఈశ్వరుడుని సరిగా సేవించలేదేమో, నోటి దురుసుతో ఏ సద్గురువును అయినా నిందించానేమో లేకుంటే ఏ దైవమూ నన్ను ఎందుకు కరుణించటము లేదు, నావంటి వారికి ప్రాయశ్చిత్తము మరణమేనని భావించి, మదిలో పలుతెరుగల ఈశ్వరుడిని వేడుకుంటూ ప్రాయోపవేశం చేసుకోదలచి, నదిలో దూకి చావాలని బయలుదేరేను. నా దీనావస్థను చూసి ద్రవించిన ఈశ్వరుడు, తమ శిష్యుల ద్వారా మీ పాదాల చెంతకు చేర్చేరు" అంటూ, శ్రీ గురుని పాదాలపై పడి అనన్యాభి గురించి తెలిపి భోరున విలపించాడు ఆ బ్రాహ్మణుడు. భగవంతుడు కోపించిన త్రిమూర్తి స్వరూపుమైన గురువు రక్షించగలడు అనే శాస్త్రవాక్యానికి ప్రతీకగా నిలిచిన శ్రీ గురుని అద్భుతమైన లీలా విలాసాలను, అటుపిమ్మట జరిగిన అద్భుత సంఘటనను వచ్చే సంచికలో ప్రస్తావించుకుంటాను.

# పండుగలు - పర్వదినాలు

## అక్టోబరు - 2018

2 గాంధీ జయంతి
9 మహాలయ అమావాస్య
10 శరన్నవరాత్రులు ప్రారంభం
12 శ్రీ భీమారథి (తామ్రపర్ణి) నదీ పుష్కరాలు ప్రారంభం
15 శ్రీ సరస్వతి పూజ
17 శ్రీ దుర్గాష్టమి
18 మహర్నవమి, విజయదశమి
శ్రీ శిరిడీ సాయిబాబా శత(100వ) మహాసమాధి మహోత్సవాలు
23 శ్రీ భీమారథి (తామ్రపర్ణి) నదీ పుష్కరాలు ముగింపు
26 అట్లతద్ది
30 పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారి జయంతి (తేదీ ప్రకారం)

## నవంబరు


1 మహద్గురు శ్రీ పూర్ణానందస్వామి జయంతి (తేదీ ప్రకారం)
6 నరక చతుర్దశి
అవధూత శ్రీ నాంపల్లి బాబా ఆరాధనోత్సవము (తేదీ ప్రకారం)
7 దీపావళి
9 భగినీ హస్త భోజనము
11 నాగుల చవితి
12 శ్రీ సాయి దీక్షలు (మండలం) ప్రారంభం
17 కాళహస్తి అవధూత శ్రీ వేణుగోపాలస్వామి ఆరాధనోత్సవము
21 శ్రీ రంగావధూత జయంతి
23 కార్తీక పౌర్ణమి
అవధూత శ్రీ పూండీస్వామి ఆరాధనోత్సవము (తిథి ప్రకారం)
శ్రీ గురునానక్ జయంతి

## డిసెంబరు



2 శ్రీ సాయి దీక్షలు (అర్ధ మండలం) ప్రారంభం
16 ధనుర్మాసం ప్రారంభం
18 ముక్కోటి ఏకాదశి, గీతా జయంతి
21&22 శ్రీ దత్త జయంతి మహోత్సవాలు
22 శ్రీ దత్త జయంతి, సాయి దీక్షలు విరమణ
24 శ్రీ ఉపాసనీ బాబా ఆరాధనోత్సవము
25 క్రిస్టమస్
30 భగవాన్ శ్రీ రమణ మహర్షి జయంతి
31 ఆంగ్ల సంవత్సరం 2018కి వీడ్కోలు
నూతన ఆంగ్ల సంవత్సరం 2019కి ఆహ్వాన ప్రత్యేక సత్సంగమము

## జనవరి - 2019

1 ఆంగ్ల నూతన సంవత్సర ప్రత్యేక సత్సంగమము
14 భోగి పండుగ
15 ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం, మకర సంక్రాంతి
16 కనుమ, అవధూత శ్రీ రామిరెడ్డి తాత ఆరాధనోత్సవము
26 రిపబ్లిక్ డే
27 హజరత్ శ్రీ తాజుద్దీన్ బాబా జయంతి
30 మహాత్మగాంధీ వర్ధంతి




# ఒక్క క్షణం !

భగవంతునికి శరణాగతి చెందటం అంటే ఏమిటీ? మున్ముందుగా మనం తెలుసుకోవలసిన అంశం ఒకటి ఉన్నది. జీవితంలో ఏది జరగాలన్నా అందుకు మన ప్రయత్నాలు ఏ మాత్రం అక్కరకు రావు. ఇక ముక్తిని గురించి చెప్పేది ఏముంది? ఇది అత్యంత ప్రధానమయిన అంశం. నీవు నీటిలో పడిపోయావనుకో, ఈత రాక బెంబేలెత్తిపోయి, 'నేను మునగ కూడదు, నేను మునగ కూడదు' అనుకుంటూ కాళ్ళూ చేతులూ ఆడిస్తావు. భయాందళనల వల్ల నీళ్ళు త్రాగుతావు. మునిగిపోతావు. అలాకాక ఆలోచనలు కట్టిపెట్టి, ప్రయత్నాలకు స్వస్తిపలికి, కదలక ఉన్నావంటే సరాసరి నీటి అడుగు భాగానికి చేరుకుంటావు. అంతట నీ శరీరం దానంతట అదే పైకి వస్తుంది. జెట్టీకి ఎన్నో కాళ్ళు ఉంటాయి. అది ఎట్లా సంబాళించుకొని వస్తున్నది? అంటే, అది తన కాళ్ళను గురించి అసలు పట్టించుకోదు. అప్రయత్నంగా, సహజంగా, వాటి అంతట అవి పనిచేస్తుంటాయి. ఒక వృద్ధురాలు రైల్లో ప్రయాణిస్తోంది. రైలు మరీ నెమ్మదిగా పోతున్నట్లు ఆమెకు అనిపించింది. ఆమె లేచి, పెట్టెలో చివరకు వెళ్ళి, రైలు పెట్టెను చేతులతో నెట్టనారంభించింది. ఏమవుతుంది దానితో? మనం నిద్రపోతూ, నిద్రలో మేల్కొనేందుకు ప్రయత్నం చేయగలమా? మన ప్రయత్నాలు ఎందుకూ కొరగావు. ఒక శిష్యుడు గురువుతో చర్చకు దిగాడు. మన ప్రయత్నాల వల్ల ప్రారబ్ధాన్ని తప్పించుకోవచ్చును అని అతని వాదన. గురువు, "కాదు నాయనా, జరిగేది జరుగక మానదు, నీవేమి చేయలేవు" అని చెప్పారు. శిష్యునికి అది అంగీకరింపదగినదిగా తోచలేదు. "అయితే, గురువుగారు, మీకు భవిష్యత్ తెలుసుకదా! ఎప్పటి సంగతో ఎందుకు? రేపు సాయంకాలంలోగా నేను ఏమి చేస్తానో చెప్పండి." అన్నాడు. గురువు ఇలా చెప్పారు, "నీవు ఏమి చేసినా, ఏమి చేయకపోయినా, 'రేపు సాయంకాలంలోగా నీవు ఒక గ్లాసు పాయసం మాత్రం త్రాగుతావు', ఇది జరిగితీరుతుంది. దివ్యదృష్టితో చూశాను" అన్నాడు గురువు.



'ఎలా త్రాగుతానో చూస్తాను', అని పంతంబూని శిష్యుడు మర్నాడు ఉదయమే కడుపు నిండా అన్నం తిని, అరణ్యంలోకి పోయి, దట్టమైన చెట్లు ఉంటే అక్కడ ఒక పెద్ద మర్రిచెట్టు ఎక్కి కొమ్మల నడుమ దాక్కొని కూర్చున్నాడు. చీకటి పడగానే దిగి ఇంటికి పోయి, 'ఏది నేను త్రాగలేదు కదా' అని చెప్పవచ్చు అనుకున్నాడు. కాని మధ్యాహ్నానికి పెళ్ళివారి బృందము ఒకటి అక్కడకి వచ్చింది. బండ్లు కట్టుకొని వచ్చిన వారందరూ, ఈ మర్రిచెట్టు క్రింద చోటుచూసుకొని, బండ్లు విప్పుకొని వంట ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఒక పెద్దగిన్నెలో పాయసం కూడా వండుతున్నారు. పాయసం వాసన చెట్టుపై ఉన్న శిష్యునికి సోకుతుంది. ఇంతలో దొంగల ముఠా వచ్చి వీరిని ముట్టడించింది. వీరంతా చెల్లాచదురై పారిపోయారు. వంటలు సిద్ధంగా ఉన్నాయి. ముఖ్యంగా పాయసం గిన్నె ఆహ్వానిస్తుంది. పిండి వంటలతో సహా బాగా భోజనం దొరికిందని పొంగిపోయి దొంగలు, ముందుగా పాయసం త్రాగుదామనుకున్నారు. గ్లాసులో పాయసం పోసుకొని త్రాగబోతుండగా, వారిలో ఒకడికి సందేహం వచ్చింది 'ఒకవేళ పారిపోతున్న పెండ్లివారిలో ఎవరైనా ఇందులో విషం కలిపేరేమో, ఇక్కడే ఎక్కడో నక్కి కూర్చున్నారేమో' అని. ఆ మాట విని త్రాగటం మానుకొని, వాళ్ళు అటూఇటూ చూశారు. శిష్యుడికి గుండెలు దడదడలాడుతున్నాయి. కాళ్ళు వణుకుతున్నాయి. చెట్టుపైన ఆకులు నడుమనుండి చప్పుడు వినిపించి, దొంగలు పైకిచూస్తే, శిష్యుడు గజగజ వణుకుతూ కూర్చొని ఉన్నాడు. దొంగలు గద్దించేసరికి అతను భయంతో జారి క్రింద పడ్డాడు. దొంగలకు అప్పుడు అనుమానం గట్టిపడింది. 'వీడు తప్పనిసరిగా విషం కలిపే ఉంటాడు. ముందు వీడిచేత పాయసం త్రాగిద్దాం. రోగం కుదురుతుంది' అనుకున్నారు. 'నీవీ పాయసం త్రాగు, ముందు' అని అతనికి గ్లాసు ఇచ్చారు. శిష్యుడు భయంతో, 'వద్దు, వద్దు, నాకు ఆ పాయసం వద్దు, మీరు మరేమి ఇచ్చినా త్రాగుతాను, ఇది మాత్రం వద్దు' అన్నాడు. ఇంకేముంది? దొంగలకు తమ అనుమానం నిజమే అని తోచి, శిష్యుణ్ణి నేలమీద పడుకోబెట్టి, కాళ్ళూ, చేతులూ గట్టిగా పట్టుకొని నోట్లో గ్లాసెడు పాయసాన్ని పోసి, త్రాగించారు. గుటక వేయకపోతే రెండు గుద్దులు గుద్దారు. శిష్యుడు పాయసం త్రాగాడు. కాని దొంగలు అనుకున్నట్లు అతను చావలేదు. లేచి కూర్చుని తనగోడు వినిపించి, వాళ్ళచేత మరల తన్నులు తిని, దేవుడా రాముడా అనుకుంటూ అతను ఇంటికి వచ్చి, గురువు కాళ్ళమీద పడ్డాడు. కనుక జరిగేది జరుగుతుంది. జరుగనిది జరగనే జరగదు. మన ప్రయత్నాలుగానే మిగిలిపోతాయి.

అయితే ఇది నోటితో చెప్పినంత సులువుగా అమలుచేయటం కష్టం. ప్రయత్నాలు అన్నీ వదిలిపెట్టి, చేతులు పైకెత్తి నిల్చోవటం సాధ్యమయినదిగా కనిపించదు. అసలు ఈ మాటను త్రికరణ శుద్ధిగా నమ్మటం కూడా శక్యమయిన విషయంగా ఉండదు. నాస్తిడొకడు కొండ శిఖరం మీద నుండి అఘాతంలోకి జారి పడుతున్నాడు. జారి పడుతుండగా ఒక చిన్న చెట్టుకొమ్మ ఆసరాగా దొరికితే పట్టుకున్నాడు. అతని బరువుకు ఆ చెట్టు వేళ్ళు ఊడివస్తున్నాయి. వాడు క్రిందికి పడిపోయే ప్రమాదం ఏర్పడింది. అప్పుడు ఆ నాస్తికునికి భగవంతుడు గుర్తుకు వచ్చాడు. "హే భగవంతుడా! నీవు ఉంటే, నన్ను కాపాడు. అప్పుడు నిన్ను నమ్ముతాను. లోకంలో నీవు ఉన్నావని ప్రచారం చేస్తాను. నీమీద ఒట్టు" అన్నాడు. అతనికి ఆకాశవాణి వినిపించింది. "ఆపదలో ఉన్నప్పుడు మొత్తుకోవటం కాదు నిజంగా నమ్మకం ఉండాలి". "ఉంది, ఉంది" అన్నాడు నాస్తికుడు. అయితే, ముందు ఆ చెట్టుకొమ్మను వదిలిపెట్టు అని ఆకాశవాణి చెప్పింది. అప్పుడు ఆ నాస్తికుడు ఇలా అన్నాడు, "ఈ చెట్టుకొమ్మను వదిలిపెట్టాలా? నేనేమన్నా పిచ్చివాడిలాగా కనిపిస్తున్నానా?". సారాంశం ఏమిటి? మన ప్రయత్నాలు మన ప్రయత్నాలుగానే ఉంటాయి. భగవంతుణ్ణి మాత్రం ప్రార్థిస్తాం, "అంతా నీదే భారం" అని. గాలిలో దీపం పెట్టి, "గంగానమ్మా నీ మహిమ" అని అనకూడదని మన తర్కం. మన ప్రయత్నం మనం చేసి దైవాన్ని వేడుకోవాలని మనకుండే సామాన్య అభిప్రాయం. పొలం దున్ని, గింజలు వేస్తే, వర్షం కురిసి పంట పండుతుంది. దున్నకుండా అలాగే ఉంచితే, వర్షం వచ్చినా ఏమి ప్రయోజనం అని మనకుండే సాధారణమైన ఆలోచన. దున్నాలనే సంకల్పం కూడ దైవ సంకల్పమనే విషయం మరిచిపోయి సగం మనకూ సగం దేవునికీ పంచి ఇస్తుంటాము. కాని మన ప్రయత్నాల వల్ల ఏమీ కాదు. మనమనుకున్నది జరగదు. మనకున్నది తప్పదు. ఇది ముమ్మాటికీ సత్యం. శరణాగతిలో మొట్టమొదటి అంశం ఇది.

"అంతా ఆ భగవంతుడే చేస్తున్నాడు, ఆయనే ఈ సమస్తాన్నీ నడిపిస్తున్నాడు, తన ఇచ్ఛానుసారం". ఈ సత్యాన్ని తెలుసుకోవటం శరణాగతిలోని రెండవ అంశం. "నీ ఇచ్ఛయే సాగనీ" అనుకోవటం తప్ప మనదేమీ లేదు. "ఏది జరిగినా, అది భగవంత్సంకల్పాన్ని బట్టే జరుగుతోంది" అని గ్రహిస్తే, "మన వల్ల ఇది అయింది, ఇది కాలేదు" అనే కర్తృత్వభావన నిశిస్తుంది, అహంకారం నశిస్తుంది. రైల్లో ప్రయాణిస్తూ నెత్తిన మూట ఎందుకు? దాన్ని ప్రక్కన పెట్టుకుంటే, మనల్నీ, మన మూటనూ రైలు మోసుకొనిపోతుంది. గోపురం మీద చెక్కబడిన మనిషి బొమ్మ గోపురాన్ని మోస్తుందా? గోపురాన్నీ, గోపుర శిల్పాన్నీ భూదేవే మోస్తుంది. అలాగే సమస్తాన్నీ భగవంతుడే నడిపిస్తున్నాడు. మనం నిమిత్తమాత్రులమే.

"అంతా ఆ భగవంతుడే చేస్తున్నాడు, చేయిస్తున్నాడు అనుకోవటమే కాదు. ఆ భగవంతుడు చేసేదంతా మన మంచికే చేస్తున్నాడు" అని గ్రహించవలసి ఉంది. ఇది శరణాగతిలోని ముఖ్యమయిన మూడవ అంశం. రజకుడు బట్టలు బండకేసి బాదటం, మురికిని పోగొట్టేందుకే, చించి పోగులు పెట్టేందుకు కాదు. శిల్పి ఉలితో రాయిని చెక్కటం, బండరాతిని అందమైన విగ్రహంగా మలిచేందుకే. కష్టం వచ్చినా, సుఖం వచ్చినా అదంతా భగవంతుడు మన మంచికే చేస్తున్నాడు. ఒకనాడు రాజుగారు వేటకు బయలుదేరి, కత్తిని ఒరలో పెట్టుకోబోతుండగా, కత్తి జారి కాలి బొటనవ్రేలు మీద పడి, వ్రేలు తెగిపోయింది. మంత్రి ప్రక్కనే ఉండి, "అంతా మన మంచికే" అన్నాడు. రాజుకు కోపం వచ్చి, మంత్రిని జైల్లో బంధించాడు. "అంతా మన మంచికే" అంటూ మంత్రి జైలుకు వెళ్ళాడు. రాజు వేటకై అడవికి వెళ్ళి, అటవికుల చేతికి చిక్కాడు. వాళ్ళు ఆయనను దేవికి బలి ఇవ్వబోయి, కాలిబొటన వ్రేలు తెగి ఉండటం చూసి, వదిలిపెట్టారు. అన్ని అవయవములు సవ్యంగా ఉన్నవాడినే దేవికి బలియివ్వాలి అని వాళ్ళ నియమం. బ్రతుకా జీవుడా అని రాజు తిరిగి వచ్చాడు. 'కాలివ్రేలు తెగటం మంచిదే అయ్యింది. మంత్రి చెప్పిన మాట నిజమే' అనుకున్నాడు. రాజు మంత్రిని జైలునుండి విడిపించి, ఇలా అన్నాడు. 'మీరు చెప్పింది నిజమే, వ్రేలు తెగినందువల్ల నా ప్రాణం నిలిచింది. అయితే మీరు జైలుకు వెళ్ళటం ఏ రకంగా మంచిది?' రాజా! జైల్లో ఉంచకపోతే, మీ వెంట వచ్చిన నన్ను దేవికి బలియిచ్చే వాళ్ళు, మీకు బదులుగా, అది తప్పిపోయింది' అన్నాడు మంత్రి.

"మన చేతిలో ఏమీలేదు. జరిగేది ఎలాగూ జరుగుతుంది. జరిగేదంతా భగవత్సంకల్పానుసారం జరుగుతోంది. భగవంతుడు చేస్తున్నదంతా మన మంచికోసమే చేస్తున్నాడు." ఈ దృష్టి శరణాగతుడయిన వాని దృష్టి, ఉన్నతమయిన ఆధ్యాత్మిక స్థాయికి చెందిన దృష్టి.

"భగవంతుడు ఎలా సృష్టించాడో, అట్లా ఉండడంలో తృప్తి పడాలి", "మీ భారములు నాపై పడవేయుడు నేను మోసెదను, నా సహాయము గాని, సలహా గాని కోరిన తక్షణమే ఒసంగ సంసిద్ధుడను", "నీవు నిశ్చింతగా కూర్చో, అవసరమైనదంతా నేను చేస్తాను" అన్న శ్రీ శిరిడీ సాయిబాబా అభయాన్ని అనుసరించి తగురీతిన జీవించటమే నిజమైన శరణాగతి. అదే శ్రీ శిరిడీ సాయిబాబా మహాసమాధి శతాబ్ది మహోత్సవాల సందర్భముగా మనము అర్పించే దక్షిణ కావాలి. కాదంటారా! ఒక్క క్షణం ఆలోచించి విజయదశమి వేడుకలు నిర్వహణకు సంసిద్ధులమవుదాము.

సేకరణ, సంకలనము : **శ్రీమతి ఆర్.సాయి సృజన,** గురుగామ్

# జిజ్ఞాస



అనేక సందర్భాలలో సత్సంగసభ్యులు అడిగిన ప్రశ్నలకు పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారు ఇచ్చిన జ్ఞానగుళికలను కొన్నింటిని అక్టోబరు 30వ తేదీ వారి జన్మదిన సందర్భముగా జిజ్ఞాసువులకు అందజేస్తున్నాము. **– సంపాదకుడు**

**ప్రశ్న : సాధన అంటే ఏమిటి?**

**జవాబు :** "ఇతరులను బాగుపరచేందుకు ఈ పనిచేస్తున్నాను అంటే – ఆక్షణం నుండే నీ పతనము ప్రారంభమైనదని గుర్తించటమే సాధన". "సంస్కారాల మార్పుకోసం చేసే తీవ్రమయిన ప్రయత్నమే సాధన".

"సర్వజ్ఞుడు, సర్వసమర్థుడు అయిన సాయికంటే మనము ఎక్కువగా చేయగలమా? ఎక్కువ సమర్థులమా? సర్వులను ఆదుకొనేందుకు సాయి బద్ధకంకణులై ఉండగా వారికంటే మనము దయామయులమా? సాయిముందు మనము ఎంతటి వారలము? మన సాధన కొరకే ఇతరులను బాగుపరచే కార్యక్రమాలు చేస్తుండటం, ఆయా కార్యక్రమాలు నిష్కామకర్మగా చేస్తుండడం మన విధి. అవి మన సాధన కొరకు మాత్రమే చేయాలి – వాటి ఫలితం బాబాది. అలాంటి నిష్కామకర్మ చేయనిదే ఇతరులతో కలవనిదే మనలోని లోపాలు మనకు తెలిసిరావు. తెలిసిరానిదే వాటి నిర్మూలనకు వివేక, విచారాలు, పశ్చాత్తాపము, ప్రాయశ్చిత్తము మనలో జరుగవు. ఆ లోపాలు అన్యథా నిర్మూలించబడవు. అంతేగానీ ఇతరులను బాగుపరచడం ఒక్కటే మన ధ్యేయం కాకూడదు. మన నిష్కామకర్మ ద్వారా ఎదుటివారు బాగుపడిన పడవచ్చు లేకుంటే లేదు. కానీ ఆకృషి ద్వారా మనలోని దోషాలు మనం గుర్తించి నిర్మూలించుకోవాలి" అదే సాధన.

**ప్రశ్న : శ్వాస మీద ధ్యాస అంటే ఏమిటి?**

**జవాబు :** శ్వాసమీద ధ్యాస అంటే గట్టిగా శ్వాసను లాగి వదలమని కాదు అర్థం. తీరిక సమయాలలో మనసు అన్యచింతలకు పోకుండా దానికి పని కల్పించాలి. అలా మనసుకు పని కల్పించే సాధనే శ్వాసను గమనించడం. మనసును నిర్బంధించకుండా కొంచెం ఆలోచించ నివ్వాలి. ఎలాగు ఈ శ్వాసకు ఆధారం మన ప్రాణశక్తే, బయట ఉండే గాలి, నేను శ్వాసిస్తున్నాను అని తెలుసుకునే ఎరుక. ఇవి అన్ని జీవులలోనూ ఉన్నాయి. మనలోనూ ఉన్నాయి. అయితే మనం దేహపరిమితులమనే భ్రాంతిలో ఉన్నాము. "ఈ భ్రాంతిని పోగొట్టి అంతటా ఉన్న నీ తత్వం అనుభవానికి వచ్చేటట్లు అనుగ్రహించి కావవే వరదా!" అని పదేపదే చింతన చేయడమే శ్వాసను గమనించడమని ఈనాడు తెలుస్తున్నది. మార్గాన నడుస్తున్నప్పుడు, విశ్రాంతిగా పడుకున్నప్పుడు, కూర్చునప్పుడు ఈ విధంగా మనసును మన ఆధీనంలో ఉంచుకోవడం సాధకులకెంతో అవసరం.

**ప్రశ్న : పుస్తకాలు, కరపత్రాల ప్రచురణ వలన ఫలితం ఉంటుందా?**

**జవాబు :** సాధారణంగా పూజ, అన్నదానం చాలా గొప్ప సత్కర్మలని తలచి, శక్తిగలవారు అందు నిమిత్తము ఎంత ఖర్చుకైనా వెనుకాకకుండా చేస్తారు. కాని ఆధ్యాత్మిక పుస్తక, కరపత్రాల ప్రచురణ ఎంతో గొప్ప సత్కర్మ అవుతుంది. తద్వారా అనేక ప్రాంతాలవారితో అక్షర సత్సంగమము చేసినట్లు అవుతుంది.

"అన్నదానం గొప్పదే అయినా అది ఆకలి తీర్చగలదు కాని హృదయ పరివర్తన కల్గించలేదు. రాగద్వేష అసూయాది భావాలలోగాని, సాటి వ్యక్తులపట్ల, సంఘటనలపట్ల మన యోచనా రీతిలోగాని కించిత్తుకూడా మార్పును తేలేదు. కానీ సత్సంగము మనిషిలో పరివర్తన తెచ్చి ధర్మప్రవృత్తి కల్గించి, జన్మ పరంపరలనే మారుస్తుంది. అందుకనే అట్టి విద్యాదానం ముల్లోకాలూ దానమిచ్చినంతటి గొప్పదని భారతంలో వ్యాసుడు వ్రాశాడు". కనుక "సాయిప్రచారం చేయి, నీకు కలిగిన అనుభవాలు ఇతరులతో చెప్పు, సాయిచరిత్ర పుస్తకాలను ఇతరులకు ఇవ్వడం వలన కలిగే ఫలితం చాలా గొప్పది. ఎన్నో యాగాలు చేసిన ఫలితం వస్తుంది. కనుక పుస్తక ప్రచురణ, పుస్తకములు చదివేవారికి అవి అందివ్వడం ఎంతో గొప్ప ఆధ్యాత్మిక యజ్ఞము అవుతుంది".

**ప్రశ్న : సత్సంగం ఎందుకు చేయాలి? దాని ప్రయోజనము ఏమిటి?**

**జవాబు :** సత్సంగం చేసినందున చదివేవారికి, వినేవారికి తమలోని లోపాల ప్రసక్తి వచ్చినప్పుడు హృదయంలో కలుక్కుమనిపిస్తుంది. కొంతమంది తీవ్ర పరితాపానికి గురియై ఈ జన్మలోనే ఆయా లోపాలు తన ప్రవర్తన నుండి నిర్మూలించుకుంటారు. ఒకవేళ అలా నిర్మూలించుకోలేకుంటే హృదయాలలో కలుక్కుమనే బాధ భావాలుగా ఈ జన్మకు సంస్కారంగా నిలచిపోయి వచ్చేజన్మకు సంక్రమిస్తుంది. సత్సంగం

నిర్వహించినవారు అలాంటి దుర్గుణ రాహిత్యానికి కలుక్కుమనే పునాదిరాయి వేశారన్నమాట. అది మహాగొప్ప పుణ్యకార్యము. భూమిలో రెండు గూటాలు నాటబడి ఉన్నాయి. ఒక గూటాన్ని నిత్యం కొంతసేపు కదిలించి వదిలేస్తున్నాము. మరి యొకదాన్ని అలా కదిలించమనుకోండి. కొంతకాలానికి ఈ కదిలించే గూటం సులభంగా పీకేసేందుకు వీలౌతుంది. కదిలించనిది ఒకేరోజు పీకాలంటే ఊడిరాదు. అలాగే మనలోని దుర్గుణాలుకూడ. కనుక నిత్యం సత్సంగం చేయడం ఎంతైన అవసరము.

**ప్రశ్న : సార్! మన ఖర్మ ఎలా ఉంటే అలాగే జరిగితీరుతుందికదా? అలాంటప్పుడు సద్గురువుతో పనేముంది?**

**జవాబు :** మీరు చెప్పింది నిజమే అయితే సద్గురువు విషయంలో సాధారణమైన సూత్రాలు పొసగవు. ఒక భక్తుడు సద్గురుని కృపకు పాత్రుడయ్యాడంటే అతనిని సద్గురువు ఎలా నడిపిస్తాడనేది చాలా చిత్రంగా ఉంటుంది. ఆ భక్తునికి సంబంధించిన భవిష్యత్తును గూర్చిన ఫిల్మంతా సద్గురుని పరమవుతుంది. కావాలంటే ఆ ఫిల్ములో అవసరమైన భాగాలు కాల్చేసేదానికి గాని, ఆ ఫిల్ములోని బొమ్మలు మార్చి వేరేవి వ్రాసేందుకుగాని, లేక ఆఫిల్ములోని కొన్నిభాగాలు ప్రస్తుత జీవితంలో అనుభవానికి రాకుండా మరొక జన్మకు మార్చేందుకుగానీ, లేక అదే జీవితంలో ఆ వ్యక్తి ఆధ్యాత్మికంగా బాగా ఎదిగి ఆ అనుభవాలకు చలించకుండా ఓర్పుతో అనుభవించే మరొక భవిష్యత్ కాలానికి మార్చడానికిగానీ ఆయనకు అధికారముంటుంది. గనుక సద్గురు కృప పొందిన వారికి సద్గురువు చేయనిదంటూ ఏమీలేదు. ఆ భక్తుని ఆధ్యాత్మిక పురోభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సద్గురువు ఏమైనా చేయగలరు. ఒక్కొక్కప్పుడు ఆభక్తుని ప్రారబ్ధాన్ని స్వప్నాలలో అనుభవింపజేయడం, జాగ్రత్తులో దాని బాధలేకుండా చేయటము కూడ మనం చూస్తాము. బాబా చరిత్రలో రక్తం కక్కుకునే క్షయవ్యాధిగ్రస్తుని చెడ్డకర్మను స్వప్నంలో టీచర్ కొడుతుంటే అరచేతులనుండి రక్తం కారుతూ అతడు తీవ్రంగా ఏడుస్తాడు. మరొకరోజు ఎవరో రోడ్డు రోలరును అతని గుండెలమీద నడుపుతున్నారు. అతడు భయంకరంగా ఏడుస్తున్నాడు. తర్వాత స్వప్నం అంతరించింది. ఆ భక్తునికి ఆరోగ్యం చేకూరింది. కనుక మన ఆధ్యాత్మిక, లౌకిక అభివృద్ధి దృష్ట్యా సద్గురుని పాత్ర గణనీయంగా ఉంటుంది. ఐతే సద్గురుని కృప పొందటంలోనే భక్తుని సామర్థ్యమంతా ఇమిడి ఉంటుంది.


**పశ్న : కొంతమంది చన్నీటి స్నానం చేసి తడిబట్టలతో ప్రదక్షిణం చేస్తారు. కొంతమంది పొర్లుదండాలు పెడతారు. మరి కొంత మంది అడుగడుగునా దండాలు పెడతారు. ఇవన్నీ దేవుని మెప్పిస్తాయంటారా?**

**జవాబు :** వాటివల్ల తప్పక ఫలితం ఉంటుంది. ఎలాగంటే, నేను హిమాలయాల సమీపంలో (టిబెట్టు అనుకొంటాను) ఒక తెగ సాధువులను చూచాను. వాళ్ళు నిజమయిన సాధకులే. వాళ్ళు ధరించిన గొంగళ్ళు ఎంతో మొరటుగా వున్నాయి. మన శరీరానికి తగిలితే తగిలినచోటల్లా దద్దులు రావడం ఖాయం. ఆ గొంగళ్ళు వాడుతారు. ఈసాధువులు మాత్రం లోపల కౌపీనం తప్పిస్తే మరెలాంటి ఆచ్ఛాదనా లేకుండా ఈ గొంగళ్ళు నిరంతరం కప్పుకునే వుంటారు. ఆ గొంగళ్ళు నిరంతరం వారి శరీరాన్ని బాధ కలిగిస్తూ వుంటాయి. అది నిర్వివాదాంశము. "మీరు ఇలాంటి మొరటు గొంగళ్ళు ఎందుకు ధరిస్తారు, అందరిలాగా కాస్త మృదువైన గొంగళ్ళు ఎందుకు ధరించకూడదు?" అని నేను వాళ్ళను అడిగాను. వాళ్ళ సమాధానం 'మన ప్రారాబ్ధానుసారం మనం అనుభవించవలసిన అనేక శరీర బాధలు వుంటాయి. అవి ఎప్పుడు అనుభవానికి వస్తాయో చెప్పలేము. ఇలాటి గొంగళిద్వారా అనుక్షణం కొంతబాధ అనుభవిస్తుంటే ప్రారబ్ధవశాత్తూ ఎక్కువగా అనుభవించవలసిన బాధలు ఒకేసారి మనకనుభవానికి రాకుండా వుంటాయి. కనుక పెద్ద జబ్బుతో సాధనకు అనర్హులమయ్యేకంటే నిరంతరం కొంత ప్రారబ్ధాన్ని అనుభవిస్తూ దైవకృప కొరకు కృషిచేస్తుండడం మంచిది. కనుక ఈ చన్నీటి స్నానాలు, తడిగుడ్డలువంటి సాధనలద్వారా మన ప్రారబ్ధం చాలా త్వరగా ఖర్చయి మనకు భవిష్యత్తులో తెరిపి చిక్కడం జరుగుతుంది. ఉపవాసాల ద్వారా కూడా ఇదే జరుగుతుంది. అయితే ఆ సాధన చేసేవారి దృక్పథం, దృష్టి అలా ప్రారబ్ధం క్షయం చేసుకోవటం కోసమేనని గుర్తుండాలి లేకుంటే కేవలం అవి ఆడంబరంగా, అలవాటుగా మాత్రమే మిగిలిపోతాయి. అందుకే యాంత్రికముగా ఆచరణ అర్థరహితముగా చేసేవారి ఉపవాసాలను, ఆచార వ్యవహారాలను బాబా నిరసించింది.

**ప్రశ్న : విధి నిర్ణయం అంటారుగదా. అంతా విధినిర్ణయం ప్రకారం జరిగేటట్లయితే ఇక మన ప్రయత్నమేముంది ?**

**జవాబు :** "విధి నిర్ణయంపై అచంచల విశ్వాసంతో ధర్మం తప్పకుండా నడుచుకోవడమొక్కటే మనం చేయగలిగింది. ఏ శరీరానికి ఏమేమి అనుభవంకావాలో, అవన్నీ ముందే నిర్ణయించబడి వుంటాయి. అవి ఆ శరీరానికి అనుభవమై తీరుతాయి. ఎక్కువగా అనుభవించాలనే మిషతోనో, తప్పించుకోవాలనే మిషతోనో అధర్మంగా ప్రవర్తింపచూడటం పనికిరాదు. అలాంటి ప్రవర్తనవలన మనకు చెడ్డ సంస్కారాలు డెవలప్ అయి, నీచ జన్మలకు పునాదులేసుకుంటామన్న మాట. ఇష్టాయిష్టాలు లేకుండా బాబా సంకల్పాలకు వినమ్రులయి తలఒగ్గడమే మనం చేయదగ్గపని. మనకేదైనా నిర్ణయం మార్చడంవలన మనకు మంచి జరుగుతుందని బాబాగారు తలుస్తే, తప్పక ఆ నిర్ణయాన్ని మారుస్తారు. మనం అడగనక్కరలేదు."

# పూర్ణ అంతరంగాలు




"సద్గురువును తెలుసుకోవాలి లేకుంటే మానవ జన్మకు ఎందుకొచ్చినట్లు పిడకలు ఏరుకోవటానికా!" అన్నారు సాయిబాబా, "సద్గురువు గురించి ధ్యాస లేకుండా గడిపిన ప్రతి క్షణమూ మృత్యువును పేనే తాళ్లు" అన్నారు పూజ్యశ్రీ ఎక్కిరాల భరద్వాజ. సద్గురువుపై ధ్యాస కలిగి ఉండటము అంటే నిరంతరము ఆయనను గుర్తెరిగి ఉండటము, ఆయన నామాన్ని జపిస్తూ, గురు రూపాన్ని స్మరిస్తూ ఉండటము మాత్రమే కాకుండా, ఆ రూపానికి ఉన్న గుణాలు గుర్తెరగటము. గుణాలు అనే కన్నా నామానికి, రూపానికి ఆధారమైన సద్గురువు యొక్క విశ్వతత్వాన్ని గుర్తెరిగి మసలుకోవటం. 'గు' అంటే గుణాతీతుడు, 'రు' అంటే రూపాతీతుడు, గురువు అంటే విశ్వవ్యాపకమైన త్రిగుణ రహితుడు, మరల ఆయనకు గుణాలు ఆపాదించేదేమిటి? కనుక సర్వ వ్యాపకమైన గురువును గుర్తెరిగి సగుణాలతో జీవించాల్సింది మనమే! "సాయి అంటే ఐదున్నర అడుగుల మనిషి శిరిడీలోనే ఉన్నాడు అని అనుకునే వాడు నన్నసలు చూడనట్లే, నీవు చూసేదంతా కలసి నేను" అని బోధించటమే కాకుండా ప్రత్యక్ష నిరూపణ చేశాడు, దత్త స్వరూపుడయిన శ్రీ శిరిడీ సాయిబాబా. త్రిగుణాలకు అతీతుడు అయిన అత్రిమహర్షికి, అసూయలేని అనసూయమాతకు దత్తమై, దత్తాత్రేయుడు అయినాడు త్రిమూర్తి స్వరూపుడు. త్రిగుణ రహితుడు, జగత్తుకు మూల కారణమైన భగవంతుడు, మొదట సృష్టి రచనకు సంకల్పించినపుడు, ఆయన శక్తి త్రిగుణాత్మకంగా మారి, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల రూపం ధరించింది. వాటిలో రజోగుణం ప్రకోపించినపుడు సృష్టికర్తయై బ్రహ్మరూపంతో ఆ శక్తే సర్వాన్నీ సృష్టించింది, సత్వగుణం బలీయమై, విష్ణురూపంలో సర్వాన్నీ పాలిస్తుంది, తమోగుణం బలీయమైనపుడు అదే మహేశ్వరుడై సర్వాన్నీ సంహరిస్తుంది. మూడు ఏకరూపమైన శక్తి, త్రిగుణ రహితమై ఉంటుంది, కేవలం సాక్షీభూతంగా మాత్రమే నిలుస్తాడు భగవంతుడు. 'గు' అజ్ఞానమనే చీకటిని పారద్రోలి, 'రు' జ్ఞానమనే వెలుగు వైపుకు పయనం చేయించటానికి, ఆది గురువైన దత్తాత్రేయుడు కలియుగంలో దేశ, కాల, మాన పరిస్థితుల ననుసరించి శ్రీపాద శ్రీవల్లభులు, శ్రీ నృసింహ సరస్వతీ, శ్రీ మాణిక్యప్రభువు, శ్రీ అక్కల్‌కోటస్వామి, శ్రీ శిరిడీసాయినాధుడిగా అవతారాలెత్త వలసి వచ్చింది. ఎన్నో జన్మల పుణ్యం వలన ఆధ్యాత్మిక ప్రపంచానికి చక్రవర్తియై, సకల దేవతా, సాధు, జీవ, జడ స్వరూపుడనని ప్రత్యక్ష నిరూపణ చేసి జగద్గురువైన శ్రీ శిరిడీసాయినాధుడిని ఆరాధించే అవకాశం కలిగింది, అయితే అది అంతటితో సరిపోదు, "నన్ను ఆశ్రయించిన వారిని, శరణుజొచ్చిన వారిని నిరంతరం కాపాడుటయే నా కర్తవ్యము" అన్నారు బాబా. మరి సాయిని ఆరాధించటము కాక ఆశ్రయించాలి అంటే ఏమిచేయాలి. అది తెలిసిన నాడే, "సద్గురువును తెలుసుకోవాలి

లేకుంటే మానవజన్మకు ఎందుకొచ్చినట్లు?" అన్న బాబా మాటలోని భావం అర్ధం అవుతుంది. అందుకు ఒక చక్కటి రాచమార్గం అందించారు పూజ్యశ్రీ ఆచార్య ఎక్కిరాల భరద్వాజగారు. శిరిడీలోని బాబా ప్రధమ దర్శనంతోనే సాయి విశ్వచైతన్యానుభూతిని తాను అనుభవించటమే కాకుండా, విశ్వ రూపుడయిన సాయి తత్వాన్ని తాను ఆకళింపుచేసుకొని, ఆచరణాత్మకమైన రూపంలో, నిర్దుష్టమైన సాయిమార్గంగా మనకందించారు శ్రీ భరద్వాజ మాస్టరుగారు. అందుకు ఆలంబనగా, అక్షర రూపంలో, బాబా భక్తుల పాలిటి దిక్సూచిలాంటిది 'శ్రీ గురుచరిత్ర'. శ్రీ భరద్వాజ మాస్టారు గారు రచించిన "శ్రీ సాయిలీలామృతము" మరియు "శ్రీ గురుచరిత్ర" మానవాళికి రెండు కన్నుల లాంటివి. వాటి పారాయణ ద్వారా శ్రీ దత్తసాయి అనుగ్రహము సంపూర్ణముగా పొందవచ్చు, ఇట్లా ఆలోచనలో మునిగి ఉన్న నేను, పక్క సీటులో కూర్చున్న వ్యక్తి పలకరింపుతో బాహ్యంలోకి వచ్చాను. బస్సులో ప్రయాణం సాగిస్తున్న నేను, ఖాళీగా ఉన్న నాపక్క సీటులో కూర్చున్న వ్యక్తి, ఎక్కడ ఎక్కాడో కూడ గమనించలేదు, సరే వాస్తవంలోకి వస్తాను. "ఏమిటి మాష్టారు, చేతిలో ఆ పుస్తకం పట్టుకొని, అంత దీర్ఘాలోచనలో ఉన్నారు, ఇంతకి ఏమిటా పుస్తకం" అని అడిగేడు అతను, "శ్రీగురుచరిత్ర" అని బదులిచ్చాను. "మీ గురువుగారి చరిత్ర అన్నమాట, మాకు కూడ ఒక గురువు ఉన్నారు. చాలా గొప్ప ఆయన, చాలా పేరుప్రఖ్యాతలు ఉన్న గురువు, ఆయన టీ.విలో కూడ ఎక్కువగా కనిపిస్తుంటారు. మా గురువుగారికి చాలా మంది పెద్ద పెద్ద వాళ్ళు, భక్తులుగా ఉన్నారు, మా గురువు గారి శిష్యులలో చాలా మంది రాజకీయాలలో కూడ ఉన్నారు. అందరూ కలసి మొన్నీమధ్య ఒక పది ఎకరాల స్థలం కొని, ఒక పెద్ద ఆశ్రమం కూడ కట్టి ఇచ్చారు, మొన్నీమధ్యనే దానిని ప్రారంభించారు. ఆశ్రమ నిర్మాణం ఇంకా మొత్తం పూర్తి కాలేదు. అది మొత్తము పూర్తి అయ్యేసరికి దాదాపు వంద కోట్లు దాటుతుంది. ఎటువంటి సమస్య అయినా మా గురువుగారి దగ్గర ఇట్టే పరిష్కార మవ్వాల్సిందే, రోగాల సంగతి ఎట్లున్నా, వ్యక్తిగత సమస్యలు, భూ తగాదాలు, ఇంటి సమస్యలు, పిల్లలు, వ్యాపారాలు, ఉద్యోగాలు, ప్రమోషన్లు ఒక్కటేమిటి అనేక సమస్యలు ఆయన చిటికలో పరిష్కారం చూపిస్తారు. ఒక్కసారి ఆశ్రమములోకి అడుగిడితే బయటకు రాబుద్ధి కాదు, ఇంటికన్నా ఆశ్రమమే మేలేమో అని అనిపిస్తుంది కొన్ని విషయాలలో. చిన్నా, చితకా గురువుల దగ్గరకు వెళ్ళినట్లుగా మా గురువుగారి దగ్గరకు వెళ్లటం అంత సులభంకాదు. ఎంతో అర్హత ఉంటేగాని ఆయన దర్శనం లభించదు. అయితే వారి శిష్యులతో మాట్లాడినా, మన సమస్య పరిష్కారం చేసి పెడతారు. అందుకు కృతజ్ఞతగా పనిని బట్టి, మన శక్తి మేరకు గురుదక్షిణ సమర్పించుకుంటే చాలు, మా గురువుగారి లీలలు, మహిమలు చెప్పలేనన్ని ఉన్నయ్యి. పాదస్పర్శతో కాదు పలకరింపుతో కూడ సమస్యలు పరిష్కారం చేయగలరు మా గురువుగారు. ఆయన లీలలన్నీ మొన్నీమధ్యనే ఒక అమెరికా శిష్యుడు తెలుగులో పుస్తకం రాశాడు, చాలా పెద్ద పుస్తకం. మీ చేతిలో ఉన్న మీ గురువుగారి చరిత్ర కంటే చాలా పెద్ద పుస్తకం. ఎప్పుడయినా అవకాశం ఉంటే, మీకు లభిస్తే చదవండి. ఆయన చేసిన మహిమలకు మీరు ఆశ్చర్యపోతారు అంటూ అనర్గలంగా గురు స్తోత్రము చేసిన అతను ఒక్క క్షణం ఆగి అది సరే, ఇందాకటి నుంచి మా గురువుగారి గురించే చెబుతున్నాను, అయినా మా గురువుగారి గురించి నేను చెప్పేదేమిటి! మీరు ప్రొద్దున లేచిన దగ్గరనుంచి రాత్రి పడుకోబోయే లోపల ఏదోఒక టీ.వి ఛానల్లో ఏదో విధంగా ఆయన కనిపిస్తూనే ఉంటారు గాని మీ గురువుగారి గురించి చెబితే వింటాను" అని తన గురుస్తుతి ప్రవాహానికి ఆనకట్ట వేశాడాయన. "మీ గురువుగారి లాగా మా గురువుగారికి పెద్ద పెద్ద అంతస్తులు లేవు, ఆస్థిపాస్థులు అసలే లేవు. చాలా సామాన్యంగా జీవించారు. ఆయన తన దగ్గరకు వచ్చిన భక్తులదగ్గర తీసుకున్న దక్షిణకన్నా ఇచ్చిందే ఎక్కువ. ఆయనకు ఇవ్వటమే ఆనందం. పండితులు, పామరులు, విద్యావంతులు, చదువులేని వారు, సంపన్నులు, బీదవారు, అందరు ఆయన దగ్గరకు వచ్చేవారు, కాని ఆయన మాత్రం అందరినీ ఒకేలాగా చూసేవారు, పైగా ఆయన దగ్గరకు ఎల్లవేళలా అందరూ వెళ్ళవచ్చు, ఆయనకు ఎటువంటి శిష్యులు లేరు, మధ్యవర్తులనబడే దళారులు లేరు, ఆయన చరిత్రలో మహిమలు చేసినట్లుగా లేదు, పైగా కొన్నింటిని ఆయన నిరసించారు కూడా. ఆయన దగ్గరకు వెళ్ళిన వారికి పంచ భక్ష్య పరమాన్నాలు పెట్టకపోయినా, తన భోజనంలో భాగం ఇచ్చేవారు. ఆయన ఎటువంటి మహిమలు చేయక పోయినా, మనస్ఫూర్తిగా ఆయన నామాన్ని స్మరించిన వారిని మాత్రం, ఎక్కడ ఉన్నా కాపాడతారు. తన భౌతిక దేహం వీడి నేటికి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్నా ఆర్తితో పిలిచేవారి పాలిట నిత్య సత్యులై వెంటనుండి కాపాడుతున్నారు. ఆయన సజీవంగా ఉన్నప్పుడే ఏమి సంపాదించుకోలేదు, పాడుపడ్డ మశీదులో నివశించేవారు, కోరా గుడ్డతో కుట్టిన వస్త్రాలు ధరించేవారు. ఎదుటివారి దృష్టినిబట్టి ఆయన గోచరించేవాడు, మా గురువుగారి పేరు సాయిబాబా, శిరిడీలో ఉంటారు" అని చెప్పటం ఆపేను నేను. "చంపేరు పోండి! ఇందాకటినుంచి ఆలోచిస్తున్నా! ఎవరా "ఫకీరు" లాంటి గురువు అని, శిరిడీ సాయిబాబానా! మా గురువుగారు కూడ సాయిబాబాను ప్రతి రోజు కొలుస్తారు, నేను కూడ బాబా భక్తుడినే, చాలా సంవత్సరాల నుంచి బాబాను పూజిస్తున్నాను, అందరూ మా గురువుగారిని "బాబా గురువు" అని అంటారు" అని అన్నాడా వ్యక్తి. వెంటనే నేను ఆయన "బాబాకు గురువా, లేక గురువులకు "బాబా"నా అని అడిగేను. అతను ప్రశ్నార్ధకంగా ముఖంపెట్టి, వెంటనే తన ధోరణి కొనసాగించాడు. "మా గురువు గారికి బాబా యొక్క సంపూర్ణ అనుగ్రహం ఉంది, గురువారం రోజు బాబా గురువుగారితో మాట్లాడుతారు తెలుసా! బాబాను పూజచేసేవాళ్ళు చాలా మంది

మా గురువుగారి దగ్గరకు వస్తారు. అయితే మీ దగ్గర ఉన్న పుస్తకం బాబా చరిత్రనా, నేను చూసిన పుస్తకం లాగా అది లేకపోతేను అడిగేను" అన్నాడు అతను. "నా గురువు బాబానే, కాని నా చేతిలో ఉంది మాత్రం బాబా చరిత్ర కాదు, "శ్రీ గురుచరిత్ర", అని బదులిచ్చాను. మరలా ప్రశ్నార్ధకంగా ముఖం పెట్టి "అంటే ఇది ఎవరి చరిత్ర" అని అడిగేడు అతను. "నేను బాబా భక్తుడిని, చాలా సంవత్సరాల నుంచి బాబాకు పూజ చేస్తున్నాను" అని చెబుతూ పైగా "బాబా గురువు" దగ్గర ఉన్న అతను 'శ్రీగురుచరిత్ర' అంటే ఏమిటి? అని అడిగినందుకు, బాధపడాలో, జాలి పడాలో తెలియలేదు నాకు, కాని, శ్రీగురుచరిత్ర గురించి స్మరించుకునే అవకాశం కలిగినందుకు సంతోషిస్తూ, అతనికి చెప్పటం ప్రారంభించాను "సకల జనావళిని ఉద్ధరించాలనే అవతార లక్ష్యం మరియు లక్షణముతో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఏక రూపంతో అత్రిమహర్షి, అనసూయమాతలకు దత్తమై, దత్తాత్రేయుడు అయినాడు. దత్తాత్రేయుడు, దేశ, కాల, మాన పరిస్థితుల ననుసరించి, కలియుగంలో ఐదు అవతారాలెత్తేడు. అవి, 1.శ్రీపాద శ్రీవల్లభులు, 2.శ్రీ నృసింహ సరస్వతి, 3.శ్రీ మాణిక్యప్రభువు, 4.శ్రీ అక్కల్‌కోట మహరాజ్ (స్వామి సమర్థ) 5.శ్రీ శిరిడీసాయినాధుడు. క్రీ.శ.13వ శతాబ్దంలో శ్రీపాద శ్రీవల్లభులు, ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా పిఠాపురములోను, 14వ శతాబ్దములో మహారాష్ట్రలోని కరంజాలో శ్రీ నృసింహ సరస్వతీ స్వామివారు అవతరించి, నిర్దుష్టమైన గురుమార్గాన్ని తెలియజేశారు. ఆసమయంలో వారిద్దరి చరిత్రను గ్రంథస్తం చేసి, మహారాష్ట్రలో నిత్యం పారాయణ చేయటం ద్వారా, వారు గురుతత్వమెరిగి మసలుకోవటం ద్వారా ఎంతో మంది దత్తావతారులు, దత్త స్వరూపులు, అవధూతలు అక్కడ అవతరించటము జరిగింది. ఆ గ్రంథాన్ని శ్రీ వాసుదేవానంద సరస్వతీ స్వామి వారు "సంహితాయన గురుద్విసాహస్రి" అని సంస్కృతములో వ్రాయగా, ఒక అద్భుతమైన అనుభవం, అనుభూతి ద్వారా పూజ్యశ్రీ ఆచార్య ఎక్కిరాల భరద్వాజ గారు దత్తానుగ్రహంతో ఆ గ్రంథాన్ని శ్రీ గుళవణి మహరాజ్‌గారి ద్వారా పొంది, దానిని తెలుగులోకి అనువదించి మాకందించారు. అనాదిగా వస్తున్న ఆ ఇద్దరి చరిత్రనే 'శ్రీగురుచరిత్ర' గా వ్యవహరిస్తూ, ఇంకెందరో మహాత్ములు తెలుగులోకి అనువదించి అందించారు. అయితే 5వ దత్తావతారమైన శ్రీ శిరిడీ సాయినాధుడిని ఆరాధిస్తున్న వారికి మొదటి, రెండవ దత్తావతారుల చరిత్ర అయిన శ్రీగురుచరిత్రతో పని ఏమిటి, అని మీకు సందేహం కలగవచ్చు. ఇప్పుడున్న దేశ, కాల, మాన పరిస్థితులననుసరించి, తన కుల, మత, జాతి, తల్లితండ్రులు ఎవరో తెలియనీయకుండా సాయి అవతరించి, ప్రపంచములోని వారందరూ భేదాలు మరచి, వసుధైక కుటుంబంగా జీవించమని తన ఆచరణ ద్వారా తెలియజేస్తూ, జగద్గురువై భాసిల్లుతున్నారు. మన పూర్వజన్మ సుకృతం వలన సాయిని సేవించే అవకాశం లభించింది. సాయిని ఎలా సేవించాలో తెలియాలంటే శ్రీగురుచరిత్రే శరణ్యం. సాయి ఎక్కడా నన్ను ఇట్లా సేవించండి అని చెప్పలేదు, ఒక గురుపూర్ణిమనాడు కూడ స్థంబాన్ని పూజించమని చెప్పేరు, కనుక గురుతత్వమెరిగి మసలుకోవటం ద్వారా గురువు యొక్క సంపూర్ణ కృపను పొందవచ్చు. అది తెలియజేస్తుంది శ్రీగురుచరిత్ర. వేదాలు, ఉపనిషత్తులు, అష్టాదశ పురాణాల సారం శ్రీగురుచరిత్ర. దాని పారాయణ ద్వారా, గురువు అంటే ఎవరు, ఆయన ఎట్లా ఉంటారు, వారిని ఎట్లా సేవించుకోవాలి, వారు పెట్టే పరీక్షలలో నెగ్గి, వారి కృపను ఎట్లా పొందాలో తెలియజేయటముతో పాటు, గురువు యొక్క నిజతత్వాన్ని తెలియచేస్తుంది, కనుక శ్రీగురుచరిత్ర బాబాను సేవించే వారికి మాత్రమే కాదు, ఏ గురువును సేవించుకొనే వారికయినా వారి గురుతత్వాన్ని తెలిసి జీవించటానికి మార్గదర్శి కూడ, వారి వారి సంస్కారాల్ని అనుసరించి ఉత్తముడైన గురువు దగ్గరకు చేర్చే నావ శ్రీగురుచరిత్ర. కలిప్రభావం వలన తమకు తాము గురువులుగా ప్రకటించుకుంటూ, ప్రజలలోని ఆశ, భయాలను ఆసరా చేసుకొని, తమ పబ్బం గడుపుకుంటూ, తమ చెంత చేరిన వారిని సోపానాలుగా మరల్చుకుంటూ, తాము లౌకిక సుఖ సౌధవాలు అధిరోహించే మాయా గురువుల మర్మం తెలియజేసి, వారి బారి నుండి బయట పడవేసి, సాటిలేని సద్గురువు చెంతకు చేర్చే సాధనం శ్రీగురుచరిత్ర. జీవితంలో కొంతకాలం ఉపయోగ పడుతూ, తాత్కాలికమైన అవసరాలను తీర్చే వస్తువును కొనేటప్పుడే ఎన్నో రకాలుగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటామే, అటువంటప్పుడు జీవితాన్ని నిర్దుష్టమైన మార్గంలో నడిపి, జీవన సాఫల్యం, సార్ధకత చేకూర్చే సద్గురువును ఎన్నుకోవటానికి ఇంకెంత జాగ్రత్త వహించాలి? పారాయణ ద్వారా ఆ బాధ్యతను తాను స్వీకరిస్తుంది శ్రీగురుచరిత్ర. గురువు నిజతత్వం తెలిపే ఆత్మదర్శిని శ్రీగురుచరిత్ర. అందుకే కుహనా గురువులు శ్రీగురుచరిత్ర జోలికి తాముపెళ్ళరు, దాని పారాయణ ద్వారా తమ శిష్యులు నిజతత్వమునెరిగి, తమనుంచి దూరం అవుతారేమోనన్న భయంతో తమ వారిని చదవనీయరు. ఇక మీ మదిలో మెదలాడే ఇంకొక సందేహం గురించి కూడ తెలియజేస్తా, అది శ్రీగురుచరిత్ర పారాయణపై ఉన్న ఆపోహ, భయం గురించి. బాబా చరిత్ర అయితే ఎట్లా అయినా చదువవచ్చు, 'శ్రీగురుచరిత్ర' పారాయణకు మాత్రం చాలా నియమ, నిష్ఠలు ఉండాలి పొరపాటు జరిగితే బెడిసి కొడుతుంది, అందువల్ల కొంతమంది మాత్రమే అది చదవ గలుగుతారు, చదవాలి, అది అందరూ చదవకూడదు" అని చాలా మందికి ఉన్న భావన, అది అపోహ మాత్రమే. దత్త స్వరూపుడయిన శ్రీ శిరిడీసాయి అన్ని కుల, మత, జాతులకు సంబంధించినవాడు, అందరూ ఆయనను ఆరాధించవచ్చు అన్న మాట నిజమే, అయితే ఆయన ముందటి అవతారములైన వారి చరిత్ర అయిన శ్రీ గురుచరిత్ర పారాయణ ద్వారా అందరూ సంపూర్ణమయిన సాయికృప పొందవచ్చు అన్నమాట కూడ అంతే వాస్తవం. ఒక్క

సాయిని ఆరాధించేవారే కాదు, ఏ గురువును ఆరాధించే వారయినా, వారి గురువు కృప పొందాలంటే శ్రీగురుచరిత్ర పారాయణ ఆవశ్యకం. ఒక ఉత్తముడయిన గురుసన్నిధికి చేరుస్తుంది శ్రీగురుచరిత్ర పారాయణ. సముద్రం, నదులను వెనక్కి పంపుతుందా! నిజమైన తల్లి తన బిడ్డలపైన ద్వేషభావం కలిగి ఉంటుందా! ఉండదుకదా! మరి జగత్తునంతటినీ ఉద్ధరించాలనే లక్ష్యంతో అవతరించి, తనకు తాను దత్తమైన దత్తస్వరూపులు మనల్ని ఎందుకు భయపెడతారు, బాధపెడతారు? అనేక విధాలుగా, అనేక రూపాలలో మనలో దాగి ఉన్న భావాలు, వాటి బాహ్యమైన చేష్టలే మనల్ని భయానికి, ఆందోళనకి లోనుచేస్తాయి. మదిలో అన్య తలంపులతో (దొంగతనానికో, హాని తలపెట్టటానికో తదితరములైన) ఉన్న వ్యక్తి యజమానిని చూసినప్పుడు భయపడతాడు, ఎటువంటి కల్మషము లేని వ్యక్తి నిర్భయముగా తనకు కావలసినది యజమానినుంచి పొంది వెళతాడు. అటువంటప్పుడు గురువు నిజతత్వమెరిగి, తాను ఆరాధించే గురువుయొక్క సంపూర్ణమైన అనుగ్రహం పొందాలని భావించి పఠించే వారిని కామధేనువు, కల్పవృక్షమై సేద తీరుస్తుందే కాని, భయపెట్టదు, బెడిసికొట్టదు శ్రీగురుచరిత్ర.

ఇంటిలో ఉన్నప్పుడు శారీరక శక్తికోసం కాల నియమాలతో ఆహార వ్యవహారాదులు గావించే మనము, దూరప్రాంతాలకు పయనమైనప్పుడు సమయానుకూలంగా ఆహార వ్యవహారాదులు కావించి, తగిన ఫలితం పొందాలని భావించే మనము, ఇంటిలో శుచి, శుభ్రంగా పారాయణ చేసి, గురుకృపానుగ్రహ శక్తి పొంది జీవనాన్ని సాగించి, మిగతా సమయాలలో వద్దనుకోవటం భావ్యమేనా? శ్రీగురుచరిత్రలో, నామధారకుడితో "శ్రీగురుని స్మరణయే నాకు ఆహారం, వారి మహిమయే నాకు అమృత తుల్యమైన పానీయం, శ్రీగురుచరిత్ర గ్రంథము పారాయణ, శ్రవణము చేస్తుంటే భుక్తి, ముక్తి శీఘ్రముగా లభిస్తాయి" అని అంటాడు సిద్ధయోగి. కనుక నిరంతరము శ్రీగురుచరిత్రను నావెంట ఉంచుకుంటాను. ప్రపంచములో అనేక మంది గురువులు ఉన్నారు, వారి చరిత్రను ఆ గురువును సేవించే, ఆరాధించేవారు తప్పక పఠిస్తారు, గురువు ఔన్నత్యాన్ని తెలుసుకుంటారు, అయితే నా చేతిలోని ఈ 'శ్రీగురుచరిత్ర' సకల జనావళిని ఉద్ధరించాలనే అవతార లక్ష్యంతో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఏకరూపంగా భూమిమీద అవతరించిన దత్తాత్రేయుడు, కలియుగంలో అవతరించిన మొదటి అవతారం శ్రీపాద శ్రీవల్లభుల, రెండవ అవతారం శ్రీ నృసింహ సరస్వతీస్వామి వారల చరిత్ర. కనుక, ఏ గురువును సేవించేవారయినా, ఆరాధించేవారయినా, వారి గురువు యొక్క కృప సంపూర్ణముగా పొందటానికి హేతువు శ్రీగురుచరిత్ర. అంతేకాక, దత్తాత్రేయుడు అంటే ఒక హిందువులకు మాత్రమే త్రిమూర్తి స్వరూపుడయిన గురువు కాదు, ప్రపంచంలోని అన్ని మతాల, జాతుల వారికి కూడ సంబంధించినవాడు. ప్రపంచములోని ప్రతి జీవి, పుట్టవలసిందే, పెరగ వలసిందే, మరణించ వలసిందే, సృష్టి, స్థితి, లయ కారకులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ఏకరూపమే దత్తాత్రేయుడు. ఆయన అవతారాలయిన శ్రీపాద శ్రీవల్లభులు, శ్రీ నృసింహ సరస్వతీ స్వామి, వారి చరిత్రే శ్రీగురుచరిత్ర. కనుక సర్వులకు అవశ్య పఠనీయము శ్రీగురుచరిత్ర. కనుక ఇంకా మీకు ఏమయినా సందేహాలుంటే నా దగ్గర అదనముగా ఉన్న ఈ 'శ్రీగురుచరిత్ర' మీకిస్తాను, అన్య తలంపులతో గడిపే సమయంలోనో, ఏమి తోచటం లేదు అని భావించే సమయంలోనో ఈయన ఇంతగా చెప్పేడు కదా ఈ పుస్తకం గురించి, దీని సంగతేమిటో తేల్చుకుందాము అనో లేక ఈ ప్రయాణంలో, పాటలు వినటానికో, చలన చిత్రం చూడటానికో, వార్తాపత్రిక చదవటానికో వెచ్చించే సమయంలోనో, కొద్దిపాటి సమయము కేటాయించి శ్రీ గురుచరిత్ర చదవటానికి ప్రయత్నించండి, నచ్చితే కొనసాగించండి. నచ్చకపోతే బస్సు దిగిన తరువాత మీ దగ్గరలోని ఆధ్యాత్మిక గ్రంథాలయానికి దానినిచ్చి వేయండి. ప్రయాణంలో నా గమ్యానికి నేను చేరువవుతున్నాను, బస్సు దిగేముందు ఒక్కమాట! నా అభిప్రాయాన్ని నేను చెప్పేను, నచ్చితే స్వీకరించండి, నచ్చకుంటే మీ ప్రక్క సీటు నేను దిగి ఖాళీచేసినట్లే మీ మనస్సులోని నా భావాలు, మాటలు, రూపాన్ని మీరు దించేసి మీ ప్రయాణాన్ని కొనసాగించండి. మరొక్కమాట, గురువు అభయమిచ్చేవాడే గాని భయపెట్టే వాడు కాదు సుమా! శెలవు" అంటూ శ్రీగురుచరిత్ర గ్రంథాన్ని అతనికి అందించి, బస్సు దిగి నా గమ్యంవైపు సాగుతూ అతనివైపు దృష్టి సారించా. ఆప్యాయంగా శ్రీ గురుచరిత్రను స్పృశిస్తూ తదేకంగా ఆ గ్రంథరాజాన్ని చూస్తున్న అతన్ని చూస్తూ, నా అడుగులు ముందుకు సాగేయి.

శ్రీ శిరిడీ సాయిబాబా మహా సమాధి శతాబ్ది సంవత్సరము సందర్భముగా శ్రీ శిరిడీ సాయిబాబా సంపూర్ణమైన కృప పొందటానికి శ్రీ సాయి చరిత్రతో పాటు శ్రీ గురుచరిత్ర ఆవశ్యకత గురించి మీతో పంచుకోవాలని, మరియు డిసెంబరు 22వ తేదీ శ్రీ దత్త జయంతి సందర్భముగా, ఇంతవరకు "శ్రీ గురుచరిత్ర" గురించి తెలియని వారు, చదవని వారు, ఆ గ్రంధ పారాయణ చేసి, జగద్గురువు శ్రీ శిరిడీ సాయిబాబా సంపూర్ణమైన అనుగ్రహ ఆశీస్సులకు పాత్రులు కావాలనే భావనతో ఈ వ్యాసము మీకందిస్తున్నాను. తిరిగి వచ్చే సంచిక నుంచి "సాయి మాస్టర్" పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారు చూపిన సాయి మార్గపయనంలో నేను పొందిన అనుభవాల అనుభూతులను మీతో పంచుకోవటానికి ప్రయత్నం చేస్తాను.

మీ... వి.వి.పూర్ణచంద్రరావు

# ఆధ్యాత్మిక - సామాజిక సేవలో శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు - ఉక్కునగరం

## (2018 జూలై, ఆగష్టు, సెప్టెంబర్ నెలలలో నిర్వహించిన కార్యక్రమాలు)

శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు మరియు శ్రీ భరద్వాజ పబ్లికేషన్స్ సంయుక్తముగా 2018 జూలై, ఆగష్టు, సెప్టెంబరు నెలలలో అనేక ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమములు నిర్వహించటము జరిగింది.

జూలై 23వ తేదీ తొలి ఏకాదశి సందర్భముగా సత్సంగ మందిరములో ప్రత్యేక పూజాదికాలు నిర్వహించి, స్థానిక ఆరిలోవలోని అనాథ ఆశ్రమములోని విద్యార్థినీ విద్యార్థులకు నోట్సు పుస్తకాలు బహూకరించటము జరిగింది.

జూలై 26,27 తేదీలలో సద్గురు పాదుకా క్షేత్రములో శ్రీ గురుపూర్ణిమ మహోత్సవాలు అత్యంత వైభవోపేతముగా నిర్వహించటము జరిగింది.

జూలై 26 తేదీ శ్రీ దత్త సాయి భరద్వాజుల సహిత "శ్రీ గురుచరిత్ర" గ్రంధమునకు సామూహిక షోడశోపచార పూజ నిర్వహించి, సామూహిక శ్రీ గురుచరిత్ర పారాయణ నిర్వహించటము జరిగింది. పారాయణలో పాల్గొన్న భక్తులకు ఉచితముగా శ్రీ గురుచరిత్ర బహూకరించటము జరిగింది. సాయంత్రము జరిగిన ప్రత్యేక సత్సంగ సందర్భములో "శ్రీ సాయి సంప్రదాయములో శ్రీ గురుచరిత్ర ప్రాముఖ్యత" గురించి శ్రీ వి.వి.పూర్ణచంద్రరావు వివరించారు.

జూలై 27వ తేదీ గురుపూర్ణిమ సందర్భముగా ఉదయం శ్రీ దత్త సాయి భరద్వాజులకు సామూహిక క్షీరాభిషేకము నిర్వహించి, సామూహిక గురుపూజలు నిర్వహించి, విష్ణు సహస్రనామము, శ్రీ గురు, శ్రీ సాయిబాబా, శ్రీ భరద్వాజ చాలీసా పారాయణ చేయటము జరిగింది. అనంతరము భక్త సమారాధన నిర్వహించి, మధ్యాహ్నము "శ్రీ సాయి భరద్వాజ ఆపన్న హస్తము" పేరిట 60 నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు బహూకరించటము జరిగింది. సంపూర్ణ చంద్ర గ్రహణ సందర్భముగా రాత్రి సత్సంగ మందిరములో సామూహిక ధ్యానము చేయటము జరిగింది.

జూలై 27వ తేదీ గురుపూర్ణిమ సందర్భముగా శ్రీకాకుళములోని రిమ్స్ హస్పటల్‌లోని నిరుపేద గర్భిణీ స్త్రీలకు, నిరుపేదలకు అన్నదానము నిమిత్తము అక్కడ సేవా సంస్థకు పాలు, కూరగాయలు అందజేయటము జరిగింది.

శ్రీకాకుళము జిల్లాలోని నరసన్నపేట గాంధీనగర్‌లోని "గోఖల్ శిశు సదన్"లోని అనాథులు, నిరుపేదల బాల బాలికలకు భోజనాలు నిమిత్తము నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు ట్రస్టు తరుపున బహూకరించటము జరిగింది.

ఆగష్టు 16వ తేదీ స్థానిక పరవాడ మండలములోని పవర్‌సిటీలో "శ్రీ సద్గురు పాదుకా క్షేత్రం" సొంత భవన నిర్మాణ నిమిత్తము ట్రస్టు ఛైర్మన్ దంపతులు భూమి పూజ నిర్వహించి, అనంతరము భక్త సమారాధన నిర్వహించారు. ఆ సందర్భముగా శ్రీకాకుళములోని సేవా సంస్థలు నిర్వహించే అన్నదానమునకు కూరగాయలు అందజేయటం జరిగింది.

ఆగష్టు 20వ తేదీ విశాఖపట్నంలో అనాధ ఆశ్రమములోని విద్యార్థినీ విద్యార్థులకు నోట్సు పుస్తకాలు బహూకరించటం జరిగింది.

ఆగష్టు 24వ తేదీ అవధూత శ్రీ గొలగమూడి వెంకయ్యస్వామి ఆరాధనోత్సవము సందర్భముగా సత్సంగ మందిరములో ప్రత్యేక సత్సంగ కార్యక్రమము నిర్వహించటము జరిగింది.

ఆగష్టు 26వ తేదీ శ్రావణ పౌర్ణమి సందర్భముగా నర్సీపట్నంలోని శ్రీ పాకలపాటి గురువుగారి ఆశ్రమములో ట్రస్టు ఆధ్వర్యములో సద్గురువుల పాదుకా మహోత్సవము నిర్వహించటము జరిగింది. ఉదయం పల్లకీ సేవ, పౌర్ణమి ప్రత్యేక హోమాలు నిర్వహించి, విచ్చేసిన వేలాదిమందికి ఆశ్రమ నిర్వాహకులు అన్న సమారాధన చేశారు. పాదుకలను వేలాదిమంది దర్శించుకొని పునీతులయ్యారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ చింతకాయలు సన్యాసి పాత్రుడు, నర్సీపట్నం మున్సిపాలిటి ఛైర్మన్ చేతులు మీద ట్రస్టు తరుపున నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు నోట్సు పుస్తకాలు, పెన్నులు, సంక్షిప్త సాయి చరిత్ర, బాబా ఫోటోలు బహూకరించటము జరిగింది. అనంతరము వారిని ట్రస్టు తరుపున ఘనముగా సత్కరించటము జరిగింది. ఆ కార్యక్రమములో ఆశ్రమ అధ్యక్షుడు శ్రీ వై.వి.రమణ మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబరు 2,3 తేదీలలో స్థానిక పవర్‌సిటీలో శ్రీ సద్గురు పాదుకా క్షేత్రము ప్రాంగణములో 24వ సద్గురువుల పాదుకా మహోత్సవము అత్యంత వైభవముగా నిర్వహించటము జరిగింది.

సెప్టెంబరు 2వ తేదీ సామూహిక శ్రీ గురుచరిత్ర పారాయణ నిర్వహించి, పాల్గొన్నవారికి శ్రీ గురుచరిత్ర, శ్రీ సాయి చరణాల పుస్తకాలు బహూకరించి, అనేకమంది కొత్త వారికి శ్రీ గురుచరిత్ర పారాయణ ప్రాముఖ్యత తెలియజేయటము జరిగింది.

సెప్టెంబరు 3వ తేదీ అవధూత శ్రీ చీరాలస్వామి ఆరాధనోత్సవము సందర్భముగా పాదుకా మహోత్సవాలలో భాగముగా శ్రీ స్వామివారి చరిత్ర ఏకాహ పారాయణతో పాటు శ్రీ సాయి స్తవనమంజరి, శ్రీ లలితా, విష్ణు సహస్రనామ పారాయణలు నిర్వహించటము జరిగింది. ఆ కార్యక్రమములో చుట్టు ప్రక్కల ప్రాంతాలలోని వారు విశేషముగా పాల్గొని, శ్రీ దత్తావతార, అవధూత, మహాత్ముల పాదుకా సహిత వారి దివ్య వస్తు, వస్త్ర సముదాయమును ఒక్కచోట దర్శించుకోవటము మహాభాగ్యమని పొంగిపోయారు. (చిత్రమాళిక కొరకు వెనుక కవరు లోపలి భాగములో చూడగలరు).

సెప్టెంబరు 13వ తేదీ వినాయక చవితి సందర్భముగా ఉదయం లోక కళ్యాణార్థము శ్రీ వినాయక వ్రతము నిర్వహించి, సాయంత్రం ప్రత్యేక సత్సంగము నిర్వహించటము జరిగింది.

సెప్టెంబరు 21వ తేదీ శ్రీ శిరిడీ సాయి మహాసమాధి శతాబ్ది మహోత్సవాల సందర్భముగా శ్రీ శిరిడీ సాయి సేవాట్రస్టు ఆవరణలో జరిగిన ఒక కార్యక్రమములో శ్రీ వేదా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరమపూజ్య శ్రీ వేదానంద సరస్వతీ మహరాజ్ తరపున, శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు ఛైర్మన్ శ్రీ వి.వి.పూర్ణచంద్రరావుకు సాయిబంధు పురస్కార జ్ఞాపికను అందజేసి సత్కరించారు. ఆ కార్యక్రమములో వేదా ఫౌండేషన్ మరియు ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

సెప్టెంబరు 23వ తేదీ శ్రీ అనంత పద్మనాభ చతుర్దశి సందర్భముగా సత్సంగ మందిరములో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించి, శ్రీ గురుచరిత్రలోని అనంత వ్రతానికి సంబంధించిన అధ్యాయాలు పారాయణ చేయటము జరిగింది.

ఆయా కార్యక్రమ వివరాలు స్థలాభావము వలన సంక్షిప్తముగా తెలియజేయటము జరిగింది.

సమీక్ష : **"జ్యోతిర్మయి"**, ఉక్కునగరం

# మేము సహితం సాయి సేవలో భాగస్వాములై...

ఆధ్యాత్మిక సామాజిక సేవలో భాగముగా శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు మరియు శ్రీ భరద్వాజ పబ్లికేషన్స్ సంయుక్తముగా 2018 జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలలలో అనేక ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించటము జరిగింది. ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు నోట్సు పుస్తకాలు, పెన్నులు, అనాథ ఆశ్రమములోని చిన్నారులకు నిత్యావసర వస్తువులు, 'శ్రీ భరద్వాజ ఆపన్న హస్తం' పేరిట ప్రతి నెల 60 వితంతు, శారీరక, మానసిక, దివ్యాంగుల మరియు నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, శ్రీ శిరిడీ సాయి మహాసమాధి శతాబ్ది మహోత్సవాలు సందర్భముగా శ్రీ శిరిడీ సాయిబాబా పట్ల, గురుతత్వము పట్ల అవగాహన పెంచే దిశగా అనేక ప్రాంతాలలో శ్రీ సాయిలీలామృతము, శ్రీ గురుచరిత్ర, శ్రీ సాయి చరణాలు, శ్రీ సాయి ఆరాధన, శ్రీ దత్తపంచకము పారాయణ పుస్తకాలతో పాటు శ్రీ సాయి చిత్రపటాలు వేలాదిగా బహుకరించటముతో పాటుగా అనేక ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించటము జరిగింది. పూర్తి వివరాలు, ఆధ్యాత్మిక-సామాజిక సేవా కార్యక్రమాల సమీక్షలో చూడగలరు. మీరిచ్చే ప్రతి రూపాయి సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించగలమని తెలియజేస్తూ, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ, శ్రీ దత్త సాయి భరద్వాజులు తమ కృపానుగ్రహము అందించి, మరింతగా ఆధ్యాత్మిక-సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనే శక్తిని ప్రసాదించమని కోరుకుంటూ, సహాయ సహకారములు అందించిన వారి వివరాలు ఈ క్రింద పొందుపరుస్తున్నాము.

**సహాయ సహకారములు అందించిన సహృదయులు**

| | |
|---|---|
| శ్రీ బి.చంద్రశేఖర్, సిక్కిం | 15,000/- |
| శ్రీ ఎ.సూర్యనారాయణ, వడ్లపూడి, వైజాగ్ | 10,000/- |
| శ్రీమతి టి.కృష్ణప్రియ, మదనపల్లి | 10,000/- |
| శ్రీమతి స్వర్ణలత పట్నాయక్, శ్రీకాకుళము | 7014/- |
| డాక్టర్ (శ్రీమతి) యమ్.శ్యామలాదేవి, చండీఘడ్ పంజాబ్ యూనివర్శిటీ | 5000/- |
| శ్రీ కె.శరత్ చంద్రబాబు, కూర్మన్నపాలెం | 3348/- |
| శ్రీమతి జి.రాజరాజేశ్వరి, తణుకు | 3000/- |
| శ్రీ పి.సత్యన్నారాయణ, వడ్లపూడి | 3000/- |
| శ్రీ శ్రీనివాసరావు, కేరళ | 3000/- |
| శ్రీ ఎస్. శుభాకర్, తాడేపల్లి | 3000/- |
| చి|| బి.సాయి ప్రణీత్, చెన్నై | 2000/- |
| శ్రీ కె.నరసింహమూర్తి, విజయవాడ | 2000/- |
| శ్రీ యమ్.రామూర్తినాయుడు,అడ్వకేటు,విశాఖపట్నం | 1500/- |
| శ్రీ జె.పూర్ణచంద్రరావు, పవర్‌సిటీ, వైజాగ్ | 1116/- |
| శ్రీ డి.శివప్రసాదు, కూర్మన్నపాలెం | 1001/- |
| శ్రీ వి.చిన్నంనాయుడు, ఉక్కునగరం, వైజాగ్ | 1000/- |
| శ్రీ బి.వెంకట రమణ, శ్రీకాకుళం | 1000/- |
| శ్రీమతి కె.మాలతి కిషోర్, టెక్కలి | 1000/- |
| శ్రీ పి.శివరామిరెడ్డి, ఉక్కునగరం, వైజాగ్ | 1000/- |
| శ్రీ సి.నరసింహరావు | 1000/- |
| శ్రీ పి.అప్పలనాయుడు, కూర్మన్నపాలెం | 1000/- |
| శ్రీమతి కె.సత్యవాణి, హైదరాబాదు | 1000/- |
| చి|| వరుణ్ మరియు వర్దన్, అగనంపూడి, వైజాగ్ | 1000/- |
| కుమారి కె.ప్రమీల, శ్రీకాకుళము | 900/- |
| శ్రీ వి.మోహనరావు, హైదరాబాదు | 505/- |
| కుమారి బి.లిఖిత, విశాఖపట్నం | 500/- |
| శ్రీ పి.వి.రమణ, కూర్మన్నపాలెం | 500/- |
| శ్రీ జి.వి.యన్.మల్లేశ్వరరావు, గాజువాక | 500/- |
| శ్రీ జె.మూర్తి, విశాఖపట్నం | 500/- |
| ఒక సాయి భక్తుడు, గాజువాక | 500/- |
| శ్రీ సాయి భరద్వాజ సత్సంగ్, పెందుర్తి | 500/- |
| శ్రీ జి.బిక్షపతి, హైదరాబాదు | 360/- |
| శ్రీ శ్రీరంగం రమణ, మదనపల్లి | 300/- |
| శ్రీ జి.కోటేశ్వరరావు, | 216/- |
| శ్రీ బి.కృష్ణారావు, విశాఖపట్నం | 201/- |
| శ్రీ హెచ్.నందికేశవరావు, విశాఖపట్నం | 200/- |
| శ్రీ వి.వి.నాగ జయప్రకాష్, గోవా | 200/- |
| శ్రీ యమ్.సీతారామమ్, ధారపాలెం | 120/- |
| శ్రీ పి.లోవరాజు, పరవాడ | 100/- |

**అక్షర యజ్ఞానికి చేయూత**

| | |
|---|---|
| శ్రీ బి.చంద్రశేఖర్, సిక్కిం | 10,000/- |
| ఒక సాయి భక్తుడు, (ఆన్‌లైన్) | 5700/- |
| శ్రీ బి.యశోభరత్, సింగపూర్ | 5000/- |
| శ్రీమతి జి.రాజరాజేశ్వరి, తుని | 5000/- |
| శ్రీ యస్.రామకృష్ణ, కూర్మన్నపాలెం | 5000/- |
| ఒక సాయి భక్తుడు, అగనంపూడి, వైజాగ్ | 1000/- |


**ధన, వస్తు రూపేణా మీ విరాళములు పంపవలసిన చిరునామా:**

**SRI SHIRIDI SAI SEVA TRUST®**
Online A/C No. 095510011006492
IFSC Code: ANDB0000955
Andhra Bank, Ukkunagaram
(Used for RTGS and NEFT Transactions)

# ఆధ్యాత్మిక - సామాజిక సేవలో శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు - ఉక్కునగరం

## (2018 జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలలో నిర్వహించిన కార్యక్రమాలు)


























పూర్తి వివరములకు 19 పేజీ చూడగలరు.

# ఆపద్బాంధవుడు శ్రీ సాయిబాబా

మా నాన్నగారు సాయిబాబా భక్తులు. మేము శిరిడీ వెళ్ళి బాబాని దర్శనం చేసుకుంటుంటాము. నేను, చెల్లాయి బెంగుళూరులో ఉంటాము. మాది అమలాపురం. 2001లో నాన్నగారు కాలం చేసారు. మేము ఆ కార్యక్రమాలు అన్నీ పూర్తి చేసుకొని, నా కారులో (డ్రైవరును పెట్టుకొని) బెంగుళూరు బయలుదేరాము. నేను ముందు డ్రైవరు ప్రక్క సీటులో, మా నాలుగేళ్ళ అమ్మాయిని ఒళ్ళో పెట్టుకొని కూర్చున్నాను. నా భార్య, బావగారు, చెల్లాయి వాళ్ళ పిల్లలు ఇద్దరు కూర్చున్నారు. పిల్లాడికి 6 సం॥లు, పిల్లకి 2 సం॥లు. పిల్లని మా చెల్లాయి ఒళ్ళో పెట్టుకొని కూర్చుంది. లగేజీ చాలా ఉంది. వాళ్ళ కాళ్ళ దగ్గర కూడ బ్యాగులున్నాయి.




రాత్రి 7, 8 గంటల మధ్య కొవ్వూరు అనే ఊర్లోంచి వెళుతున్నాము. డ్రైవరు చాలా స్పీడుగా డ్రైవ్ చేస్తున్నాడు. మా వాళ్ళు అంత స్పీడు వద్దు అని అంటున్నా, విన్పించుకోకుండా అదే స్పీడులో వెళుతున్నాడు. నేను చెప్తే ఏమనుకుంటాడో, పెద్దవాడు, పైగా అనుభవం ఉన్నవాడు అని ఆలోచిస్తూ కళ్ళు మూసుకున్నాను. ఒక్క క్షణం ఇంతలో ఏమి జరిగిందో, అంతా అరుపులు, గోల, గట్టిగా మాటలు, గందరగోళంగా ఉంది నాకు. కారు తిరగపెట్టండి, మంటలు వస్తున్నాయి అని వినపడుతుంది నాకు. కారులోంచి నన్ను, మా అమ్మాయిని బయటకు లాగారట. మొహం మీద నీళ్ళు చల్లి, నీళ్ళు త్రాగించారట. నేను చుట్టూ అయోమయంగా చూస్తున్నాను. మీరు కంగారు పడకండి, మీ వాళ్ళు అంతా బాగున్నారు అని అన్నారు. మా వాళ్ళందర్నీ కార్లోంచి తీసి, వాళ్ళకి కూడ నీళ్ళు చల్లి, నీళ్ళు త్రాగించారట. అంతా బాగున్నారు అని చెప్పి, మా అందర్నీ ఒక చోట కూర్చోబెట్టారు. మేము కొంచెము తేరుకొని, ఒకళ్ళని ఒకళ్ళం పట్టుకొని చాలా సేపు ఏడ్చేసాము. లగేజీ కూడ కదలలేదట.

కొంచెము పెద్దగా ఉన్న ముస్లిం ఆయన, మా దగ్గరకి వచ్చి, మీరు స్థిమితపడండి, భయపడ వద్దు, నేను అన్నీ చూసి మిమ్మల్ని బెంగుళూరు పంపుతాను. మీరు చాలా అదృష్టవంతులు, ఇక్కడ ఇది సెంటరు, ఈ టైములో కనక ఇక్కడ జనం అంతా ఉన్నారు, ఇదే ఏ రాత్రో అయితే, మిమ్మల్ని ఎవరు చూస్తారు? మేము అంతా చూస్తున్నాము, మీ కారు చాలా స్పీడులో వచ్చి, సెంటరులో ఉన్న దిమ్మకు గుద్దుకొని, మూడు పల్టీలు కొట్టింది, టైర్లు రాసుకొని నిప్పు వచ్చింది, అంతా నీళ్ళు పోసి, కారు తిరగబెట్టి, మిమ్మల్ని బయటికి తీసాము అని అతను అన్నారు. మేము ఏడుస్తూ అందరికీ కృతజ్ఞగా దణ్ణం పెట్టాము. కారు ముందు భాగం అంతా నుజ్జు అయిపోయింది, వెనక కూడ పోయింది. అలా అయిన కారులో మేము ఏ దెబ్బలు తగలకుండా ఉన్నామంటే, బాబా ఏ పరిస్థితి నుంచి మమ్ములను కాపాడేరు కదా అని అనుకున్నాము. ఆ పెద్దఅతను, డ్రైవరుని కారు దగ్గరే ఉండమని, మేము ఉండటానికి మమ్మల్ని ఓ హోటలుకి తీసుకెళ్ళాడు. నన్ను, బావగార్ని తీసుకుని, పోలీసు స్టేషనుకి వెళ్ళి మాట్లాడాడు. మీకు ఏమీ భయంలేదు, రేపు ఉదయం 10 గంటలకు వచ్చి, అన్నీ చూస్తాను అని అన్నాడు.


మర్నాడు ఉదయం 10 గంటలకి వచ్చి, మీ ప్రయాణానికి, ఖర్చులకి మీ దగ్గర డబ్బులు ఉన్నాయా అని అడిగాడు. అప్పటి వరకు మాకు ఆలోచనే రాలేదు. నేను, బావగారు డబ్బులు తీసి చూసుకున్నాము. మా ఊళ్ళో అవసరం అవుతుందని ఎక్కువ డబ్బులు మాతో తెచ్చుకున్నాము. అతనితో మాకు సరిపడ కాకుండా, ఇంకా ఉన్నాయి అని చెప్పాము. అతను కొంత డబ్బు కావాలి తెచ్చుకొండి, అవసరం అవుతుంది అన్నాడు. పోలీసు స్టేషనులో, అతను కారుకి ఫోటోలు తీయించి, కారుని ఒక లారీలో మా డ్రైవరుతో పంపడాన్కి, ఏ సమస్యలు లేకుండా మేము వెళ్ళటానికి, అన్ని పనులు పూర్తి చేయించాడు.

హోటలుకి వచ్చి, భోజనాలు చేసి, స్థిమితపడి, ట్రైను టైముకి బయలుదేరేము. అతను కూడ మాతో వచ్చి, దోవలో ఒక సాయిబాబా గుడికి తీసుకువెళ్ళి, దర్శనం చేయించాడు. నాతో నువ్వు మళ్ళీ ఒకసారి ఈ గుడికి వచ్చి, అభిషేకం, పూజ చేయించు అని చెప్పాడు. మేమంతా మీరే మా సాయిబాబా, ఇక్కడ మమ్మల్ని ఆదుకుని, దగ్గర ఉండి అన్నీ చూసి మమ్మల్ని పంపుతున్నారు అంటూ ఏడుస్తూ నమస్కారం చేసాము. మీరు లేకపోతే, ఇక్కడ మా పరిస్థితి మేము ఊహించలేము అన్నాము. క్షేమంగా వెళ్ళండి అన్నాడు అతను. అతను పెద్దవాడైనా, నేను గౌరవంగా గారు అనకుండా, అన్నాడు, చేసాడు అని ఎందుకు వ్రాస్తున్నాను అంటే, అతను సాక్షాత్తు సాయిబాబాయే, మా దేముడే.

**– యం.వి.బాల సుబ్రమణ్యం**, ఫోన్: 9972572692
26/27, నందిని స్ట్రీట్, రామమూర్తి నగర్, బెంగుళూరు–560016

# సాయికి వారసులెవ్వరు?

శ్రీ సాయి కలియుగ ప్రత్యక్షదైవం, పరిశుద్ధమైన మనస్సుతో శ్రద్ధ ఒరిమి కలిసిన భక్తితో ప్రార్థిస్తే, అది సాయికి అందుతుంది. ఈ విషయంలో మధ్యవర్తుల అవసరం లేదని ఈ నాటికి అనేక వేలమంది భక్తుల అనుభవాలు తెలియజేస్తున్నాయి. సాయి యొక్క సమాధి దర్శనం, వారి నామస్మరణ, వారి లీలలు పారాయణ చేస్తున్నప్పుడు ఈ అనుభవం ఇంకా దృఢమవుతుంది. ముక్తారాం అనే భక్తుడు శ్రీ సాయిని దర్శిస్తూ, ఆయనతో సన్నిహితంగా ఉంటూ వచ్చాడు. సాయిబాబా మహాసమాధి అయిన రెండు రోజుల తరువాత అతడు శిరిడీ ప్రజలతో, "శ్రీ సాయిబాబా ద్వారకామాయిలో తమ స్థానంలో నన్నే కూర్చుండమని ఆదేశానిచ్చారు. నేను వారి వారసుణ్ణి" అన్నాడు. ఈ మాటలు విన్న తాత్యా, రామచంద్రపాటిల్ ఎంత నచ్చచెప్పినా, వారించినా, వినకుండా విదిలించుకొని పోయి మశీదులో బాబా స్థానంలో కూర్చున్నాడు. కొంతసేపటికి అతనికి క్రిందనుండి సూదులు గ్రుచ్చుతున్నట్లు బాధతో రక్తం స్రవించసాగింది. ఆ స్థలం నుంచి లేచి ప్రక్కగా కూర్చుంటే కూడా అదే పరిస్థితి కొనసాగింది. చివరకు ఏడు ఎనిమిది రోజులలో ఆరోగ్య పరిస్థితి బాగా విషమించి శ్రీ సాయిని క్షమాపణ వేడుతూ మరణించాడు. అతని సమాధి నేటికీ లెండీబాగ్‌లో ఉంది. ఇట్లే నలుగురు గ్రామస్తులు హక్కుదారులమని చెప్పి, ముక్తారాం పరిస్థితి చూచి శిరిడీ విడిచి వెళ్ళిపోయారు. ఈ రోజుకు కూడా అనేకులు, శ్రీ సాయి తనలో అవతరించారంటూ, ప్రజలను మోసగిస్తూ తమ పాదాలకు ప్రమాణాలు చేయించుకుంటున్నారు. సద్గురువుతో తమను పోల్చుకునే సాహసం చేసేవారికి చివరకు అధోగతి తప్పదు. సాయిబాబా తరచు నా ఎముకలు నా సమాధినుండి మాట్లాడుతాయి. ప్రజలు ఇక్కడకు చీమల వలె వస్తారు. పిచ్చుక కాలికి దారంకట్టి లాగినట్లు, నేను నా బిడ్డలను నా వద్దకు తీసుకుని వస్తానని శ్రీ సాయి అంటుండేవారు. శ్రీ సాయిబాబా యొక్క గురుకృపాదృష్టి చాలా విచిత్రమైనది. సాయి ఒక మరాఠీ భక్తునితో, "నేను సమాధిలో ఉండి కూడా అవసరమొస్తే తప్పు చేసిన వారిని కర్రతో కొడతాను జాగ్రత్త" అని అన్నారు. తాబేలు తన పిల్లలను ఏ ఆహారమివ్వకుండా కేవలం తన దృష్టితోనే పోషించే విధంగా, మన సద్గురు సాయి ఎవరికీ ఉపదేశాలు, మంత్రాలు ఇవ్వకుండా భక్తుల యోగ్యతను బట్టి కేవలం తమ కృపాదృష్టితోనే పరబ్రహ్మ తత్వాన్ని, ఆనందాన్ని ప్రసాదిస్తారు. శ్రీ దాసగణుకు పండరీపురం వెళ్ళి, పాండురంగని దర్శించాలని కోరిక కలిగి బాబాతో విన్నవించుకొన్నప్పుడు ఆ అవసరం లేదంటూ తనే పాండురంగడని శ్రీ సాయి ద్వారకామాయిలో దాసగణుకు విఠలుని దర్శనం కలుగజేశారు. ఒకసారి బాపుసాహెబ్ జోగ్ (ఇతను సుమారు 6 సం॥లు బాబా సశరీరులుగా ఉన్నప్పుడు మశీదులోను, చావడిలోను ప్రతి నిత్యం హారతిచ్చిన అదృష్టవంతుడు) తనకు అక్కల్‌కోట స్వామి దర్శనం కావాలని పట్టుబట్టాడు. మధ్యాహ్న హారతి సమయంలో మసీదుకు



వెళ్ళకుండా, బాబాపై అలిగి వాడాలో కూర్చున్నాడు. సాయి రెండుసార్లు కబురు పంపగా మశీదుకొచ్చాడు. ఆ రోజు హారతి ముగిసిన వెంటనే అక్కడుండే భక్తులందరికీ అక్కలకోట స్వామి రూపంలో శ్రీ సాయి దర్శనమిచ్చారు. శ్రీరామచంద్రులు, శ్రీకృష్ణ భగవానుడు మొదలగు దేవతలకు వారసులు లేదా శిష్యులెట్లా లేరో, అట్లే శ్రీ సమర్థ సద్గురు సాయినాథునికి కూడా వారసులుగాని, శిష్యులుగాని లేరు. ఈ విషయంపై చర్చిస్తూ, నాగేశ్ ఆత్మారాం సావత్ "శ్రీ సాయి సశరీరులుగా ఉన్నప్పుడే అటువంటి వారే లేరు. ఇప్పుడూ లేరు. ఇక ముందు ఉండరు. మనమంతా వారి భక్తులము. అటువంటి మహాత్ముల అనుగ్రహానికి మధ్యవర్తుల అవసరము ఏమాత్రం లేదు" అని పేర్కొన్నాడు. ఈనాడు శిరిడీ సాయినాథుని అవతారంగా తలచి పూజింపబడుచున్న ఏ వ్యక్తిని, పై చెప్పిన బాబా పలుకులాధారంగా సాయిబాబా వారసుడుగా పరిగణించవలసిన అవసరం లేదు. బాబా మాటలపై విశ్వాసము ఉంచకుండా, మిగిలిన వారిని బాబా అవతారంగా కొలిచే భక్తులు మనో విభ్రాంతి చూసి జాలిపడవలసిందే తప్ప వేరేమి చేసేది లేదు. శిరిడీని కార్యరంగంగా చేసుకొని సామాన్య మానవ భిక్షుక రూపంలో మానవుల మధ్య మెదులుతూ పారమార్థిక మార్గంలో ఉపయోగపడే సూచనలిస్తూ, తను వాటిని సాధకుని వలె ఆచరిస్తూ, శ్రీ సాయిబాబా అనుష్టాన వేదాంతిగా పేరుపొందారు. సాక్షాత్ భగవత్స్వరూపియైనప్పటికి మానవ శరీరాన్ని ధరించిన కారణం చేత శ్రీరామ, శ్రీకృష్ణాద్యవతార మూర్తుల వలెనే శరీర యాతనలన్నింటినీ సహజముగు రీతిన అనుభవించారు. కోటానుకోట్ల జీవులను రక్షించడానికి, దుష్టమైన సంస్కారాలను క్షాళన చేయటానికి అవతరించిన శ్రీ సాయిబాబా సాక్షాత్తు ఆదిభిక్షుడైన శివావతారంగా మన హృదయాల్లో ధ్యానించి, పూజించి తరిద్దాం.

సేకరణ : **"శ్రీ"**

# జన్మదిన శుభాకాంక్షలు

అక్టోబరు 6వ తేదీన గాజువాక, శ్రీనగర్‌లో జన్మదినము జరుపుకుంటున్న శ్రీ అల్లు సింహాచలం నాయుడు, శ్రీమతి ఈశ్వరమ్మల కుమారుడైన

**చి॥ శ్రీరామ్** కు

శ్రీ దత్తసాయి మాస్టర్ తమ కృపానుగ్రహము అందించాలని కోరుతూ **సద్గురువాణి** తన శుభాకాంక్షలందజేస్తున్నది.



అక్టోబర్ 23వ తేదీన శ్రీకాకుళంలో జన్మదినము జరుపుకుంటున్న శ్రీ సి.హెచ్. మురళీకృష్ణ, శ్రీమతి సి.హెచ్. మీనాక్షిల కుమారుడు

**చి॥ సి.హెచ్. నాగ కిరణ్** కు

శ్రీ దత్తసాయి మాస్టర్ తమ కృపానుగ్రహము అందించాలని కోరుతూ **సద్గురువాణి** తన శుభాకాంక్షలందజేస్తున్నది.

అక్టోబర్ 18వ తేదీన హైదరాబాద్‌లో జన్మదినము జరుపుకుంటున్న శ్రీ ఎమ్. ఉమామహేశ్వర రావు శ్రీమతి ఎమ్. నాగలక్ష్మిల కుమారుడైన

**చి॥ ఎమ్. రామ సుబ్బారావు** కు

శ్రీ దత్తసాయి మాస్టర్ తమ కృపానుగ్రహము అందించాలని కోరుతూ **సద్గురువాణి** తన శుభాకాంక్షలందజేస్తున్నది.

## పెళ్ళి రోజు శుభాకాంక్షలు



**నవంబరు 24వ తేదీన గోవా(మహారాష్ట్ర)లో పెళ్ళిరోజు జరుపుకుంటున్న**

**శ్రీ కె.సాయి సందీప్, శ్రీమతి సాయి ప్రత్యూష ల**

**వైవాహిక జీవితం సుఖమయ ఆనందాలతో గడవాలని కోరుకుంటూ మరియు డిసెంబరు 8వ తేదీన జన్మదినం జరుపుకుంటున్న**

**శ్రీమతి కె.సాయి ప్రత్యూష కు**

**శ్రీ దత్త సాయి భరద్వాజులు తమ కృపానుగ్రహం అందించాలని కోరుకుంటూ శ్రీ భరద్వాజ సద్గురువాణి తన శుభాకాంక్షలందజేస్తున్నది.**

నవంబర్ 30వ తేదీన ఉక్కునగరంలో పుట్టినరోజు జరుపుకుంటున్న శ్రీ వి. గంగాధర్‌రావు, వి. సూర్య కుమారిల కుమార్తె

**చి॥ హేమప్రియ** కు

శ్రీ దత్తసాయి మాస్టర్ తమ కృపానుగ్రహము అందించాలని కోరుతూ **సద్గురువాణి** తన శుభాకాంక్షలందజేస్తున్నది.

## జన్మదిన శుభాకాంక్షలు




నిర్దుష్టమైన సాయి సంప్రదాయాన్ని అందరికి అందుబాటులోకి తేవటానికై **“శ్రీ భరద్వాజ సద్గురువాణి”** పత్రిక స్థాపించి, వాడవాడలా సాయివాణిని అందించుటయేకాక ఆ బృహత్తరయజ్ఞంలో మాకుకూడ సేవాభాగ్యము కల్పించిన

**శ్రీ భరద్వాజ పబ్లికేషన్స్ అధినేత్రి**

**శ్రీమతి వి.ఎస్. లక్ష్మీ పూర్ణచంద్రరావు**

**డిసెంబర్ 9 వ తేదీన జన్మదినము జరుపుకుంటున్న**

శుభ సందర్భములో శ్రీ దత్తసాయి మాస్టర్, తన సంపూర్ణ కృపానుగ్రహము అందించి **“శ్రీ భరద్వాజ సద్గురువాణి”**, అందరి హృదయవాణిగా తీర్చిదిద్దే శక్తిని ప్రసాదించమని ప్రార్థిస్తూ జన్మదిన శుభాకాంక్షలతో.

**కార్యవర్గము - శ్రీ భరద్వాజ పబ్లికేషన్స్**

**సత్సంగ సభ్యులు - శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు, విశాఖపట్నం**

## జన్మదిన శుభాకాంక్షలు

**అక్టోబర్ 6వ తేదీన జన్మదినము జరుపుకుంటున్న**
**శ్రీమతి ఉషారాణి, శ్రీ హరికృష్ణ పట్నాయక్**
**దంపతుల కుమారుడు**



**చి॥ శ్రీనివాస మురళీకృష్ణ పట్నాయక్** కు

శ్రీ దత్తసాయి మాస్టర్ తమ కృపానుగ్రహము
అందించాలని కోరుతూ **సద్గురువాణి** తన
శుభాకాంక్షలందజేస్తున్నది.

## జన్మదిన శుభాకాంక్షలు



**డిసెంబర్ 21వ తేదీన శ్రీకాకుళంలో**
**జన్మదినం జరుపుకుంటున్న**

**శ్రీ ఆర్. శ్రీనివాసరావు** కు

శ్రీ దత్తసాయి మాస్టర్ తమ కృపానుగ్రహములు
అందించాలని కోరుతూ సద్గురువాణి
తన శుభాకాంక్షలు తెలియజేస్తున్నది.



శ్రీ శిరిడీ సాయిబాబా శత (100)
మహాసమాధి మహోత్సవాలు
ముగింపు శుభసందర్భంగా మరియు
విజయదశమి శుభాకాంక్షలతో...



**శ్రీ యు. జనార్ధనరావు, శ్రీమతి జ్యోత్స్న**
**చి॥ ఝాన్సీ, చి॥ సిద్దార్థ**
**పొందూరు గ్రామం, శ్రీకాకుళం జిల్లా.**


## విజయదశమి శుభాకాంక్షలు

మా కష్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
బాబా భక్తులకు, బంధువులకు



**దసరా శుభాకాంక్షలు.**
బాబా వారి కృపా కటాక్షములు
అందరిపై ఎల్లవేళలా
ఉండాలని ఆకాంక్షిస్తూ...





- ☆ పెండ్లి శుభలేఖలు
- ☆ వాల్‌పోస్టర్లు
- ☆ పామ్‌ప్లెట్స్
- ☆ బిల్ బుక్స్
- ☆ లెటర్‌హెడ్స్
- ☆ విజిటింగ్ కార్డ్స్
- ☆ హాస్పిటల్ వర్క్స్
- ☆ స్కూల్ వర్క్స్

**శ్రీ సాయిబాబా గ్రాఫిక్స్**
చిన్నబరాటంవీధి రోడ్, డి.ఎస్.పి. ఆఫీస్ ఎదురుగా
పాతబస్టాండ్ దరి, శ్రీకాకుళం
సెల్: 9491934659, 9110596598



విజయదశమి మరియు
దీపావళి శుభాకాంక్షలతో...



ప్రొ॥ ఎస్. శంకరరావు

# న్యూ సాయి పార్వతి గ్రానైట్స్

**విజయ హర్ష తల్లి పిల్లల హాస్పిటల్ ఎదురుగా,**
**గొంటి వీధి, శ్రీకాకుళం.**

**Cell : 9440153756, 8520034666, 7396199668**

*Dealers in* **Srikakulam, Vizianagarm**

**JOHNSON**
**MARBLE & QUARTZ**
**NATURE, REINVENTED**

మా వద్ద గ్రానైట్స్, మార్బుల్స్, సిరామిక్ టైల్స్, కడప, తాండూరు బ్లూ, ఆర్టిఫిషియల్ గ్రానైట్స్ మొదలుగునవి హోల్‌సేల్ రేట్లకే రిటైల్‌గా లభించును.






Nu
Sri Sai
# Swarna's
**Beauty Clinic & Boutique** (A/c)
only for Ladies....

**SWARNA**, B.Sc.,
Beautician Thearapist
Ph : 8500363292, 08942-278472



**D.No. 3-3-7/1, Konna Street,**
**Near P.S.N.M. High School,**
**SRIKAKULAM.**

Trained in Jawed Habib International Institute

**SPECIALITIES**

| BOUTIQUE | BEAUTY CLINIC |
|---|---|
| WORK SAREES | FACIALS ALL TYPES |
| MAGGAM WORKS | ADVANCED HAIR CUTS |
| DESIGNER BLOUSES | FACE LIFT, OBICITY |
| | SKIN POLISHING |

**COMPUTER EMBROIDERY WORKS**









**A. Purushothama Rao**
**Mobile : 9441320369**
**8555876944**

# Srirasthu Jewellers
# శ్రీరస్తు జ్యూయలర్స్

బంగారం, వెండి నగల వ్యాపారం

**916 ఆభరణములు మా ప్రత్యేకత**

**Super Bazar Complex**
**Opp. 2 Town Police Station**
**SRIKAKULAM - 532 001**



ప్రొ॥ వి. సత్యన్నారాయణ

**Cell : 9440112816**
**9246636624**



# సాయి తేజ
# టైల్స్

# VSS Infra
**BUILDERS & DEVELOPERS**

**సరస్వతి థియేటర్ వెనుక,**
**గొంటివీధి, శ్రీకాకుళం.**





*T.V. Sagar*
Proprietor

# Sainadh
## GOLD

**91.6 KDM Gold & Silver Merchants**

Shop No. 5, GT Road, Srikakulam.
E-mail : sainadhgoldsklm@gmail.com
Ph : 08942-225566 (S), 226245 (R)
Cell : 9849123468







ప్రొ॥ గురుగుబెల్లి నారాయణరావు
సెల్ : 9959439859,
9440745122

# సాయి తేజ జ్యూయలరీస్

**బంగారం, వెండి నగల వ్యాపారం**

పెట్రోమాక్స్ వీధి, శ్రీకాకుళం-532001.

91.6 KDM ఆభరణముల తయారీ మా ప్రత్యేకత



Birla White | Birla White | WALL CARE White Cement Based Putty

**M.S.R. GUPTA**
Partner



# AYYAPPA ENTERPRISES

Deepamahal Side, Srikakulam - 532 001.
Ph : 221733 (S), Cell : 9440061911

*Dealers in :*
Birla White Cement, Novapan, Royale Touche Laminates, Masaiq Chips, PVC Doors, Plywood & Cine Arc Carbons

జై గురుదేవ కృష్ణమ్‌వందే జగద్గురుమ్



విజయదశమి మరియు
దత్తజయంతి శుభాకాంక్షలు



కర్నేన అశ్వని శ్రీనివాస్
(మార్బుల్ శ్రీను)

# శ్రీ సాయి పల్లవి
## మార్బుల్స్, గ్రానైట్స్ & టైల్స్

ఐ.డి.బి.ఐ. బ్యాంక్ వెనుక, సానా వీధి,
శ్రీ అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, శ్రీకాకుళం.
సెల్ : 9440168399, 9010533566

మా వద్ద మార్బుల్స్, గ్రానైట్స్, టైల్స్
హోల్ సేల్ రేట్లకే రిటైల్‌గా లభించును

మా ప్రత్యేకత గ్రానైట్ & మార్బుల్స్‌కు
సంబంధించిన డిజైనింగ్ వర్క్స్ చేయబడును.




విజయదశమి మరియు
దీపావళి శుభాకాంక్షలతో...

# న్యూ సూర్య ఆదిత్య బేకరీ & స్వీట్స్

మొదటి లైను, శ్రీ సిద్ధి వినాయక గుడి ప్రక్కన,
చౌదరి సత్యనారాయణ కోలనీ దగ్గర,
పి.ఎన్. కోలనీ, శ్రీకాకుళం.
సెల్ : 9398654308

మీ వివాహాది శుభకార్యములకు
ఆర్డర్‌పై సప్లయి చేయబడును










విజయదశమి
శుభాకాంక్షలతో...



*B. Srinivasa Rao*


# SR MARBLES & GRANITES

GSTIN : 37AUTPB8979Z1ZE REGULAR DEALER
Cell : 9704048939, 7780514334, 9247838495

# 7-3-17A/2, Saraswathi Mahal Back Side,
Gonti Street, Srikakulam - 532 001.

శ్రీ శిరిడీ సాయిబాబా శత (100) మహాసమాధి
మహోత్సవాలు ముగింపు శుభసందర్భంగా
మరియు విజయదశమి శుభాకాంక్షలతో...



# యు. రమా విజయ్

ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి



విజయదశమి మరియు
దత్తజయంతి శుభాకాంక్షలు



కె.వి. మణిబాబు

# శ్రీ షిర్డి సాయి ఎలక్ట్రానిక్స్

2 టౌన్ పోలీస్ స్టేషన్ వెనుక,
పెట్రోమాక్స్ వీధి, శ్రీకాకుళం.
సెల్ : 9441262354, 7396807386

మా వద్ద అన్నిరకముల ఎలక్ట్రానిక్స్
వస్తువులు సరసమైన ధరలకు
రిపేరు చేయబడును

# శిరిడీ చూసి వద్దాము

## ఖండోబా మందిరము



మహారాష్ట్ర ప్రజలు పాండురంగ విఠలుడు, ఖండోబా దేవుళ్ళను ముఖ్యముగా ఆరాధిస్తారు. ఖండోబాను వారు శుద్ధ శివావతారంగా పూజిస్తారు. ఖండోబా అంటే ఆంధ్రులు వీరభద్రుడుగా పూజించే దేవుడే! ఖండోబా మందిరం బస్ స్టాండుకు ఎదురుగా, సాయినాథ్ ఆసుపత్రి ప్రక్కన ఉన్నది. ఇది నాలుగైదు వందల సంవత్సరాల నాటి చిన్న పురాతన ఆలయము. ఇందులో ఖండోబా శిలా విగ్రహానికి ఎడమ ప్రక్కన మహల్సాదేవి, కుడి ప్రక్కన బానయి విగ్రహాలుంటాయి. మహల్సాదేవి ఒక వైశ్య కుటుంబములో జన్మించిన పార్వతీదేవి అవతారమని, బానయి ఒక గొర్రెల కాపరి ఇంట జన్మించిన గంగ అవతారమని భావిస్తారు. వీరిద్దరు ఆయన దేవేరులు. చాంద్‌పాటిల్ భార్య మేనల్లుడు హమీద్ పెళ్ళి బృందంతో బాబా రెండవసారి శిరిడీ వచ్చినప్పుడు ఆయన ఈ మందిర ప్రాంగణంలోనే బండిలోంచి దిగారు. మహల్సాపతి ఖండోబా మందిరంలో పూజారి. బాబా బండిలోంచి దిగుతుండగా ఆయనను అలనాడు శిరిడీ విడిచి వెళ్ళిన యువ తపస్వి అని గుర్తించి **యా సాయీ! ఆవో సాయీ (రండి సాయీ!)** అని స్వాగతం పలికాడు మహల్సాపతి. ఆయన పిలిచిన సాయీ అన్న పిలుపే బాబాకి నామకరణమైంది. ఈనాడు సాయినామం కోట్లాది ప్రజలకు తారకమంత్రమవడానికి నాంది పలికిన పుణ్యభూమి ఇదే!

మందిర ప్రవేశద్వారం దగ్గర ఒక పెద్ద మర్రిచెట్టు ఉంటుంది. సాయి సచ్చరిత్రలో చెప్పబడినట్లుగా సాయిబాబా వచ్చిన ఎడ్లబండి నిలిపిన ప్రదేశం ఇదే. అందుకు గుర్తుగా ఈ చెట్టు మూలంలో చిన్న మందిరం నిర్మించి అందులో బాబా విగ్రహం, పాదుకలు ప్రతిష్ఠించారు. సాయి ఈ ఖండోబా మందిరానికి ఎంతో ప్రాముఖ్యతనిచ్చేవారు. సాయిబాబా తరుచు రహతా వెళ్తుండేవారు. తిరిగి వస్తూ ఈ మందిరంలోకొచ్చి భక్త మహల్సాపతిని పలకరించేవారు. ఒకసారి మహల్సాపతి కుమారుడైన మార్తాండ్ ఖండోబాను పూజిస్తుండగా సాయిబాబా ఖండోబా విగ్రహంలో నుంచి బయటికొచ్చి, అతనికి దర్శనమిచ్చి, తిరిగి విగ్రహంలో అంతర్ధానమయ్యారు. ఉపాసనీ బాబా సాయి ఆనతిమేరకు 3 1/2 సంవత్సరాలు ఇక్కడే ఉన్నారు. అవతార్ మెహర్‌బాబాగారు కూడా కొన్నాళ్ళు ఈ మందిరంలో బసచేశారు. ఈ విధంగా సాయి స్పర్శతో పునీతమై, ఎంతోమంది అవతార పురుషులు, మహనీయులు దర్శించిన నివసించిన ఆలయం ఇది. ఉపాసనీ బాబా 1929లో ఈ మందిరానికి మరమ్మత్తులు చేయించి, గోపురాన్ని నిర్మించి చక్కటి రూపు కల్పించారు. ఇది శిరిడీలో ప్రప్రథమంగా దర్శించవలసిన పుణ్యస్థలి.

## గురుస్థాన్



ఇది తన గురువుగారి సమాధి అని సాయిబాబా చెప్పారు. సాయి మొదటిసారి శిరిడీలో పదహారు సంవత్సరాల బాల తపస్విగా ప్రకటమైంది ఇక్కడి వేపచెట్టు క్రిందనే. అందుకు గుర్తుగా 1919వ సం॥లో బాబాగారి అనుమతితో శ్రీ ఉపాసనీ బాబా

ఇక్కడ పాలరాతి పాదుకలు ప్రతిష్ఠించారు. సాయి వాటిని చేతితో తాకి "ఇవి భగవంతుని పాదుకలు" అన్నారు. ఇక్కడున్న శివలింగము ఒకప్పుడు మేఘశ్యాముడనే భక్తునకు సాయి ప్రసాదించినదే. మేఘుడు మరణించాక భక్తుల కోరికపై ఆ లింగాన్ని బాబా ఇక్కడ ప్రతిష్ఠించారు. ఇక్కడున్న సాయిబాబా ఫోటో కెమెరాతో తీసిన ఒరిజినల్ ఫోటో.

ఇక్కడున్న చిన్న ధునిలో గురు, శుక్రవారములలో సాంబ్రాణి వెలిగించిన వారి చిక్కులు, బాధలు తీరుతాయని బాబాయే స్వయంగా చెప్పారు. ఈ గురుస్థాన్‌కు చేసే ప్రదక్షిణలు ఎంతో ఫలప్రదం. గురుస్థాన్ ఉదయం 04-30 నుంచి రాత్రి 09-00 గంటల వరకు తెరిచి ఉంటుంది.

## ద్వారకామాయి



ఇది ఎంతో ముఖ్యమైనది. ఈ మశీదుకు సాయి "ద్వారకామాయి" అని పేరు పెట్టారు. అంటే "ఎల్లవేళల తెరువబడియుండి ఎల్లరకు చతుర్విధ పురుషార్థములను ప్రసాదించు ప్రదేశము" అని అర్థము. 1858వ సంవత్సరంలో బాబా రెండవసారి శిరిడీ వచ్చింది మొదలు 1918వ సంవత్సరంలో మహాసమాధి చెందేవరకు అనగా అరవై సంవత్సరాలపాటు సాయిబాబాకి నిత్య నివాసమై, ఆయన స్పర్శతో అణువణువు

పవిత్రత సంతరించుకున్న ప్రదేశం. అందుకే “ఇది మశీదు కాదు, ద్వారవతి. ఈమె దయార్ద్ర హృదయురాలు, నిరాడంబర భక్తులకు తల్లి, ఎంతటి పీడ బాధలున్న వారైనను ఈ మశీదు మెట్లెక్కి ఇందు కాలు మోపగానే వారి పూర్వ జన్మ జనితములైన పాపములు నిష్క్రమించి ఆరోగ్యము, ఆనందము పొందెదరు” అని ఈ ద్వారకామాయి విశిష్టతను స్వయంగా సాయిబాబాయే వివరించారు.

ఇక్కడ బాబా యోగదృష్టితో ఒక అగ్నిహోత్రాన్ని వెలిగించారు. దానిని ధుని అంటారు. అలనాడు సాయి వెలిగించిన ధుని నేటికీ అఖండంగా అలా మండుతూనే ఉంది. ఆ ధునిలోని విభూతి(ఊది)ని ప్రసాదంగా భక్తులకు ఇచ్చేవారు బాబా. ఈనాటికీ బాబాపట్ల భక్తితో నమ్మికతో ఈ ఊదీని నొసట ధరించి, సేవించినవారు సాయి అనుగ్రహంతో అనేక సంకటాలు, రోగాలనుంచి విముక్తులవడం భక్తులకనుభవమే! బాబా ప్రతిరోజూ ఉదయం కొంతసేపు ధుని దగ్గర నిలబడేవారు. అందుకు గుర్తుగా సంస్థాన్‌వారు ఆయన నిలుచుండిన స్థానంలో చిన్నపాదుకలు ప్రతిష్ఠించారు.


ధునికెదురు బాబా ఫోటో ఉంటుంది. ప్రక్కనేవున్న అడ్డుచెక్కపై చేయి ఆనించి ప్రస్తుతం ఆ పటంవున్న స్థానంలోనే ఆ ఫోటోలోనున్న భంగిమలో సాయి కూర్చునేవారు. ఈ పటానికెదురుగా పాదుకలున్న స్థానంలోనే భక్తుడైన దాసగణుకు సాయిబాబా పాదాల బొటన వ్రేళ్ళనుంచి ఉద్భవించిన గంగ యమునలు లభించాయి. అవి పరమేశ్వరుని పాదుకలు. సాయిబాబా ధుని ప్రక్కనుండే మట్టికుండలోని నీరు త్రాగడానికి, స్నానానికి వాడేవారు. ఇప్పుడు కూడా సంస్థాన్‌వారు ఇనుప స్టాండ్‌పై అదే స్థానంలో మట్టికుండ ఉంచుతున్నారు. భిక్ష చేసి తెచ్చిన పదార్థాలు సాయి ఆ ప్రక్కనే కొళంబే(మట్టి పాత్ర)లో ఉంచేవారు. సంస్థాన్‌వారు ఇప్పటికీ అప్పటిలాగానే వాటిని ఉంచుతున్నారు. భక్తులు ఆ కుండలో నీరు బాబా పాదతీర్థంగా భావించి సేవిస్తారు. భక్తులు బాబాకు భిక్ష సమర్పిస్తున్న భావనతో కొళంబేలో నైవేద్యం పెట్టి, కొంచెం ప్రసాదంగా తిరిగి తీసుకుంటారు. ఒక మూల బాబా స్వయంగా గోధుమలు విసిరిన తిరగలి, ప్రక్కనే గాజు బీరువాలో గోధుమల బస్తా ఉంటాయి. ప్రతి శ్రీరామనవమికి ఈ బస్తాలోని గోధుమలు పిండిచేసి ప్రసాదంగా భక్తులకు పంచుతారు. ఆ స్థానంలో కొత్త బస్తా ఉంచుతారు.

ఈ బస్తాలోని గోధుమలు ఏడాది కాలం నిల్వ ఉన్నప్పటికీ, ఏ జాగ్రత్తలు తీసుకోకపోయినా పురుగుపట్టడం గాని, ఇతరత్రా చెడకపోవడంగాని విశేషం.

క్రింది హాలులో తూర్పు గోడనానుకొని బాబాగారి పెద్ద చిత్రపటం, దాని క్రింద ఆయన మధ్యాహ్నం సమయంలో కూర్చోనే రాయి ఉంటాయి. అదే ఆ త్రిలోక పాలకుని దివ్య సింహాసనం! దేశమంతటా ప్రతి ఇంటిలోను, సాయి మందిరాలలోను ఎంతో భక్తితో పూజింపబడే ప్రఖ్యాత భంగిమ ఈ ఫోటోలోనిదే! ఈ రాతిబండ ప్రక్కన దక్షిణం వైపున పులి విగ్రహం ఉంది. బాబా మహాసమాధికి వారంరోజుల ముందు వారి సన్నిధిలో మరణించి ఒక పులి సద్గతి పొందింది. ఆ ధన్యజీవి సమాధి మూడు (గణపతి, శని, మహాదేవ) మందిరాలలోని శివాలయం ఎదురుగా ఉన్నది. రాతిబండకు ఉత్తరం వైపున బాబాకు ఎంతో ప్రీతిపాత్రమై, వారిచే శ్యామ్ సుందర్ అని ముద్దుగా పిలువబడే గుర్రం విగ్రహం ఉంది. భక్తులు దీన్ని ఎంతో చక్కగా అలంకరించేవారు. ఇది ఆరతి సమయంలోను, చావడి ఉత్సవంలోనూ నాట్యం చేస్తూన్న భంగిమలు చేసేది. చివరిగా బాబా దగ్గరికి వెళ్ళి ముందరి కాళ్ళు వంచి వందనం చేసేది. దీని సమాధి లెండిబాగ్‌లో దత్త మందిరం వెనుకగా ఉన్నది. హాలులో ఈశాన్య మూల బాబా నాటిన తులసి బృందావనం ఉంటుంది.

ఆనాడు బాబా స్వయంగా వంటచేసిన పొయ్యి, ఆయన వంట చేసేటప్పుడు ఆనుకుని కూర్చునే చిన్న కర్రగుంజ బయటి షెడ్డులో చూడవచ్చు. మధ్యాహ్న ఆరతి తరువాత, సాయంత్రం పూట బాబా మశీదు బయటికొచ్చి మశీదు ముందుగల గోడనానుకుని నిలబడి దారినిపోయే భక్తులను కుశలమడుగుతూ పలకరిస్తుండే వారు. ఇందుకు గుర్తుగా ఇక్కడ గోడపై సాయి చేతులుంచిన చోట చిన్న పాదుకలు, ఆయన నిలుచుంటూ ఉండిన ప్రదేశములో గోడనానుకుని చిన్న మందిరంలో మరొక జత పాదుకలు ప్రతిష్ఠించారు.

గజానన్ మహారాజ్ వంటి ఎందరో మహాయోగులు, లోకమాన్య బాలగంగాధర్ తిలక్ వంటి మహాపురుషులు సాయిని దర్శించింది ద్వారకామాయిలోనే. వారందరి పాదస్పర్శతో కూడ పునీతమైన చోటు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు మొదలగు దేవతలుగాను, ఎందరో సద్గురువులుగాను సాయి దర్శనమిచ్చి తనను సకల దేవతా స్వరూపుడిగా, సకల సద్గురు స్వరూపుడిగా ఎరుకపరచిన చోటు. మాధవుడే మానవుడిగా అవతరించి అరవై సంవత్సరాలపాటు తన అవతార కార్యం నిర్వహించిన రంగస్థలి. అందుకే ద్వారకామాయిలో ఉంటే సాక్షాత్తు సాయిమాత ఒడిలో ఉన్నట్లే! ఎంత కోలాహలంగా ఉన్నా ఇక్కడ ఎంతో సులభంగా ధ్యానంలో ఏకాగ్రత కుదురడం గమనార్హం. ద్వారకామాయి ఉదయం 04-30 నుంచి రాత్రి 10-00 వరకు తెరిచి ఉంటుంది.



## చావడి

ఇది ద్వారకామాయికి తూర్పుగా ముప్పది గజాల దూరంలో ఉంది. ఒకనాడు పెద్ద వర్షమొచ్చి మశీదులో జల్లు

కొట్టింది. భక్తులు అప్పుడు బాబాను ఆ రాత్రికి బలవంతంగా చావడిలో నిద్రింపజేశారు. సాయి ఆ రోజు నుంచి వరుసగా ఒక రోజు ద్వారకామాయిలోను, ఒక రోజు చావడిలోను నిద్రించసాగారు. క్రమంగా ఆయనను మశీదు నుంచి చావడికి తీసుకురావడమన్నది మహావైభవోపేతమైన ఉత్సవముగా ఊరేగింపుగా మారింది. అదే నాటి చావడి ఉత్సవము (పల్లకి ఉత్సవము). బాబాకు చావడిలోనే పూజచేసి రాత్రి ఆరతి కూడ చావడిలోనే ఇచ్చేవారు. మరునాడు ఉదయం కాకడ ఆరతి కూడ చావడిలోనే ఇచ్చేవారు. అందుకనే ఇప్పుడు కూడ ప్రతి గురువారం రాత్రి తొమ్మిది గంటలకు సమాధి మందిరం నుంచి సాయిబాబా పటము, ఆయన ధరించిన పాదుకలు, సటకా పల్లకీలో ఉంచి మేళతాళాలతో భజనలతో బాణాసంచా కాలుస్తూ, ఎంతో వైభంగా చావడికి తీసుకువస్తారు. ఇదే నేటి పల్లకీ ఉత్సవము. భక్తులంతా ఎంతో ఉత్సాహంగా ఈ ఉత్సవాన్ని తిలకిస్తారు.

చావడికి మధ్యలో కటకటాలుండి రెండు భాగాలుగా ఉంటుంది. బాబా తూర్పు భాగంలో నిద్రించేవారు. స్త్రీలు బాబాను ఇవతలనుంచే దర్శించుకోవాలి గాని వారికి ఆ భాగంలోకి ప్రవేశముండేది కాదు. ఈనాటికీ ఆ ఆచారమలానే కొనసాగుతున్నది. ఇప్పటి పైకప్పు మీదనున్న అలంకరణ, అద్దాలు బాబాగారున్నప్పటివే. అక్కడున్న పురాతనమైన ఫోటోలు కూడా సాయిబాబా కాలంనాటివే.

అన్నా చించిణీకర్ దంపతుల నిస్వార్ధ సేవకు సంతోషించి సాయి వారికి కలకాలం నిలిచివుండే వంశ ప్రతిష్ఠ ప్రసాదిస్తానన్నారు. తర్వాత ఏనాటినుంచో కోర్టులో ఉన్న అతని భూమి తగాదా కేసు ఇతనికి అనుకూలంగా తీర్పు వెలువడి రు.1800/- పరిహారంగా పొందాడు. అది గెలవడం కేవలం సాయి అనుగ్రహం అని తలచి అతడా ధనాన్ని బాబాకి దక్షిణగా సమర్పించాడు. కాని సాయి దానిని స్వీకరించలేదు. అప్పుడు కాకా సాహెబ్ దీక్షిత్ సలహాతో సాయికి ఆశ్రయమై శిధిలావస్థలో ఉన్న చావడి బాగుచేయించారు. అందుకే చావడి ముఖద్వారంపై అన్నా చించిణీకర్ దంపతుల పేర్లు మరాఠీలో వ్రాయబడి ఉండి ఆ దంపతుల వంశ ప్రతిష్ట చిరస్థాయిగా నిలిచింది.

## లెండీ బాగ్ - నందా దీపం




గురుస్థాన్‌కి కొంచెం దూరంలో లెండీబాగ్ ఉంది. బాబా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఇక్కడ రెండు మూడు గంటలు ఏకాంతముగా గడిపేవారు. ఇందులో బాబా ఒక రావిమొక్క, రెండు వేపమొక్కలు నాటారు. రావిమొక్క సరిగా ఎదగక పోయేసరికి బాబా దాన్ని ప్రతిరోజూ చేతులతో వంచేవారు. క్రమంగా అది కూడ ఏపుగా పెరిగింది. 1890 ప్రాంతంలో సాయిబాబా ఇక్కడొక అఖండ దీపం వెలిగించి రెండడుగుల లోతు గుంటలో ఉంచి దానిని నిరంతరం వెలిగేలా ఏర్పాట్లు చేశారు. దీనినే నంద దీపం అంటారు. ప్రస్తుతం సంస్థాన్‌వారు ఆ దీపాన్ని రెండు చెట్ల మధ్యన చిన్న మందిరం నిర్మించి దానిలోనికి మార్చారు. భక్తులు ఆ దీపానికి చెట్లకు కలిపి ప్రదక్షిణలు చేయటం మంచిది.

ఈ ప్రదేశానికి తూర్పుగా ఒక మేడిచెట్టు (ఉదుంబర వృక్షం) ఉన్నది. 1976 సం॥లో దాని క్రింద చిన్న దత్తాత్రేయ మందిరం కట్టించారు. అక్కడే ముక్తారాం, అమీన్ భాయి మెహతా అనే భక్తుల సమాధులున్నాయి. ఆ ప్రక్కనే బాబాగారెంతో ప్రేమించిన శ్యామకర్ణ గుర్రం సమాధి ఉంది. లెండీబాగ్‌లో పడమటి గోడనానుకుని భక్తుల సహాయంతో బాబా స్వయంగా త్రవ్విన బుఖ్ఖీ అనే బావి ఉన్నది. సాయిబాబా ఆ బావి నీరే త్రాగేవారు. ఆ బావి నీరు త్రాగినవారి వ్యాధులు నయమవుతాయని భక్తుల నమ్మిక.

లెండీబాగ్‌లో ప్రవేశించే ముందే బాబాకు అంకిత భక్తులైన తాత్యాకోతే పాటిల్, భావూ మహారాజ్ కుంభార్, వి.పద్మనాభ అయ్యర్, నానావల్లి, హాజీ అబ్దుల్ బాబాల సమాధులున్నాయి.

ఇటీవల సంస్థాన్‌వారు లెండీబాగ్ దక్షిణ భాగంలో చక్కటి ఉద్యానవనం ఏర్పరచి కృత్రిమంగా వాటర్ ఫాల్స్ అవీ నిర్మించి ఎంతో అందంగా తీర్చిదిద్దారు.



## సమాధి మందిరము

దీనినే బూటీవాడా అని కూడ అంటారు. దీనిని నాగపూర్ కోటీశ్వరుడైన గోపాలరావు బూటీ ఎంతో ధనం వెచ్చించి కట్టించాడు. సాయిబాబా మహాసమాధి తర్వాత వారి పవిత్ర దేహాన్ని సమాధి చేసిన స్థలం. సమాధి మీద వెనుకనున్న సాయిబాబా పాలరాతి విగ్రహం ఇటాలియన్ మార్బుల్‌తో తాలిమ్ అనే ప్రఖ్యాత శిల్పి చెక్కాడు. 1954వ సం॥లో విజయదశమినాడు దీనిని ప్రతిష్టించారు. ఎడమకాలు మీద కుడికాలు వేసుకుని సింహాసనం మీద ఎంతో ఠీవిగా కూర్చున్న భంగిమలో బాబా విగ్రహం జీవకళతో అలరారుతూ, సజీవ శిల్పంలా ఉంటుంది. ఆ విగ్రహం కళ్ళు, దర్శనానికి వచ్చిన ప్రతి భక్తుణ్ణీ గుచ్చి చూసి పలకరించినట్లుగా ఉండి అక్కడ బాబా సజీవంగా ఉన్నారా అనిపిస్తుంది. "నా

ఎముకలు మాట్లాడతాయి. నా మట్టి సమాధానం చెబుతుంది. నా భక్తులకు రక్షణము నా సమాధి నుండియే వెలువడును. నా సమాధి నుండియే నేను సర్వకార్యములు నిర్వహింతును. సమాధి నుండి నా మానుష శరీరము మాటలాడును" అని సాయి వాగ్దానం చేశారు. అందుకే ఇది సమాధానమిచ్చే సమాధి. ఎందరో భక్తుల అనుభవాలు ఆ మాటలను ఋజువు చేస్తున్నాయి. ఆ కారణంగానే బాబాకర్పించే నివేదనలు, చేసే ఉపచారాలు, ప్రతిరోజూ నాలుగు ఆరతులు, ప్రతి ఏటా జరిపే శ్రీరామనవమి, చందనోత్సవము, గురుపూర్ణిమ, విజయదశమి మొదలైన అన్ని ఉత్సవాలు ఈ సమాధి మందిరంలోనే జరుగుతాయి.

ముందరి హాలులో ఆనాటి ముఖ్యమైన భక్తుల ఫోటోలు, చిన్న పాలరాతి విగ్రహం ఉంటాయి. ఆరతుల సమయంలో మందిరం ముందున్న పెద్దహాలులోనూ, మందిర ప్రాంగణంలోనూ, మందిర సముదాయంలో ఇతర చోట్ల వేలాది మంది భక్తులు గొంతు కలిపి బాబాపట్ల భక్తి పారవశ్యంతో భావావేశంతో ఆరతులు పాడుతుంటే దేవతలు కూడా దిగివచ్చి ఆ దృశ్యాన్ని తిలకించి పులకించవలసిందే! ఆరతుల సమయంలో తప్ప మిగిలిన సమయంలో మందిరం ముఖ ద్వారం గుండా లోనికి వెళ్ళి బాబాను కొంచెం దూరం నుంచి దర్శించుకుంటూ పారాయణ, నామస్మరణ చేసుకోవచ్చు. ఇక్కడ ధ్యానానికి పారాయణకి ఏకాగ్రత కుదురుతుంది.

## సాయిబాబా వస్తు ప్రదర్శన శాల

లెండీబాగ్ ఎదురుగా దీక్షిత్ వాడాలోని ఒక భాగంలో మనం దర్శించి తరించడానికి వీలుగా సాయిబాబా ఉపయోగించిన మరియు ఆయనకు సంబంధించిన వస్తు ప్రదర్శనశాల (మ్యూజియం) ఏర్పాటు చేశారు. అందులో (1) 1954లో విగ్రహం ప్రతిష్టించేవరకు సాయి సమాధి మందిరంలో సమాధి మీద ఉంచిన చిత్రపటం, దానిని ఉంచిన సింహాసనం (2) బాబా ద్వారకామాయిలో కూర్చున్న భంగిమలో శ్యామారావ్ జయకర్ చిత్రించిన అపురూపమైన సజీవ చిత్రపటం (3) బూటీవాడా (ప్రస్తుత సమాధి మందిరం)లో మురళీధరుడి మందిరంలో ప్రతిష్టించడానికి తయారుచేయించిన శ్రీకృష్ణ సీతారామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహాలు (4) ఆనాడు చావడి ఉత్సవములో ఉపయోగించిన పల్లకీ (5) రథము (6) సాయి స్నానం చేసేటప్పుడు కూర్చొన్న రాతిపీట (7) సాయి మహాసమాధి చెందిన తరువాత వారి పవిత్ర భౌతిక దేహాన్ని ఉంచి మంగళ స్నానం చేయించిన కొయ్య మంచం (8) వృద్ధులైన సాయి అనారోగ్యంగా ఉన్నప్పుడు ఒక భక్తుడు సమర్పించిన చక్రాల కుర్చీ. (9) బాబా గోధుమలు విసిరిన తిరగలి (10) ఆయన స్వయంగా వంట చేయడానికి వాడిన రాగి హండాలు (11) శ్యామకర్ణ అలంకారాలు మొదలైన అపురూప వస్తువులెన్నో ఇందులో ప్రదర్శించారు. ఇవి కాక చిన్న దత్త విగ్రహం, బాబా పాదుకలు (చెప్పులు), కఫ్నీ, చావడి ఉత్సవమప్పుడు సాయి ధరించిన షేలా, సాయి భిక్షకు వాడిన లోటాలు, చిలుం గొట్టాలు, గ్రామ ఫోను (ప్రస్తుతం విరిగిపోయి ఉంది), సాయి సమకాలికులైన యోగుల అవతార పురుషుల చిత్రపటాలు మొదలైనవెన్నో ప్రదర్శించారు. సాయికి సంబంధించిన ఇన్ని అపురూప వస్తువులు ఒకేచోట పదిలపరచిన ఈ మ్యూజియం తప్పక దర్శించాలి. ఇది ఉదయం 08-00 నుంచి రాత్రి 08-00 వరకు తెరిచి ఉంటుంది.

## శిరిడీలో మందిరములు

**మారుతి మందిరము :** ద్వారకామాయి నుండి చావడికి వెళ్ళే దారిలో ఎడమ చేతి వైపున మారుతి ఆలయం ఉంది. ఇది సాయి శిరిడీ రాక పూర్వము నుంచీ ఉన్న ప్రాచీనమైన ఆలయం. ఈ ఆలయం దక్షిణ ముఖంగా ఉండడం విశేషం. బాబాగారికి ఈ మందిరంతో ఏదో అవినాభావ సంబంధం ఉంది. ఆయన లెండీబాగ్‌కు వెళ్ళేటప్పుడు, చావడి ఉత్సవమప్పుడు ఈ మందిరానికి ఎదురుగా నిలబడి ఏవో సైగలు చేస్తూ మారుతితో మాట్లాడేవారు. వాటి అర్థం బాబాకి మారుతికే తెలియాలి. సాయిబాబా శిరిడీ వచ్చిన కొత్తలో దేవీదాసు, జానకీదాసు మొదలగు సాధువులు ఇక్కడుండేవారు. బాబా అప్పుడప్పుడు ఈ ఆలయంలోనికి వెళ్ళి వారితో గడిపేవారు. ఈ మందిరాన్ని బాబాయే తనకొచ్చిన దక్షిణలతో తాత్యా ద్వారా బాగుచేయించారు. కొన్ని సంవత్సరాలక్రితం సంస్థానంవారు పాత మందిర స్థానంలో కొత్త మందిరం నిర్మించి నూతన హనుమంతుని విగ్రహం ప్రతిష్ఠించారు. భక్తులు ఈ ఆలయాన్ని దర్శించి, హనుమంతుడికి జిల్లేడు ఆకుల మాలవేసి, ఇక్కడి దీపాలలో నూనెవేసి, కొబ్బరికాయ కొట్టి నమస్కరించి పూజలు చేస్తుంటారు. మందిరం ముందరున్న రావి వేప చెట్ల మొదట్లో నాగదేవత, శివలింగం, నంది విగ్రహం ఉంటాయి.

**గణపతి, శని, మహాదేవ మందిరాలు :** ఈ మూడు మందిరాలు కొత్తగా నిర్మించిన ఓపెన్ ఎయిర్ థియేటర్ వెనుకగా ఉంటాయి. ఇవి సాయిబాబా శిరిడీ రాకముందు నుంచీ ఉన్న చిన్న పురాతన మందిరాలు. ఆనాడు శిధిలావస్థలోనున్న వీటిని బాబా స్వయంగా బాగుచేయించారు. బాబాగారి మహాసమాధికి కొన్ని రోజుల ముందు ఒక పులి ఆయన సన్నిధిలో మరణించి సద్గతి పొందిన వృత్తాంతము సాయి సచ్చరిత్రలో చెప్పబడింది. ఆ పులి సమాధి ఇక్కడి మహాదేవ మందిరానికి ఎదురుగా నంది విగ్రహం వెనుక ఉంది. 1999వ సం॥లో సంస్థాన్‌వారు ఈ మందిరాల్ని ఎంతో అందంగా పునర్నిర్మించారు. ఈ ఆలయంలో అర్చకులుండరు. మనమే స్వయంగా పూజించుకోవచ్చు.

ఈ మందిరాలకు ఎడమ ప్రక్కనుండే గదిలో పూజాసామాగ్రి, శని దేవతకు అభిషేకం చేయడానికి తైలం వగైరాలు లభిస్తాయి.

**మహాలక్ష్మీ మందిరము :** ఈ మందిరం పింపిల్వాడి రోడ్డులో మహారాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థవారి పిల్‌గ్రిమ్స్ ఇన్ భవనం ప్రక్కనే ఉంది. ఇది కూడా బాబా కాలానికి ముందునుంచీ ఉంది. సాయి భిక్షకు వెళ్ళేటప్పుడు ఒక్కోసారి ఈ ఆలయాన్ని దర్శించేవారు. ఈ ఆలయాన్ని కూడా ఈ మధ్యన పనర్నిర్మించారు.

**విఠల్ మందిరము :** విఠల్ మందిరం కూడా పురాతనమైనదే. ఇది గురుస్థాన్‌కి దక్షిణంవైపు రోడ్డులో సేవాధామ్ భవనానికి వెళ్ళే వీధిలో ఎడమవైపున ఉంది. సాయి ఈ మందిరాన్ని అప్పుడప్పుడు దర్శించేవారు.


**కానిఫ్‌నాథ్ దేవాలయము :** విఠల్ మందిరం నుంచి కొంచెం పైకి వెళ్తే ప్రాచీనమైన కానిఫ్‌నాథ్ దేవాలయం ఉంది. ఈయన నవనాథులలో ఒకరు. సాయిబాబా కూడా దీనిని దర్శించేవారు.

**జైన మందిరాలు :** శిరిడీలో రెండు జైన మందిరాలున్నాయి. మొదటిది నగర్ – మన్మాడ్ రోడ్డుమీద సాయి ఇంటర్నేషనల్ హోటల్ ప్రక్కగా ఉంది. దీనిని చలువరాతితో నిర్మించారు. లోహం వలన ధ్యానంలో ఏకాగ్రతకు భంగకరమని భావించి ఈ మందిర నిర్మాణంలో ఇనుము వినియోగించలేదు. కనీసం ఒక్క ఇనుప మేకు కూడా వాడకపోవడం ఈ మందిరంలోని విశేషం.

రెండవది శిరిడీ మునిసిపల్ కార్యాలయాన్ని ఆనుకునివున్న రోడ్డుమీద ఉన్న మరొక జైన మందిరం పేరు శీష్ మహల్. దీని లోపలి గోడలు, సీలింగు మొత్తం అంతా మొజాయిక్ టైల్స్, అద్దాలు తాపడం చేసి ఎంతో అందంగా బిగించి ప్రత్యేకతతో నిర్మించారు. అందుకే దీనికా పేరు. సౌజన్యం : **శిరిడీ గైడ్**

# కాలాతీతుడు సద్గురు సాయినాథుడు

ఈ యుగపు ఆధ్యాత్మిక తత్వవేత్తలలో తలమానిక మనదగిన ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్‌గారు సత్సంగాల్లో, సాయి స్మరణతో కూడిన భావపారవశ్యంలో తరచు అనే మాట "సాయి నోటినుండి వెలువడ్డ ప్రతి మాట సత్యం. యథాలాపంగా వచ్చే పదం ఏ ఒక్కటీ ఉండదు." సాయి సంప్రదాయంలో అనితర సాధ్యమైన అధికారాన్ని సముపార్జించిన శ్రీ మాస్టర్‌గారి పై మాటల్లోని సత్యం పూర్తిగా అర్థం కావడానికి, చరిత్రలోని కొన్ని అంశాలను నిశితంగా పరిశీలిద్దాము. అలా యోచించకపోతే సాయి చరిత్రలోని కొన్ని సంఘటనలు నమ్మశక్యం కానివిగా కన్పడతాయి. ఉదాహరణకు శ్యామా సాయిని, ''ద్వారకలో 50 కోట్ల మంది యాదవులుండేవారని, యుద్ధంలో రామునికి సహాయంగా కోట్లమంది వానరులు చేరారని వ్రాసింది నిజమేనా" అని అడగ్గా, శ్రీ సాయి "నిజమే, రాముడు, కృష్ణుడు అవతరించినది కూడా నిజమే'' అని అన్నారు. శ్యామా, "అదంతా మీరు చూచినట్లు చెబుతున్నారే" అని




అనగా, సాయి "నీకు నాకు ఎన్నో జన్మలు గడిచాయి, నాకన్నీ గుర్తున్నాయి, నీకు లేవు, నేనిపుడు ఎలా ఉన్నానో అప్పుడు కూడ అలానే ఉన్నాను" అన్నారు. ఆ కారణంగా ఇప్పుడు మనం చూస్తున్న సాయిరూపం అంటే ఈ ఫకీరు రూపం, ఆ యుగాలలో కూడా ఉన్నదన్న మాట. అంటే ఈ ఫకీరు రూపం సత్యసనాతనమై, సృష్టిపొడుగునా దర్శనమిస్తూ, భక్తులను పూర్ణత్వం వైపుకు నడిపిస్తుందని తోస్తుంది. మహారాష్ట్ర దేశంలో అత్యధిక ప్రజాదరణ పొందిన భావార్థ రామాయణం, ఏకనాథ భాగవతముల గ్రంథకర్త ఏకనాథుడు, తన సేవలతో గురువైన జనార్ధనస్వామిని మెప్పించాడు. దత్తోపాసకుడైన జనార్ధనస్వామి, శిష్యుని భక్తికి సంప్రీతుడై, దత్తాత్రేయుని దర్శనం ఇప్పించాలనుకుంటాడు. శిష్యుడ్ని అడవిలోకి తీసుకెళ్ళి, ఒక నిర్జనమైన ప్రదేశములో కుక్క ప్రక్కన ఉన్న ఫకీరును చూపి, వారే దత్తాత్రేయుడని చెప్పి, ఆ స్వామి ఉచ్ఛిష్టాన్ని తినిపిస్తాడు.

ఆ ఫకీరు రూపంలో గురు శిష్యులను అనుగ్రహించినది ఈ విశ్వగురుతత్త్వమే కదా. ఆ గురుతత్త్వపు సనాతన రూపమే ఫకీరు అయితే, సాంకేతిక, తార్కిక రూపం దత్తాత్రేయుడు. అంతే కాదు పూర్ణ దత్తావతారులైన శ్రీ అక్కల్‌కోట మహరాజ్ 'కనోజ్' అను భక్తుడిని, ఊరి పొలిమేరల్లోకి తీసుకెళ్ళి, అక్కడ కన్పించే ఫకీరుకు, కుక్కకు నైవేద్యం పెట్టి మిగిలిన ఉచ్ఛిష్టాన్ని తినమని ఆజ్ఞాపించారు. ఇలా ఫకీరు, కుక్క దర్శనమిచ్చిన అన్ని సందర్భాలను పరిశీలిస్తే, ఆ దర్శనం వెనుక ఈ విశ్వగురుతత్వమే కనిపిస్తుంది. ఈ సంఘటనలకు ఎంతో ముందు అక్బరు చక్రవర్తిని, తాను ఇప్పటి రూపం(ఫకీరు)లో అనుగ్రహించానని సాయి స్పష్టంగా చెప్పినట్లు చరిత్రలో చదివాము. దానికి బుజువొక్కటే హిందూ ముస్లిమ్ సాంప్రదాయాలను తారాస్థాయిలో సమ్మేళనం చేసి, మత సామరస్యాన్ని చాటి చెప్పిన ఏకైక చక్రవర్తి చరిత్రలో అక్బరు మాత్రమే. సాయి ఆశీర్వచనం, అనుగ్రహం లేకుంటే మతమౌఢ్యంతో తల్లడిల్లుతున్న నాటి సమాజపు ఆగ్రహానికి, అక్బరు చక్రవర్తి సైతం నిలిచి ఉండేవారా? ఇన్ని కాలాల్లో చారిత్రక ఆధారాలతో కన్పించిన ఫకీరు, రామాయణ భారత కాలాల్లో లేరని ఎలా అనుకోగలం? అందుకే మాస్టరుగారు అంత అధికార పూర్వకంగా అన్నారు. శ్రీ సాయి నోటినుండి యథాలాపంగా వచ్చినట్లుండే ప్రతి మాట పరమ సత్యమని. శ్రీ సాయిఫకీరు మూడు రోజులు సమాధిస్థితికి, గదాధరుని నిర్యాణానికి సంబంధమున్నట్లు శ్రీ సాయియే చెప్పారని చరిత్రలో ఉంది.

ఈ ఆధారాలతో, మనం విశ్వగురుతత్త్వంగా చెప్పుకునే శక్తి యొక్క సాంకేతిక రూపం దత్తాత్రేయుడని, సనాతన రూపం ఫకీరు అని స్పష్టమవుతున్నది. అదే ఈనాడు శ్రీసాయిరూపంతో, శ్రీసాయినామంతో మన మధ్యకు వచ్చిందని, సాయితత్త్వమే గాక, సాయిరూపం కూడా ఎంతో సనాతనమని పై ఆధారాలు తెల్పుతున్నాయి.

సౌజన్యం : **సద్గురు జ్యోతి** రచన : **మంగళగిరి రాధాకృష్ణ,** గూడూరు.

# సాధనా సోపానాలు

సాయినాథ ప్రభోదామృతం పుస్తకం జాగ్రత్తగా చదివితే యోచనను ఎలా పటిష్టం చేసుకోవాలో తెలుస్తుంది. ఇది జగత్తు అన్నభావం పోయి క్రమంగా అన్నిరూపాల్లో ఉన్న ఒక్క సత్యంమీద మనస్సు నిలవటం క్రమంగా కుదురుతుంది. ఓరిమి, నిష్ఠ అనే దక్షిణ సమర్పిస్తూ ప్రాకృతికమైన అవసరాలను నిగ్రహించకుండా మనస్సు పారాయణలోనో, భావపూర్వకమైన నామజపం, పూజ, నామలేఖనాలలోనూ, కర్తవ్య నిర్వహణలోను తెరిపి లేకుండా నిమగ్నమై, మిగిలిన సమయాన్ని సద్గ్రంథ పఠన, వాటిలోని భావాన్ని మననం చేస్తూ వాటిలో చెప్పిన రీతిన ప్రపంచాన్ని మనం దర్శించేలా ప్రయత్నించటం మన కర్తవ్యం. తద్వారా క్రమేపీ యోచన, తదనుగుణమైన ఆచరణ స్థిరమవ్వటం ప్రారంభమవుతుంది.




ఆసనాలు, సాయిలీలాస్మరణతోపాటు సాయిరూపాన్ని మనసాదర్శిస్తూ వారి సన్నిధిని భావన చేస్తుంటే చాలు. అవసరమైనవన్నీ అవే సమకూరుతాయి. మన యత్నం సడలింపు చేయకూడదు. మనలో పరిణతి రాలేదని అతిగా ఆరాటపడటం కూడ ధ్యానంలో అంతరాయమే. పరిణతి కోసం తపన కృషియొక్క తీవ్రత, సమర్ధతలో మాత్రమే ప్రకటమవ్వాలి. "నీవేది చేసినా క్షుణ్ణంగా చేయి". తద్వారా ఎప్పుడు, ఏది మనకవసరమని తలిస్తే అప్పుడు తప్పక సాయి ప్రసాదిస్తారు. ఆ నమ్మిక చాలు. కలిగిన స్థితికి కృతజ్ఞతాభావంతో మిగిలిన సమయాలను నింపుకోవాలి. అసలైన స్థితి మన నిజతత్వం. కాని దాన్ని విస్మరింపజేసేవి మన భావాలలోని అపరిపక్వత. యోచనద్వారా భావాలు మారుతాయి. కుటుంబమున్నది కనుక ఉద్యోగానికి అంటిపెట్టుకోవడం లోపంకాదు. నిరంతరం సాధనలో ఉండగల్గడమెంతో యత్నంతోగాని కుదరదు. అంతవరకు ఉద్యోగం లేకుండా వుంటే మనస్సులో వ్యర్థమైన యోచనలూ, చింతలూ ఎక్కువై ఈ కొద్దిసాధనకూడా కష్టమవుతుంది. అందుకే సాయి అదే పని చేస్తున్నారు. ఎక్కువసేపు సాధన చేయగలస్థితి కల్గేదాకా అది అవసరం. అది కల్గినకొద్దీ పరిస్థితులను ఆ సాధనే మార్చుకొంటూ అవకాశాన్ని పెంచుతుంది. అది సాయి అదృశ్య అభయహస్తం.

మీ కుటంబ సమస్యలన్నింటినీ బాబాకు నివేదించి నిశ్చలంగా బాబాను స్మరిస్తూ, ఎటునుండీ ఏ అవకాశమొస్తే దానిని బాబా పిలుపుగా స్వీకరించండి. మీకు తోచిన యత్నం మీరు చేస్తుండండి. తనను నమ్మినవారికి అన్నవస్త్రాలు లోటుండదని సాయి ప్రతిజ్ఞ. ఎంత కలవారైనా అనుభవించేది, కోరేది వీటినే. ఇక తక్కిన బాధ్యతలు కూడా అంటే బిడ్డలవి ఆయనే చూడగలరు. కాని మీ యత్నం కావాలి. ఫలితం బాగున్నా పొంగక, బాగుండకుంటే కృంగక, చేయడం ధర్మం కనుక దానిని బాబా ఆజ్ఞగా భావించి యత్నించడమే. యత్నంతోటే అవుతాయని కాదు. యత్నించవలసిన మన ఖర్మను నివారించుకొనుటకే. యత్నఫలితాలు వారి వారి బిడ్డల ప్రారబ్ధాలమీద కూడా ఆధారపడుతాయని గుర్తించాలి. అనుకోకుండా మీ గర్భాన పుట్టినంత మాత్రాన సృష్టి అంతటికీ ఏ ధర్మాలున్నాయో అవి వారికి ఉంటాయికదా! అది మరచి అతివ్యామోహంలో వారి ప్రారబ్ధం ఎలా ఉన్నా, మన కోరిక నెరవేరాలంటే ఎలా? అది రామ, కృష్ణాదులకే చెల్లదు. కనుక ఏ వత్తిడైనా జగత్తులో ఇతరులకొస్తే ఎలానో, మనవారికొచ్చినా అలానేనని మీరు గుర్తుంచుకొనే సాయిని సేవించుకోవాలి. వారి బాధలు పూర్తిగా నివారణ కావాలంటే వారు బాబాను అంతగా ధ్యానించాలి గదా! వారి బదులు మనం చేసేది కొంతవరకే కనుక ఆశ, భయాలు వద్దు. ఏమీ యోచించకుండా ఏది ఎవరికి జరుగుతున్నా అది సృష్టిలో ఎవరికో వారి ప్రారబ్ధానుసారం జరుగుతుందని తలచి మన సాధనను కొనసాగించాలి. లేకుంటే దైవంమీదకంటే వీరిమీదే ప్రీతైతే ఎలాగ? వారూ సాధనచేసి దైవ స్వరూపులయ్యేదాకా వారి బాధలు పూర్తిగా ఎలా నివారణ కాగలవు? మన బిడ్డగా వచ్చింది గనుక పంట రేపే రావాలంటే రాదుకదా! మనకు ఈ లంపటంలో సాధన కుంటుపడితే జన్మలు తప్పవు. జన్మలున్నంతవరకు ఈ మమకారాలుంటాయి. ఇంకెప్పుడు మనం విముక్తికి సంపూర్ణంగా యత్నం చేసేది? అందుకే రామకృష్ణ పరమహంస అంటారు – నా సమస్యలన్నీ తీరాక నేను హృదయపూర్వకంగా సాధన చేస్తాననడం సముద్రములో అలలు ఆగాక స్నానం చేస్తాను అన్నట్లుంటుంది అని. అది మాయ ఆడే ఆట. సృష్టిలో సర్వజీవులూ సమానమేననీ, వాటి కర్మ సాధనలే వాటినుద్ధరించాలనీ గుర్తించి ధర్మాన్ని నిర్లిప్తంగా చేస్తుండనిదే ఆయన దయను పొందేదెలా? నిజానికి భగవంతుడొక్కడే మనవాడు. ఆత్మగా సదా మనతో ఉంటాడు. తక్కిన వారంతా అప్పులు రాబట్టుకోవటానికి జన్మ జన్మకీ క్రొత్తవారొచ్చి పోతుంటారు. ఇది దృఢంగా గుర్తిస్తే గాని సాధన చేయలేము. ఈ వ్యామోహాలు వీడకుంటే బాబా – ఎలా అయ్యేవారు? మన సంగతీ అంతే. ఎవరి సంగతి వాళ్ళది. ఈ విషయాలు సదా జ్ఞప్తియందుంచుకోండి. బాబా దయ చూపగలడు. సబూరి, నిష్ఠ కావాలి గదా?" అంటారు పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టారుగారు.

సౌజన్యం : **నాకు తెలిసిన మాస్టారు**

రచన : **శ్రీ పెసల సుబ్బరామయ్య**




## ఉత్తమ పురుషుడు

స్త్రీతో పాటు పురుషుడు ఎలా ఉండాలో కూడా ధర్మ శాస్త్రం చెప్పింది.

### కామందక నీతి శాస్త్రంలో పురుషుడు గురించి

కార్యేషు యోగీ, కరణేషు దక్షః రూపేచ కృష్ణః క్షమయా తు రామః
భోజ్యేషు తృప్తః సుఖదుఃఖ మిత్రం షట్కర్మ యుక్తః ఖలు ధర్మనాథః

**కార్యేషు యోగీ :** పనులు చెయ్యడంలో ఒక యోగి వలె, ప్రతిఫలాన్ని ఆశించకుండా చెయ్యాలి.

**కరణేషు దక్షః** : కుటుంబాన్ని నడపడంలో, కార్యాలను నిర్వహించడంలో నేర్పుతో, సంయమనంతో వ్యవహరించాలి, సమర్థుడై ఉండాలి.

**రూపేచ కృష్ణః** : (ఎనిమిది పెళ్ళిళ్ళు చేసుకోమని కాదు) ఎల్లప్పుడూ ఉత్సాహంగా, సంతోషంగా ఉండాలి.

**క్షమయా తు రామః** : ఓర్పులో రామునిలాగా ఉండాలి. పితృవాక్య పరిపాలకుడైన రాముడు వలె క్షమించే గుణం కలిగి ఉండాలి.

**భోజ్యేషు తృప్తః :** భార్య/తల్లి వండినదాన్ని సంతృప్తిగా (వంకలు పెట్టకుండా) భుజించాలి.

**సుఖదుఃఖ మిత్రం :** సుఖదుఃఖాలలో కుటుంబానికి మిత్రుని వలె అండగా ఉండాలి. మంచి చెడ్డలలో పాలు పంచుకోవాలి.

ఈ షట్కర్మలు – ఈ ఆరు పనులు సక్రమంగా చేసే పురుషుడు ఉత్తమ పురుషునిగా, ధర్మనాథునిగా కొనియాడబడతాడు.

## ముక్కోటి/ వైకుంఠ ఏకాదశి

మానవులకు ఒక సంవత్సరం అంటే దేవతలకు ఒక రోజు అని అర్థం... అందులో పగలు అంటే ఉత్తరాయణం... రాత్రి అంటే దక్షిణాయనం... అయితే శ్రీ మహావిష్ణువు నిద్రకు ఉపక్రమించే ఏకాదశిని శయనైక ఏకాదశి లేదా తొలి ఏకాదశి (ఆషాఢ శుక్ల ఏకాదశి) అంటారు... ఆరోజు నిద్రకు ఉపక్రమించిన శ్రీ మహావిష్ణువు తిరిగి నిద్ర నుండి లేచే ఏకాదశిని ముక్కోటి ఏకాదశి (మార్గశిర/పుష్య శుక్ల ఏకాదశి). శ్రీ మహావిష్ణువు నిద్రలేచి ఉత్తర ద్వారం నుండి దర్శనం ఇస్తారు. ఆ సమయానికి దర్శనానికై మూడు వరుస(కోటి)లలో దేవతలు వేచి ఉంటారు. కోటి అంటే వరుస అని అర్థం. అందుకే మూడు వరుసలలో ఉన్న దేవతల గణం, ముక్కోటి దేవతలుగా, ఈ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అని అంటారు. ముక్కోటి ఏకాదశికి ఒక ప్రత్యేకత ఉంది. ఈ పండుగ చాంద్రమానం ప్రకారం మరియు సూర్యగమనం ప్రకారం వచ్చే ఏకైక పండుగ... అంటే ఈ పండుగ మకర సంక్రమణానికి (సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే సమయం- సంక్రాంతి) ముందు వచ్చే శుక్ల పక్ష ఏకాదశిని ముక్కోటి లేదా వైకుంఠ ఏకాదశి అంటారు. అయితే అధిక మాసముల వలన ఒక్కొక్క సంవత్సరం ఇది మార్గశిర మాసంలో... ఒక్కొక్క సంవత్సరం పుష్య మాసంలో వస్తుంది. మార్గశిర మాసంలో వచ్చే ఏకాదశిని వైకుంఠ ఏకాదశి అంటారు. పుష్య మాసంలో వచ్చే ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారు. ఈ సంవత్సరం మనకు రెండు కలసి ఒకేసారి వచ్చినాయి. డిసెంబరు 18వ తేదీ మార్గశిర శుద్ధ ఏకాదశి నాడు ముక్కోటి ఏకాదశి మరియు వైకుంఠ ఏకాదశిగా జరుపుకుంటున్నాము. కారణం మకర సంక్రమణకు ముందు వచ్చే శుద్ధ ఏకాదశి అదే కనుక.

## ఆది భిక్షువు

లోకంలో సహజంగా వినిపించే మాట పురుషుడే అధికుడని. కాని శంకరుని విషయంలో అది సరికాదు. శంకరుడు తన భార్య పార్వతిని నిరంతరం గౌరవిస్తూనే ఉంటాడు. పార్వతితో తనకి వివాహం కాకముందు తానే స్వయంగా మారురూపంలో ఓ బ్రహ్మచారి వేషంలో ఆమె వద్దకు వెళ్ళి, శంకరునికి తల్లిదండ్రులెవరో ఎవరికీ తెలియదనీ, బూడిద మాత్రమే ఒంటికి పూసుకుంటాడని, ఇల్లులేని కారణంగా శ్మశానంలోనే ఉంటాడనీ, నిత్యం భిక్ష కోసం తిరుగుతూ ఉంటాడనీ, భిక్షపాత్ర కూడా లేని కారణంగా పుర్రెని భిక్షపాత్రగా ధరిస్తాడనీ...ఇలా ఉన్నదున్నట్లుగా తన కాబోయే భార్యకి నిజాన్ని చెప్పిన ఒకే ఒక్క ప్రియుడు శంకరుడు. లోకంలో ప్రేమికులందరికీ ఒక తీరుగా మార్గదర్శకుడు కూడా.

తన కంటే తన భార్య పార్వతి బాగా ఆలోచించగలదని తెలిసి, తన కంటే జ్ఞానవతిగా ఆమెను గుర్తించి నిరంతరం ఆమె వద్దకు వెళ్ళి భిక్షని యాచిస్తాడు శంకరుడు. ఆయన చేతిలోని పుర్రె మన తలమీద పైభాగానికి సంకేతం, ఆమె పెట్టే అన్నం జ్ఞానానికి సంకేతం. కాబట్టి ఆయన అన్నపూర్ణ నుండి గ్రహించేది "జ్ఞాన(అన్న) భిక్ష" తప్ప మనలా అన్నం మాత్రం కాదు. అందుకే

"అన్నపూర్ణే! సదాపూర్ణే! శంకర ప్రాణవల్లభే!
జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం, భిక్షాం దేహి చ పార్వతి!"
అంటుంది శ్లోకం.

సేకరణ : **శ్రీమతి వి.ఎస్. లక్ష్మి**

# దర్శనీయ దత్తక్షేత్రం - ఎత్తిపోతల



శ్రీ దత్తాత్రేయ దేవాలయం...ఎత్తిపోతల, అతి ప్రాచీన, కార్త్యవీర్యార్జున పునఃప్రతిష్టిత దత్తక్షేత్రం.

బాహ్య ప్రపంచానికి అంతగా తెలియని అతిగొప్ప విశేషమైన మహిమగల దత్తక్షేత్రమిది.

సహజసిద్ధ ఎత్తిపోతల జలపాతంతో పాటు దిగువ భాగంలో ఉన్న వందల సంవత్సరాల నాటి దేవాలయం దత్తాత్రేయ దేవాలయం.

నాగార్జునాసాగర్ నుంచి 15 కి.మీ దూరంలో మాచర్ల మండలంలో ఉంది.

**ఎత్తిపోతల దత్తక్షేత్ర ప్రత్యేకత :** యతి-తపః-తలం (ఎత్తిపోతల) త్రివేణి సంగమ దత్తక్షేత్ర ప్రదేశం. ఇక్కడ కృష్ణానది ఉప నదులైన చంద్రవంక, అగ్నివంక మరియు సూర్యవంక నదులు ఒకదానికొకటి సంగమిస్తాయి. ఈ మూడు నదులు ఎత్తిపోతల జలపాతం వద్ద కలసి ఒకటిగా ఏర్పడి ఆ మొత్తం మధువంకగా మారి అది కృష్ణానదిలో కలవడం జరుగుతుంది. అందువలన ఎత్తిపోతల జలపాతం వద్ద సంగమేశ్వర దేవాలయాన్ని (ప్రస్తుతం జీర్ణ స్థితిలో కలదు) మనం చూడవచ్చు. మరియు ఈ మూడు వంకలు కలసి పైనుండి క్రిందకు పడేచోట గల ప్రదేశం చూచుటకు గోవు యొక్క కర్ణం (ఆవు చెవి) మాదిరిగా ఉండడమూ మరియు మూడు వంకలు కలసి (చంద్రవంక, అగ్నివంక మరియు సూర్యవంక) "మధువంక"గా శ్రీ దత్తాత్రేయుని శక్తి స్వరూపిణి అయిన మధుమతీదేవి యొక్క నేత్రముల ఎదురుగా జరుగుతుండడం వల్ల ఈ క్షేత్రాన్ని "త్రివేణి మధు గోకర్ణ"గా ఒకప్పుడు పిలిచేవారు.

ఇక్కడగల పరిసర ప్రదేశాల్లో మధుమతీ సమేత శ్రీ దత్తాత్రేయుని ఆవాసం వల్ల ఇక్కడ యతులు తపస్సు చేసుకోవటానికి అధిక ప్రాముఖ్యత ఇచ్చేవారు. ఫలితంగా "త్రివేణి మధు గోకర్ణ" కాస్తా "యతి-తపః-తలం"గా తదుపరి "ఎత్తిపోతల"గా మారింది.

ఎత్తిపోతల శ్రీ దత్తాత్రేయుడు స్వయంభూ దత్తాత్రేయుడు. కొండగుహలో ఉన్న స్వయంభూ శ్రీ దత్తాత్రేయమూర్తిని పునః ప్రతిష్టించాడు హైహయ వంశరాజైన కార్త్యవీర్యార్జునుడు. హైహయ వంశరాజైన కార్త్యవీర్యార్జునుడు ఈ క్షేత్రానికి దగ్గరలో గల మహీష్మతి నగరాన్ని (నేటి మాచర్ల) రాజధానిగా పరిపాలన సాగించేవాడు. అందువల్ల ఇక్కడే కార్త్యవీర్యార్జునుడు ముఖ్య పర్వదినాలలో తప్పనిసరిగా అనఘాష్టమి వ్రతం ఆచరించేవాడు.

ఈ క్షేత్రమహిమ తెలుసుకున్న పరుశరాముడు (కార్త్యవీర్యార్జునుడిని సంహరించినవాడు మరియు రేణుకామాత-జమదగ్నిల కుమారుడు) కార్త్యవీర్యార్జునుడి తదుపరి ఈ ఆలయాన్ని ఎంతగానో అభివృద్ధి చేసాడు.

ప్రపంచంలోని ఏకైక సింధూరలేపన శ్రీ దత్తాత్రేయుడు ఇక్కడ కనిపిస్తాడు. అలాగే ప్రపంచంలోని ఏకైక "నాగకిరీటాభారణ" (నాగుపామును కిరీటంగా ధరించిన) శ్రీ దత్తాత్రేయుడు ఏకముఖ, చతుర్భుజుడుగా కనిపిస్తాడు. విష్ణురూప, అలంకారప్రియ, చిద్విలాస మరియు నామధారి (నామమును ధరించిన) శ్రీ దత్తాత్రేయుడు కనిపిస్తాడు.

భక్తులు ఇక్కడి శ్రీ దత్తాత్రేయుడుని దర్శించుకోవడానికి వచ్చినప్పుడు కార్త్యవీర్యార్జున విరచిత దత్తస్తోత్రాలను చదివితే శ్రీ దత్తస్వామి మిక్కిలి ప్రీతి చెందుతాడట. అలాగే కష్టాలలో ఉన్నవారు వారి కష్టాలు తీరిన తరువాత ఇక్కడి "జెండా ప్రాంగణం"లో జెండాలను కడతారు.

మధుమతీ దేవి శ్రీ దత్తాత్రేయుని శక్తి స్వరూపిణి. మధుమతి అనగా "తేనెవంటి హృదయం" గలది అని అర్థం. మధుమతీ దేవి కూడా స్వయంభూ గానే ఉద్భవించారు.

**దత్త శిల :**

"దత్త శిల" ఎత్తిపోతల ప్రధాన ద్వారం నుండి దత్తాత్రేయ దేవాలయానికి వెళ్ళే మెట్ల మార్గంలో పెద్ద పుట్టకు సమీపంలో కుడివైపున ఉంటుంది. శ్రీ దత్తాత్రేయుడు ఈ రాయిమీద కూర్చుని విశ్రాంతి తీసుకునేవారని అనేక మంది మహర్షులు చేప్పేవారు.

ఒక్కోసారి ఈ శిల మీదే శ్రీ దత్తాత్రేయుడు కల్లుత్రాగువాని వలె కూర్చుని కల్లు తాగుతూ కనిపిస్తాడట. నడిరాత్రిలో ఈ దత్త శిలకు శిరస్సును ఆనించి శ్రీ దత్తాత్రేయుడిని ధ్యానించి, ఈ శిలకు దరిదాపుల్లోనే నిద్రిస్తే వారికి తప్పనిసరిగా దత్త దర్శనం కలుగుతుంది. జై గురుదత్త.

<u>రూటు :</u> గుంటూరు జిల్లాలో చారిత్రాత్మక ప్రదేశమయిన మాచెర్ల పట్టణము నుండి నాగార్జున సాగర్ వెళ్ళే రోడ్డు మార్గంలో 16 కిలోమీటర్ల దూరంలో శ్రీ మధుమతీ సమేత శ్రీ దత్తాత్రేయ స్వామివారి ఆలయం కలదు.

**(డిసెంబరు 22వ తేదీ శనివారము శ్రీ దత్తాత్రేయ జయంతి సందర్భముగా సమర్పణ)**

సేకరణ : **శ్రీమతి కె. శ్రావణి**, గుంటూరు

# సాయి ఇవ్వదలచింది

"నేనివ్వదలచింది నా భక్తుడడిగే వరకు, నా భక్తుడడిగింది ఇస్తుంటానని" సాయి వాగ్దానం చేసారు. అయితే ఆయన మనకివ్వదలచింది ఏది? అది తప్పకుండా విశిష్టమైనదై ఉండాలి. దాన్ని మనమెందుకు ఆయనను అడగలేకపోతున్నాము? కొంచెం పరిశీలిద్దాము.

ఆయన మనకు ప్రసాదించదలచింది ఆయన స్థితియే. పూర్ణ తృప్తి శాంతులతో నిండిన దుఃఖ స్పర్శయే లేని ఆనంద స్థితియే వారి నిజస్థితి. అయితే ఈ జగత్తు, అందులోని జీవులే సత్యమని నమ్మే మనకు విషయ సుఖానుభవం ద్వారా తృప్తి, శాంతి లభిస్తాయన్న అపోహ బలంగా నాటుకొని ఉంటుంది. అదే నిజమైతే ధనము, కీర్తి, హోదాలు అపారంగా ఉన్నవారికి దుఃఖము, అశాంతి, అసంతృప్తి ఉండకూడదు కదా! కాని వాస్తవము అందుకు విరుద్ధంగా ఉంది. అందుకనే సుఖదుఃఖాల యదార్ధ స్వరూపం తెలిస్తేనేగాని ఈ చిక్కుముడి వీడదు. ఈ లోపల సాయి మన కోరికలు ఎన్ని తీర్చినా, తీరవలసినవి ఇంకా ఉండి, అవి తీరలేదన్న దుఃఖము మిగిలే ఉంటుంది.



ఈనాటి మన సుఖదుఃఖాలు ఒకనాటి మన పుణ్య పాపకర్మల ఫలాలేనని, "చెన్నబసప్ప, వీరభద్రప్పల" లీల ద్వారా సాయి స్పష్టం చేసారు. అంతేకాదు ఋణము, శత్రుత్వము, హత్య వీటికి పరిహారం చెల్లించే తీరాలని చెప్పారు. ఆ కారణంగా త్రికరణాలతో మనం చేసే పుణ్య పాప కర్మల ఫలాలు, జీవితానుభవాల ద్వారా సుఖదుఃఖాల రూపంలో మనకనుభవమవుతాయి. జనన మరణాలలాగా, అనివార్యంగా ప్రాప్తించే వీటిని గురించి దుఃఖించడంగాని సంతోషించడంగాని వ్యర్థమని కొంచెము యోచిస్తే తెలుస్తుంది. మనం చూస్తున్న సినిమా అంతా ముందుగా ఫిలిమ్‌లో నిక్షిప్తమై ఉన్నట్లుగానే, జీవితానుభవాలన్నీ విశ్వచైతన్యంలో నిక్షిప్తమై ఉండి, కాలగతిలో మనకెదురవుతుంటాయి. ఇవి త్రికాలజ్ఞులైన సాయికి ముందుగానే తెలుస్తాయి. అజ్ఞులైన మనకు తెలియవు. ఈ విషయాన్నే ద్వారకామాయి గోడపై ఉన్న "బల్లి కూసిన లీల" ద్వారా సాయి స్పష్టం చేసారు. ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారు కూడ మనము ఒకప్పుడు బ్యాంకులో దాచుకున్న డబ్బు, తిరిగి మనకు లభించినపుడు పొంగిపోవలసిన కారణమేమున్నది. మనము ఒకప్పుడు బ్యాంకులో అప్పు తీసుకొని ఖర్చు పెట్టుకున్నాక, అప్పు తీర్చవలసి వచ్చినప్పుడు కృంగిపోవలసిన అగత్యమేమున్నది. జీవితంలో అనివార్యమైన కష్టసుఖాలు ఇట్టివేనని దృఢముగా గుర్తుంచుకొని, సమభావంతో సాధన కొనసాగించటమొక్కటే శాశ్వతమైన దుఃఖ నివృత్తికి మార్గమంటూ ఈ భావాన్నే దృఢపరచారు.

మనసును "కల్లు త్రాగి, నిప్పు తొక్కిన కోతితో" పోల్చారు. మనకే లొంగి ఉండవలసిన మనస్సుకు మనం లొంగిపోయినట్లైతే, ఆత్మవినాశాన్ని కొనితెచ్చుకుంటాము. "ఒక బ్రాహ్మణుడు భుక్తాయాసంతో అడవి మార్గం గుండా పోతున్నాడు. కొంత సేపటికి అలసి, ప్రక్కన ఉన్న చెట్టునీడన కూలబడ్డాడు. మంచముంటే కొంచెం సేపు విశ్రాంతి తీసుకోవచ్చు గదా అనుకోగానే ఎదురుగా మంచము, పరుపు ప్రత్యక్షమయ్యాయి. అతడాశ్చర్యపడ్డాడు. తానున్నది కల్పవృక్షం నీడనని అతనికి తెలియదు కదా! హాయిగా మంచం మీద పడుకొని, నొప్పులు తగ్గేలాగా ఎవరైనా కాళ్ళు పడితే బాగుండునని తలచాడు. వెంటనే అప్సరసల్లాంటి స్త్రీలు ప్రత్యక్షమై పాదసేవనం చేయసాగారు. అతడికెంతో ఆనందమయింది. నిద్రముంచుకు రాసాగింది. ఇంతలో తాను నిద్రలోకి జారుకోగానే ఏ పులియైనా వచ్చి మింగితేనో అన్న సందేహం మనసులో మెదిలింది. వెంటనే పులి ప్రత్యక్షమై అతడిని మింగేసింది." ఇదీ కథ. ఇలా ఉంటాయి మనసు చేసే తిక్క సంకల్పాలు. అందుకే మనసును నమ్ముకుంటే మనగతి అధోగతే. మరి మనసును నిగ్రహించే మార్గమే లేదా?

ఉంది. శ్రీ సాయిలీలామృత పారాయణతో త్రికరణ శుద్ధిగా సాయిని సేవించటమొక్కటే అందుకు సూటియైన మార్గం. అప్పుడే జగత్తు సాక్షాత్తు సాయిరూపంగా దర్శనమిస్తుంది. మనసు ఏకాగ్రమై శక్తిని పొందుతుంది. సాయికి మన జన్మాంతర సంస్కారాలతో పాటు శక్తి సామర్థ్యాలు కూడా ఎరుకయే. అందుకే మనమున్న స్థాయినుండే సాధనా సోపానాలను నిర్మించి తరింపచేస్తారు. అయితే కొన్ని కష్టాలు అల్పజ్ఞులు, అల్పాయుష్కులమైన మనలను సాధనా మార్గంలో నిలువనియ్యవు. మన అర్హతతో నిమిత్తం లేకుండా, తన పుణ్యం అడ్డంవేసి, ఆ కష్టాలను సాయి తొలగిస్తారు. "ఒడిలో బిడ్డను పెట్టుకొని కొలిమి వేస్తున్న కంసాలి వాని భార్య" లీల ఇందుకు సాక్ష్యం. బిడ్డ నిప్పుల్లో పడకుండా కాపాడేందుకు సాయి తన చేతినే నిప్పుల్లో పెట్టారు. ఇలా కష్టాలు తొలగడంతో మనకు వారిపై అనన్యమైన భక్తి, విశ్వాసాలు స్థిరపడతాయి. సర్వజ్ఞుడు, సకలజీవ స్వరూపుడు, సర్వవ్యాపి, తల్లి, తండ్రి, గురువు, సర్వమూ సాయియే అంటూ సహస్రనామాలతో వారిని పూజిస్తాము. సర్వజ్ఞుడైన సాయి మనము అడిగినవన్నీకాక మనకు శ్రేయస్కరమైన వాటినే ప్రసాదిస్తారన్న వివేకం క్రమేపి మనలో మేల్కొంటుంది. జ్వరంతో ఉన్న బిడ్డ అన్నమడిగినప్పుడు పెట్టని తల్లికి, ఆ బిడ్డపై ప్రేమ లేదనగలమా? అంతటితో జీవితానుభవాలన్నిటిని సాయి ప్రసాదాలుగా గుర్తించగలుగుతాము. ఇక దుఃఖమెక్కడిది? ఇదే సాయి మనకు ప్రసాదించదలచిన యోగులు స్థితి. అయితే ఈ స్థితిని అందుకోవడం అంత సులభమాయని చదువరుల మనస్సు శంకించవచ్చు. శ్రద్ధ, పట్టుదల, గురుభక్తిగల సాత్వికులకిది ఎంత సులభమో, రజోగుణ తమోగుణ ప్రధానులైన అసురీసంపద కలవారికి అంత కష్టం. అందుకే శాస్త్రమంటుంది, "నయనాత్మా బలహీనేన లభ్యః" (బలహీనులకు ఆత్మజ్ఞానము లభ్యమవదు) అని.

# సాయి చూపిన సాధనామార్గం

పూజ్యశ్రీ ఆచార్య ఎక్కిరాల భరద్వాజగారు 1963 ఫిబ్రవరి 8వ తేదీ మొట్టమొదటిసారిగా శిరిడీ వెళ్ళేరు. ఫిబ్రవరి 9వ తేదీ సాయిసమాధి మందిరములో ఒక అద్భుతమైన అనుభవం వారికి (విశ్వచైతన్యానుభూతి) కలిగింది. అంతటి అనుభవం పొందిన శ్రీభరద్వాజగారు, సాయి నీవు సమాధి అయిన తరువాత కూడ ఇంతటి అద్భుతమైన అనుభవాన్ని ప్రసాదించావు. నీవు సజీవంగా ఉండి ఉంటే ఇంకెంత అద్భుతంగా ఉండేదో, అయినా సర్వత్రా వ్యాపించిన చైతన్య స్వరూపుడవయిన నీవు నీ అమోఘమైన సందేశాన్ని, అనుగ్రహాన్ని నీ స్వరూపులైన వారిని దర్శించినప్పుడు వారిద్వారా ప్రసాదించమని అడగటం, తద్వారా మాష్టారుగారు అనేక మంది సాయిస్వరూపులైన దత్తావతారులను, అవధూతలను, మహాత్ములను దర్శించటంతోపాటు సాయి భక్తులందరికీ ఒక అద్భుతమైన సాయి మార్గాన్ని ప్రసాదించారు. దానిలో భాగంగా మాష్టారుగారు తన సాధన ఏలా కొనసాగించింది ఒకసారి స్వయంగా వివరించారు.



"ఒకసారి శ్రీ మాష్టరుగారు శిరిడీ వెళ్ళి సాయిని దర్శించి అక్కడనుండి మహాత్ములను దర్శించడానికి వెళ్ళే ఉద్దేశ్యంతో జీతం అందిన వెంటనే సొమ్ము అంతా తీసుకొని శిరిడీ చేరారు. బాబాను దర్శించిన క్షణంలో 'నిలువు దోపిడి' యిచ్చేయాలని వారి వద్ద ఉన్న పైకాన్ని అంతా తీసి బాబా హుండీలో వేయాలని మనస్సులో సంకల్పం కలిగి, జేబులో ఉన్న కరెన్సీ నోట్లన్నీ మడతలు వేసి హుండీలో వేశారు. అలా వేయడానికి సుమారు అయిదు నిమిషాలు పట్టింది. ఉదయం అలా సొమ్ము అంతా వేసి ద్వారకామాయిలో కూర్చుని సాయినామం మననం చేసుకుంటూ గడిపారు. మధ్యాహ్నం భోజన సమయానికి ఆకలివేసింది. భోజనం టిక్కెట్టుకు రెండు రూపాయలు కూడా లేవు. అందుచేత దగ్గరలో ఉన్న మద్రాసు భోజనం హోటలుకు పోయి వారి వివరాలు అన్నీ తెలిపి "నావద్ద డబ్బు అయిపోయింది. తిరిగి యింటికి చేరటానికి, మిగతా ఖర్చులకూ వంద రూపాయలు ఇవ్వండి ఇంటికి చేరగానే ఎమ్.ఓ ద్వారా తిరిగి పంపిస్తానని" చెప్పారు. ఆ యజమాని దగ్గరలో ఉన్న శ్రీ శివనేశన్ స్వామివద్దకు తీసుకువెళ్ళి శ్రీ మాష్టరుగారు చెప్పిన విషయాలన్నీ వారికి చెప్పి "డబ్బు యిమ్మంటారా?"అని ఆ స్వామిని అడిగాడు. ఆ స్వామి భరద్వాజగారి వైపు తిరిగి "నీవు కొద్దిరోజులు శిరిడీలో ఉండు. కాఫీ, టిఫిన్ వారి హోటల్‌లో తీసుకో. భోజనానికి నేను ఏర్పాట్లు చేస్తాను" అన్నారు. ఆ యజమానితో "నేను చెప్పేవరకూ డబ్బు ఇవ్వద్దు. కాఫీ, టిఫిన్ ఎంతకావలసినా యివ్వు. ఆ డబ్బు నేను యిస్తాను" అని చెప్పి పంపారు.

ఆ హోటల్ యజమాని వెళ్ళగానే 'సాయి ప్రసాద్' నుంచి భోజనం టికెట్ తెప్పించి శ్రీ మాష్టరుగారికి యిచ్చి భోజనం చేసి తనవద్దకు రమ్మని చెప్పారు. శ్రీ మాష్టరుగారు భోజనం చేసి వారిని దర్శించారు. వారు మాష్టారు వద్ద డబ్బు లేకపోవటానికి కారణం అడిగారు. ఆయన తీసుకొచ్చిన డబ్బు అయిపోయింది అని చెప్పారు. "సొమ్ము అంతా హుండీలో వేశావు కాబట్టి అయిపోయింది. అవునుకదూ? నీవు హుండీలో డబ్బు మడతలు వేసి వేయటం నేను గమనించాను. విద్యావంతుడివి, నీవు కూడా యిలా ఎందుకు చేశావు? నీవు హుండీలో వేసిన సొమ్ము ఎలా వినియోగం అవుతుంది?" అని అడిగారు. "శివనేశన్‌గారు! శిరిడీ దర్శించవచ్చిన భక్తులకు కావలసిన సౌకర్యాలకు, వసతి గృహాల నిర్మాణానికి వినియోగ పడటం బాబా భక్తులకు సేవచేయటమేకదా?" అన్నారు మాష్టరుగారు. "ఇంతకంటే ఉత్తమ విధంగా సేవచేయటానికి మార్గం లేదా?" అని ప్రశ్నించారు శివనేశన్‌గారు. "ఉంటే చెప్పండి" అన్నారు మాష్టరుగారు. అపుడు "నీవు సాయికి సమర్పించాలి అనుకున్నాక ఆ సొమ్ము సాయినాధునిదే! ఆ సొమ్ముతో సాయినాధుని చరిత్ర పుస్తకాలు కొని వాటిని ఉచితంగా కొందరికిచ్చి పారాయణ చేసుకునేందుకు ప్రోత్సహించు, అలా మరింత మందికి సేవచేసుకోవచ్చు. ఈ శిరిడీ సాయినాధుని లీలలూ, ఆయనకున్న భక్తి వాత్సల్యాలను గురించి తెలియపరచు. నీలాగే వారూ ఆ సాయి అనుగ్రహాన్ని చవిచూచేటట్లు చేసి వారికి మేలు చేయటం మరింత ఉత్తమమైన సేవకదా! అలా నీనుంచి తెలుసుకున్న వ్యక్తులు మరికొందరికి చెపుతారు, ఎందరినో ఉత్తమమార్గంలో నడిపించిన ఫలితం లభిస్తుంది. మనం ఈనాడు నాటిన బీజం ఒక నాటికి మహావృక్షమై ఎన్నో ప్రాణులకు ఆశ్రయాన్ని, ప్రాణవాయువును, నీడను, ఫలాలను ఇచ్చినట్లే నీ ప్రయత్న ఫలితం ఒకనాటికి ఎంతగానో విస్తరించి ఎందరినో సాయి అనుగ్రహం అనే చల్లని నీడకు చేరుస్తుంది" అన్నారు శ్రీ శివనేశన్‌గారు.

శ్రీ సాయి స్మరణ నిరంతరం సాగటానికి, దానిని వృద్ధిచేసుకోవటానికి ఇతర భాషలలో ప్రచురించిన అనేక గ్రంధాలనుంచి, పత్రికలు నుంచి, శ్రీసాయి లీలలను, దివ్యచర్యలనూ, సాయి సన్నిధిలో ఉండి భక్తులు పొందిన అనుభవాలనూ సేకరించాలనే ప్రయత్నంలో అనేక సంవత్సరాలు నిరంతరాన్వేషణలో గడిపే మహదవకాశాన్ని సాయి వారికి

ప్రసాదించారని అనుకున్నారు.

అలానే సంపూర్ణ దత్తావతారమైన శ్రీ సాయినాధుని చరిత్ర కూడా సంక్షిప్తంగా కాకుండా నిర్దుష్టమైన సంఘటనలతోనూ, పూర్తి వివరాలతోనూ సాయి చరిత్రను సాటి భక్తులకు అందించాలనే లక్ష్యంతో "శ్రీ సాయిలీలామృతము" రచన ప్రారంభించారు. ఆ తర్వాత కూడా ప్రతిప్రచురణలోనూ కొన్ని కాపీలు ఉచితంగా ఆసక్తి ఉన్నవారికి సమాధి చెందేంతవరకూ పంచేవారు. అవకాశం ఉన్నంత వరకూ ఆప్తులకు, సాటివారికీ, కష్టంలో ఉన్నవారికి సాయిబాబా చరిత్ర, పటము కొంచెం విభూతి అందజేయటం సాయి అవతార ప్రయోజనానికి తోడ్పడటమే కాబట్టి, అది సాయి సేవలో భాగమే అవుతుందని అలా చేసేవారు.

"మనదేశంలో రామాయణ, భారత, భాగవతాది కథలూ, బోధలూ, చిరకాలం ప్రచారం అయినందువల్లనే దీర్ఘకాలం విదేశీయుల పాలనలో వున్నా మన దేశంలో దైవభక్తీ, ధర్మచింతనా యింతకాలంనుంచి వున్నాయి. మరల యీ సూత్రాన్ని పాటించడం వల్లనే సర్వజీవులలోనూ ఆయనే వున్నాడన్న భావం సమాజంలో అందరికీ కలగడం వలన నీతి, ధర్మమూ, ప్రేమ భావమూ బలపడ్డాయి. అదే ధర్మ ప్రతిష్ఠాపనకు మూలం అవుతుంది కాబట్టి అటువంటి ప్రయత్నంలో చేసే వ్యయమే నిజమైన భగవత్ సేవ అవుతుంది. పదిమందికి సాయితత్వాన్ని అందించటం కంటే సాయికి ప్రీతి కలిగించేది మరేముంటుంది?" అన్నారు శ్రీ భరద్వాజ మాష్టారుగారు.

ఈ విధంగా శ్రీ శివనేశన్ స్వామిగారు మన మాష్టార్ని బాబా చరిత్రను రచించటానికి ప్రేరేపించిన మొదటి పుణ్యాత్ముడు. శ్రీశివనేశన్‌గారి సహకారంతో మాష్టర్‌గారు 'శ్రీ సాయిలీలామృతాన్ని' సాయి ఆజ్ఞగా భావించి రచించి భక్తులకు అందించారు. మన మాష్టారి 'శ్రీ సాయిలీలామృతం' యిప్పటికి ఎన్నివేల ప్రతులు అమ్ముడయ్యాయో లెక్కలేదు. ఆంధ్రదేశంలో ప్రతిసాయి భక్తుడి యింటిలో మాష్టారి "శ్రీ సాయిలీలామృతం" నిత్య పారాయణ జరుగుతుంది అనటంలో అతిశయోక్తిలేదు!

రచన : **శ్రీమతి శాఖమూరి వసుంధర**, హైదరాబాదు.

# సద్గురు సాయి ప్రార్థనాష్టకము

**శాంత చిత్తా మహా ప్రజ్ఞా ।**
**సాయినాథ దయాధనా ॥**
**దయాసింధో సత్స్వరూపా ।**
**మాయాతమ వినాశనా ॥**

**భావము :** శాంత చిత్తా, మహాప్రజ్ఞా సాయినాధా, దయాఘనా దయాసింధూ, సత్యరూపా, "మాయ" అనే చీకటిని నశింప చేయువాడా!

**జాతాగోతాతీతా సిద్ధా ।**
**అచింత్యా కరుణాలయాం ॥**
**పాహిమాం పాహిమాం నాథా ।**
**శిర్డీగ్రామ నివాసియా ॥**

**భావము :** కులగోత్రాలకు అతీతుడైన ఓ సిద్ధపురుషా! అచింత్యా కరుణాలయా! షిర్డీపురవాసీ, శ్రీ సాయినాధా రక్షించు – రక్షించు.

**శ్రీ జ్ఞానార్కా జ్ఞానదాత్యా ।**
**సర్వమంగళకారకా ॥**
**భక్తచిత్తమరాళా హే ।**
**శరణాగత రక్షకా ॥**

**భావము :** జ్ఞానమునకు సూర్యుని వంటివాడా! జ్ఞానదాతా! సర్వశుభ ఫలదాయీ! సద్భక్త హృదయ సంచారా! శరణాగత రక్షకా! శ్రీ సాయీ రక్షించు.

**సృష్టికర్తా విరించీ తూ ।**
**పాతా తూ ఇందిరాపతీ ॥**
**జగత్రయా లయా నేతా ।**
**రుద్ర తో తూచ నిశ్చితీం ॥**

**భావము :** సృష్టికర్త బ్రహ్మావు నీవు, స్థితి కారకుడైన లక్ష్మీ వల్లభుడవు నీవు, లయకారకుడైన రుద్రుడువు కూడా నీవే

(త్రిమూర్త్యాత్మక స్వరూపుడవైన శ్రీ సాయినాధా! నీకు ఇవే నా నమస్కారములు.)

**తుజవీణే రితా కోఠే ।**
**ఠావ నా యా మహీవరీ ॥**
**సర్వజ్ఞ తూ సాయినాథా ।**
**సర్వాంచ్యా హృదయాంతరీం ॥**

**భావము :** ఈ భూ ప్రపంచములో నీవు లేని తావులేదు. సర్వజ్ఞుడవూ, సర్వ జీవ హృదయాంతర సంచారివీ అయిన శ్రీ సాయినాధా! నీకు నా నమస్కారము.

**క్షమా సర్వాపరాధాంచీ ।**
**కరావీ హేచి మాగణే ॥**
**అభక్తి సంశయాచ్యా ।**
**త్యాలా శీఘ్ర నివారణేం ॥**

**భావము :** ఓ సాయిదేవా! నా అపరాధములన్నింటినీ క్షమించు. చంచల మనస్కుడను, భక్తి హీనుడను అయిన నా సంశయములన్నిటినీ తక్షణమే నశింపజేయ ప్రార్థించుచున్నాను.

**తూం ధేనూ వత్సమీ తాన్హేం ।**
**తూం ఇందు చంద్రకాంత మీ ॥**
**స్వర్ణదీరూప త్వత్పాదా ।**
**ఆదరేం దాస హా నమీ ॥**

**భావము :** నీవు "గోవు"వు. నేను "దూడను". నీవు ''చంద్రుడవు''. నేను "చంద్రకాంతమణిని". గంగవలె పవిత్రమైన "నీ పాదపద్మముల"కు నా నమస్కారములు.


**ఠేవ ఆతాం శిరీం మాఝ్యా ।**
**కృపేచా కరపంజర్ ॥**
**శోక చింతా నివారావీ ।**
**గణూ హా తవ కింకర్ ॥**

**భావము :** ఓ సాయీ!... నీ దాసుడనైన ఈ దాసగణుని చింతా శోకాలు నివారించు. చల్లని కరస్పర్శ నా శిరస్సునకు తగులునట్లు అనుగ్రహించు.

**యా ప్రార్థనాష్టకేం కరున్ ।**
**మీ కరితోం సాష్టాంగ నమన్ ॥**
**పాప తాప ఆణి దైన్య ।**
**మాఝేం నివారా లవలాహీం ॥**

**భావము :** ఓ సాయిదేవా! ఈ ప్రార్థనాష్టకము నీకు సమర్పించి సాష్టాంగపడుతున్నాను. నా పాప, తాప, దైన్యములను పూర్తిగా పారద్రోలి నన్ను కాపాడు.

మరాఠీ మూలం : **పూజ్యశ్రీ దాసగణు మహారాజ్**
సేకరణ: **డా॥కె.నిష్ఠేశ్వర్**




## ఆధ్యాత్మిక పరిణితి

ఎప్పుడు అవకాశం వచ్చినా, భగవంతుడి కోసం,
పదిమందిని సంతోషపెట్టటం కోసం
బ్రతకటం రావాలి అదే ఆధ్యాత్మిక పరిణితి అంటే

## అత్యాశ

ఆశించనంత చేయలేకపోవటం, చేయలేనంత ఆశించటం
రెండూ తప్పులే. మొదటిది నీలోని అసమర్ధతను సూచిస్తే
రెండవది నీలోని అత్యాశని బయటపెడుతుంది

## కోపం - ప్రేమ

కోపం మనసులో కాదు మాటలో మాత్రమే ఉండాలి
ప్రేమ మాటలో మాత్రమే కాదు మనస్సులోనూ ఉండాలి
– భగవద్గీత

## వార్త - నిజం

మనం చెబితే తెలిసేది నిజం
మనం చెప్పకపోయినా తెలిసేది వార్త

## మేలు

అసత్యంతో సాధించిన విజయం కంటే
సత్యంతో సాధించిన పరాజయమే మేలు
– మహత్మగాంధీ

## వ్యక్తిత్వం

ఎవరూ చూడనప్పుడు మనం
ఎలా ప్రవర్తిస్తామో అదే మన నిజమైన వ్యక్తిత్వం

## శక్తివంతం

కార్యసాధనకు కోపము, బలప్రయోగము కన్నా
మృదుత్వము, మిత్రత్వము ఎంతో శక్తివంతమైనవి

## అద్దం

మనం ఎలా ఉండాలో ఏకాంతం నేర్పితే
మనం ఎలా ఉన్నామో సమాజం తెల్పుతుంది

## ఎదుగదల

నీ ముత్తాతలు ఏమి సాధించారనేది అప్రస్తుతం
ఎప్పటికైనా నీ ఎదుగదలే నీది
– అబ్రహం లింకన్

## సైనికుడు

జీవితం కోసం పోరాడేవాడు శ్రామికుడు
ఇతరుల జీవితం కోసం పోరాడేవాడు సైనికుడు

## మాట

గొంతుపెంచి అరవటం కన్నా
ఆలోచించి మాట్లాడే మాటకు విలువ ఎక్కువ
వానచినుకులకు తప్ప, ఉరుములకు పంటలు పండవుకదా

## శక్తి

దేముడు మనకు విజయాలను ఇవ్వడు
విజయానికి కావలసిన శక్తిని మాత్రమే ఇస్తాడు
ప్రయత్నించి సాధించవలసింది మనమే

## సమయం

ఒకసారి అర్జునుడు శ్రీకృష్ణుడుతో
సంతోషంగా ఉన్నప్పుడు, దుఃఖం కలిగించేది,
దుఃఖంగా ఉన్నప్పుడు సంతోషం కలిగించే
సందేశము ఇవ్వమని అడిగేడు.
అందుకు శ్రీ కృష్ణుడు “ఈ సమయం వెళ్ళిపోతుంది” అని
ఆయా సమయాలలో గుర్తుచేసుకోమని అన్నాడు.

## దీపం

వెలిగే దీపం ఇతర దీపాలను వెలిగించినట్లు
నిరంతరం నేర్చుకునే వారే ఇతరులకు జ్ఞానాన్నిపంచగలరు
– విశ్వకవి రవీంద్రనాధ ఠాకూర్

## ఆదర్శం

కెరటం నాకు ఆదర్శం
లేచిపడుతున్నందుకు కాదు, పడినా లేస్తున్నందుకు

# 24వ సద్గురువుల పాదుకా మహోత్సవము చిత్రమాలిక



విజయదశమి, దీపావళి, దత్తజయంతి మరియు పూజ్య ఆచార్య ఎక్కిరాల భరద్వాజ గారి జయంతి శుభాకాంక్షలతో...

**శ్రీ సాయి మాస్టర్ సేవా సంఘం**
డోర్ నెం. 6-9-20, కెల్లవీధి, శ్రీకాకుళం.

**శ్రీ నరసింహ పట్నాయక్, శ్రీమతి స్వర్ణలత**
విజయనగరం

## జన్మదిన మరియు పెళ్ళిరోజు శుభాకాంక్షలు



డిశెంబర్ 6వ తేదీన **జన్మదినము** జరుపుకుంటున్న

**శ్రీ పి. శ్రీనివాసరావు, శ్రీమతి జాహ్నవి**

దంపతుల కుమారుడైన

**చి॥ గౌతమ కార్తికేయ** కు మరియు

డిశెంబర్ 13 వ తేదీన **పెళ్ళిరోజు** జరుపుకుంటున్న

**శ్రీ పి. శ్రీనివాసరావు, శ్రీమతి జాహ్నవి**

దంపతులకు శ్రీ దత్త సాయి భరద్వాజులు
తమ కృపానుగ్రహములు అందించాలని కోరుతూ
సద్గురువాణి తన శుభాకాంక్షలు అందజేస్తున్నది

## జన్మదిన శుభాకాంక్షలు



డిశెంబర్ 12వ తేదీన శ్రీకాకుళంలో
జన్మదినం జరుపుకుంటున్న

**శ్రీ కె. వెంకటరమణ, శ్రీమతి జయలక్ష్మి** ల కుమార్తె

**చి॥ కె. తేజశ్వని** కు

శ్రీ దత్త సాయి భరద్వాజులు తమ
కృపానుగ్రహములు అందించాలని కోరుతూ
సద్గురువాణి తన శుభాకాంక్షలు అందజేస్తున్నది



Director

S. MOHAN REDDY

# SUN SCHOOL

(Recognised by the Govt. of A.P.)

Indira Nagar Colony,
Opp. Dougles High School, SRIKAKULAM.
Ph : 08942-220224, Cell : 9440436478

**Nursery to X Class**

**ENGLISH MEDIUM**

Hostel & Bus Facilities, Dancing, Music, Karate & Computer Education are Available





విజయదశమి మరియు
దత్తజయంతి శుభాకాంక్షలు





**డా॥ పైడి మహేశ్వరరావు**

M.S. (D.G.O.), D.C.H.

(మల్టీ స్పెషలిస్ట్)

జనరల్ సర్జన్, స్త్రీ ప్రసూతి మరియు పిల్లల వైద్య నిపుణులు

**సంజీవిని హాస్పిటల్**

ఇల్లిసిపురం జంక్షన్, శ్రీకాకుళం - 532001

ఫోన్ : 224333








**పెళ్ళిరోజు శుభాకాంక్షలు**



డిసెంబర్ 8వ తేదీన శ్రీకాకుళంలో
**పెళ్ళిరోజు** జరుపుకుంటున్న

**శ్రీ హరికృష్ణ పట్నాయక్, శ్రీమతి ఉషారాణి**

దంపతుల వైవాహిక జీవితం సుఖమయ ఆనందాలతో
గడవాలని అందుకు శ్రీ దత్తసాయి మాస్టర్ తమ
కృపానుగ్రహము అందించాలని కోరుతూ
**సద్గురువాణి** తన శుభాకాంక్షలందజేస్తున్నది.



శ్రీ శిరిడీ సాయిబాబా శత (100)
మహాసమాధి మహోత్సవాలు
ముగింపు శుభసందర్భంగా మరియు
విజయదశమి శుభాకాంక్షలతో...



**శ్రీ వి. వెంకటరమణ**

**శ్రీమతి వి. నాగమణి**

**చి॥ జతిన్, చి॥ గగన్**

ఎస్.ఎమ్. పురం గ్రామం, శ్రీకాకుళం జిల్లా.

Printed, Published & Owned by Smt. V.S. LAKSHMI BRAMARAMBA, Address : M/s. Sri BHARADWAJA PUBLICATIONS, Qr.No. 206/A, Sector-8, Ukkunagaram, Visakhapatnam-32 and Printed at **M/s. UNITED POWER ENTERPRISES,** D.No. 8-8-33(9), Opp. Hotel Sudha, Gajuwaka (P.O.), Visakhapatnam-26 and Published at Ukkunagaram, Visakhapatnam-32, Editor : **V.V. POORNA CHANDRA RAO.**